ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us:
www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-12-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 304 పేజీలు: 16 వెల: 6.50



గురువారం సాయంత్రం ఢిల్లీలోని పాలెం విమానాశ్రయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఘనస్వాగతం పలికిన ప్రధాని మోడీ

# ఢిల్లీలో పుతిన్

- రష్యా అధ్యక్షునికి పాలెం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- సాదర ఆలింగనంతో తన గౌరవాన్ని ప్రకటించిన ప్రధాని
- ప్రత్యేక వాహనంలో కలిసి ప్రయాణించిన ఇద్దరు అధినేతలు
- రాత్రి పుతిన్‌కు అపూర్వరీతిలో విందు ఇచ్చిన మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ఏడుదశాబ్దాలుగా రెండుదేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య, రక్షణ సంబంధాలు దృఢంగా ఉన్న క్రమంలో రష్యా అధ్యక్షుడు భారత్‌లో పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. గురువారం సాయంత్రం 6.35 గంటలకు పుతిన్ ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ ఎదురేగి ఎయిర్‌పోర్టులో పుతిన్‌ను ఆలింగనం చేసుకుని ప్రత్యేక వాహనం వద్దకు తోడ్కొని వచ్చారు. అనంతరం ఇరువురు అగ్రనేతలు ఒకే కారులో అక్కడినుంచి బయలుదేరారు. ప్రధాని సొంతకారులోనే పుతిన్ రావడం ఆశ్చర్యంకలిగించింది. గత ఏడాది జులైలో ప్రధానిమోడీ రష్యా పర్యటన సందర్భంగా పుతిన్ చూపిన గౌరవాభిమానాలకు ధీటుగా భారత్‌లో మోడీ పుతిన్‌కు సాదర స్వాగతం పలికారు. రాత్రి ప్రధానిమోడీ రష్యా అధ్యక్షుడికి ప్రైవేటు విందును ఏర్పాటుచేసారు. శుక్రవారం రాష్ట్రపతి >>2

ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో

## నేడు పుతిన్, మోడీ చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** 2 రోజుల పర్యటన కోసం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీలోని పాలం ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు ప్రధాని నరేంద్ర మోడీ ఘన స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు శుక్రవారం భారత్ రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర భేటీలో పాల్గొంటారు. ఈ సమావేశానికి హైదరాబాద్ హౌస్ వేదిక కానున్నది. దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఈ భవనంలో ప్రపంచ నేతలు, రాయబారులు సమావేశవుతుంటారు. ఈ భవనం ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన హైదరాబాద్ చివరినవాబ్ మీర్‌ఉస్మాన్ అలీఖాన్‌కు చెందింది. ఈ భవనాన్ని నిజాం రాజు ఎంతో ఇష్టంగా కట్టించుకున్నారు. చరిత్రలోకి >>2

# 6 కంపెనీలకు ఎస్ఐపిబి ఆమోదం

విశాఖ పరిధిలో రూ. 1.69 లక్షల కోట్లు, అమరావతిలో రూ. 87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ. 73వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలు

సిఎం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలు



గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎస్ఐపిబి సమావేశం దృశ్యం

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించే దిశలో రాయితీలు ప్రోత్సాహకలు అధికంగా ఇవ్వాలని సిఎం చంద్రబాబు తెలిపారు. జాతీయ,అంతర్జాతీయంగా అత్యంత భారీగా పెట్టుబడుకు అనుకూల రాష్ట్రం ఎపి అన్నారు. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షి ంచాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సిఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికిపైగా ఆమోద ప్రక్రియలోకివచ్చాయని, 45 రోజుల్లోగా వీటికి శంకుస్థాపన జరిగేలా చూడా లని సిఎం చంద్రబాబు అధికారులనుఆదేశించారు. సిఎం అధ్యక్షతన గురువారం సచివాలయంలో >>2

## అమరావతికి త్వరలోనే అధికారిక గుర్తింపు

చట్ట సవరణకు చకచకా అడుగులు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఇక అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు అఫీషియల్ రాజధాని కానున్నది. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాజధాని ఉండాలని అమరావతికి శంఖుస్థాపన చేశారు. ప్రపంచ స్థాయి రాజధానిగా చేయాలని.. అమరావతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. కానీ అధికారికంగా ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని అని ఎపి పునర్వవస్థీకరణ చట్టంలోలేదు. ఈ నేపథ్యంలో అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణచట్టంలో సవరణచేయడానికి ఇప్పటికే కేంద్రం న్యాయ శాఖ అమోదం >>2

అఖండ-2 వాయిదా 2లో



గురువారం నెల్లూరులో కురిసిన భారీ వర్షానికి చెరువుల్లా మారిన రోడ్లు, నీటమునిగిన వాహనాలు

## నెల్లూరు జిల్లాలో కుండపోత

జలదిగ్బంధంలో నగరం

దిత్వా ప్రభావంతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** గురువారం ఉదయం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి ఉరుములు మెరుపులతో భారీ నుంచి అతి భారీ వర్షం పడింది. దీంతో ఎటుచూసినా నగరం మొత్తం జలమయం అయిపోయింది. ఇప్పటికే 2 రోజులు నుండి కురుస్తున్న వర్షాలకే లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవ్వగా గురువారం ఉదయం పడిన వర్షానికి వాగులు మొత్తం పొంగిపోయాయి. ప్రాణనష్టంలేకుండా ఉండేందుకు ప్రజలకు >>2





గురువారం రాత్రి ప్రధాని మోడీ తన అధికార నివాసంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయిన దృశ్యం

# నేడు పుతిన్, మోడీ చర్చలు

>> వెళ్తే.. బ్రిటీష్ పాలకులు తమ రాజధానిని కోల్‌కతా నుంచి ఢిల్లీకి తరలించారు.ఆ సమయంలో పలువురు రాజులు తమకు కొత్త రాజధానిలో భవనాలు ఉండాలని భావించారు. ఇందు కోసం అలీఖాన్ ప్రస్తుతం రాష్ట్రపతి భవన్ పక్క ఉన్న ప్రిన్సెస్ పార్క్ ప్రాంతంలో స్థలం కావాలని బ్రిటీష్ పాలకులను కోరారు. అయితే, ఈ అభ్యర్థనను అంగీకరించిన బ్రిటీష్ ప్రభుత్వం.. కింగ్స్ వే (రాజ్‌పథ్) చివరలో కింగ్ జార్జ్ వీ విగ్రహం చుట్టూ హైదరాబాద్, బరోడా, పాటియాలా, జైపూర్, బికనీర్ పాలకులకు భూమిని కేటాయించింది.

నిజాం రాజు, బరోడా రాజు తమ ప్యాలెస్‌ల నిర్మాణ బాధ్యతలను అప్పటి ప్రఖ్యాత ఆర్కిటెక్ట్‌గా పేరుపొందిన ఎడ్విన్ లుటియెన్స్‌కు అప్పగించారు. దాంతో ఆయన 8.2 ఎకరాల స్థలంలో హైదరాబాద్ హౌస్‌ను సీతాకోకచిలుక ఆకృతిలో నిర్మించారు. రెక్కలు పక్క రోడ్లతో కలిసిపోయేలా తీర్చిదిద్దారు. ఈ భవనం దేశ రాజధాని నగరంలో అత్యంత గొప్ప కట్టడాల్లో ఒకటిగా నిలిచింది. 1920లోనే సుమారు 2లక్షల పౌండ్ల వ్యయంతో నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం విలువ రూ.170 కోట్లు. ఈ భవనంలో తన వైభవానికి తగ్గకుండా నిజాం నవాబు కట్టించారు.

ఈ భవనంలో 36 గదులు, ఆరు టైల్డ్ బాత్‌రూంలు, ప్రాంగణాలు, తోరణాలు, అద్భుతమైన మెట్ల మార్గాలు, ఫౌంటెన్స్‌తో లుటియెన్స్ నిర్మించారు.ఈ భవనంలో వైస్రాయ్ హౌస్ నుంచి కేవలం మధ్యలో ఒక గోపురం డిజైన్‌ను తీసుకున్నారు. ఈ ప్యాలెస్‌లో మహిళల కోసం ప్రత్యేక గదులతో కూడిన ఒక అంతపురం సైతం ఉండేది. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానం 1948లో భారత్‌లో విలీనమైంది. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం నవాబు ఎంతో ఇష్టంగా కట్టించుకున్న ఈ భవనం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

1974లో విదేశాంగ శాఖ స్వాధీనం చేసుకొని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. అశోక్ రోడ్‌లో ఉన్న ఈ భవనం ఆ తర్వాత ప్రధానమంత్రి అతిథి గృహంగా మారగా.. ఈ భవనం అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, యూకే ప్రధాని గోర్డాన్ బ్రౌన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి ప్రపంచ నేతలకు ఆతిథ్యం ఇచ్చింది. తాజాగా ఈ హైదరాబాద్ హౌస్ మరోసారి విశేషంగా మారింది. రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య శుక్రవారం చర్చలు జరగనున్నాయి.

# ఢిల్లీలో పుతిన్

>> ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలుసుకున్న తర్వాత సదస్సు ప్రారంభం అవుతుంది. భారత్ నిర్వహించే అత్యున్నతస్థాయి సదస్సులు ద్వైపాక్షిక భేటీలకు వేదికగా ఉన్న హైదరాబాద్ హౌస్‌లోనే పుతిన్, మోడీల భేటీజరుగుతున్నది. ఉదయాన్నే రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీకి నివాళులర్పించిన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక భేటీ జరుగుతుంది. 27 గంటలపాటు కొనసాగే పుతిన్ పర్యటనకు కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లుచేసిన సంగతి తెలిసిందే. సదస్సు నుంచే రష్యా అధ్యక్షుడు పుతిన్ తమ దేశ ఛానల్ రష్యా ప్రభుత్వ టివి ఆర్‌టీవీ భారత ప్రసారాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. సదస్సు, ఇతర ముఖ్య కార్యక్రమాల తర్వాత పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో పుతిన్ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందుకు పుతిన్ హాజరవుతారు. పుతిన్ సుదీర్ఘకాలం తర్వాత రావడంతో ఆయన వెంట అతిపెద్ద బిజినెస్ టైకూన్ల గ్రూప్‌ను కూడా తీసుకొచ్చారు. రష్యాతో జరుగుతున్న వాణిజ్యంలో గత కొంతకాలంగా ఉన్న లోటు భర్తీ అయ్యేందుకు ప్రస్తుత పుతిన్ పర్యటన దోహదంచేస్తుందని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. రక్షణ, ఇంధన, వాణిజ్యరంగాల్లోనే ఉన్న కీలక సమస్యలు, సవాళ్లపై ఈ భేటీలో చర్చిస్తారు. అలాగే లెక్కకు మించిన సంఖ్యలో ఎంఒయులు కూడా జరుగుతాయని అంచనా. షిప్పింగ్ రంగంలోనే ఒప్పందాలు అత్యధికంగా ఉంటాయని తెలుస్తోంది. పుతిన్‌వెంట వచ్చిన రక్షణమంత్రి ఆండ్రీ బెలూసోవ్ భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌యుద్ధం కారణంగా రష్యాతో జరిగిన ఎస్-400 డీల్‌లో సరఫరా జాప్యం కావడంపై చర్చలు జరుపుతారు. ఐదు వందల కోట్ల డాలర్ల డీల్‌ను 2018లోనే సంతకంచేసారు. ఆపరేషన్ సింధూర్‌లో ఈ ఆయుధాలే కీలకపాత్రపోషించాయి. భారత్‌కు తమ దేశం ఎస్‌యు-57 ఐదోతరం యుద్ధవిమానాలు సరఫరాకు ఒప్పందం జరుగుతుందని క్రెమ్లిన్‌ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ వెల్లడించారు. పాశ్చాత్యదేశాల యుద్ధవిమానాలకు ధీటుగా వీటిని రూపొందించారు. రాఫెల్, ఎఫ్-21, ఎఫ్/1-18, యూరోఫైటర్ టైఫూన్ వంటి వాటికంటే శక్తివంతంగా రూపొందించారు. అలాగే అమెరికా ఆంక్షల కారణంగా రష్యా ముడిచమురు కొనుగోళ్లు తగ్గడంపైనా భేటీలో చర్చకు వస్తుందని అంచనా. అమెరికా తన ఆంక్షలతో రష్యా ముడిచమురు కొనుగోలుచేసినందుకు 50శాతం అదనపు సుంకాలు విధించిన క్రమంలో ఇపుడు పుతిన్ పర్యటన అత్యంత విజయవంతంగా ఈచర్చల ప్రస్తావనకు వస్తుందని విదేశాంగనిపుణులు చెపుతున్నారు. ఢిల్లీపోలీసులు పుతిన్ పర్యటన సందర్భంగా ఐదువేల మందితోబందోబస్తు ఏర్పాటుచేసారు. సెంట్రల్,న్యూఢిల్లీ జిల్లాల్లో మొహరించారు. ఐదు అంచెల భద్రతా వ్యవస్థను స్వాట్ టీమ్స్, యాంటి టెర్రర్ స్క్వాడ్‌త, స్నిఫర్స్, క్విక్ రియాక్షన్ టీమ్‌లు, యాంటీడ్రోన్ మెకానిజమ్, హైడెఫినిషన్ సిసిటివి గ్రిడ్‌లు, టెక్నికల్ సర్విలెన్స్ వ్యవస్థలతో మొత్తం పుతిన్ పర్యటనలో ఎలాంటి చిన్న సంఘటన కూడా జరగకుండా ఏర్పాట్లుచేసారు.

## ముందే పోలవరం సిద్ధం: మంత్రి నిమ్మల

**ఏలూరు/పోలవరం, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఆంధ్రుల జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టును ముందుగా నిర్ణయించిన గడువు 2027 డిసెంబరు కన్నా ముందుగానే, అదే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలు నాటికే పూర్తిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనులను, పురోగతిని ఆయన గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు పవిత్ర గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసే విధంగా అధికారులు, ఇంజనీరింగు నిపుణులు, నిర్మాణ ఏజెన్సీలు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశానికి ముందు ప్రాజెక్టు పరిధిలోని గ్యాప్ 1 లో ప్రధాన డ్యామ్ రాక్ ఫిల్లింగ్ పనులు, గ్యాప్ 2 లో డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు, కుడి కాలువ అనుసంధానం పనుల్లో భాగంగా జంట సొరంగాల్లో జరుగుతున్న క్లిష్టమైన లైనింగ్ పనులను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన సమాధానాలకు, గడువు ఆధారంగా జరుగుతున్న పనులకు పూర్తి సంతృప్తి చెందారు. వారిని మనస్ఫూర్తిగా అభినందించి 2027 డిసెంబరు కంటే ముందుగా పుష్కరాలకు పూర్తి చేస్తే ఒక చరిత్ర సృష్టించిన వాళ్ళమవుతామని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ డయాఫ్రంవాల్ నేటికి 950 మీటర్లు నిర్మాణం జరిగి 75 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. 20142019 హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిన 72 శాతం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 17 నెలల కాలంలో పూర్తి చేసిన 12 శాతం పనులు కలుపుకొని నేటికి పోలవరం ప్రాజెక్ట్ పనులు 88 శాతం పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.

# అత్యంత విలక్షణంగా రాజధాని భవన నిర్మాణాలు

## రాజధానిలో గవర్నర్ నివాసం లోక్ భవన్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం

**విజయవాడ డిసెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని ఓ క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దనున్నట్టు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే ప్రతీ భవనం విలక్షణంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్మించే ప్రతీ భవనం ప్రస్ఫుటంగా కన్పించే విధంగా, పచ్చదనంతో అలరారేలా నిర్మించాలని పేర్కొన్నారు. రాజధాని నగరంలో భవనాల డిజైన్ల కోసమే గతంలో విస్తృతంగా అధ్యయనం నిర్వహించామని సిఎం స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశమైంది. సీఆర్డీఏ, ఎడిసి ప్రతిపాదించిన కొన్ని అంశాలకు ఆమోదాన్ని తెలియచేసింది. అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయం లోక్‌భవన్ నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రూ.169 కోట్ల వ్యయంతో లోక్ భవన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. రూ. 165 కోట్ల వ్యయంతో ఎపి జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అలాగే 2024-25 వార్షిక గణాంకాల నివేదికలకు ఆమోదంతెలిపింది. అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు నాబార్డునుంచి రూ.7,380 కోట్ల రుణాన్ని తీసుకునేందుకు సిఎం అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ అంగీకారాన్ని తెలిపింది. ఇ3 సీడ్ యాక్సెస్ రహదారిని ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారితో అనుసంధానించేందుకు రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అథారిటి ఆమోదాన్ని తెలియచేసింది.

**తెలుగు ప్రజల ప్రాజెక్టుగా ఎన్టీఆర్ విగ్రహం..**

రెండో విడత భూసమీకరణకు సంబంధించిన నోటిఫికేషన్, ఎల్పీఎస్ ప్రణాళికలకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని తెలిపారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో చేపట్టిన నిర్మాణాల్లో 85 పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ భవనాలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు అధికారులు, జడ్జిలు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస భవనాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా, ఎల్పీఎస్ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన లాంటి వేర్వేరు పనులు వేగంగా జరుగుతున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యతపై ఎక్కడా రాజీ వద్దని తేల్చిచెప్పారు.

# అఖండ 2 విడుదల వాయిదా: ప్రకటించిన నిర్మాణ సంస్థ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 వాయిదా పడింది. ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు సమాచారం. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్ షోలను చిత్ర బృందం రద్దు చేయడంతో బాలయ్య అభిమానులు భారీ షాక్‌కు గురయ్యారు. ఈ చిత్రం విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. కాగా, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఈ సినిమా ప్రీమియర్లతోపాటు టికెట్ ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అఖండ 2 సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జిఎస్‌టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 (జిఎస్‌టీతో కలిపి) ధర పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. డిసెంబరు 4న రాత్రి 8 గంటల షోకు కూడా అనుమతి ఇచ్చింది. ప్రీమియర్ షో టికెట్ ధరను రూ.600గా (జిఎస్‌టీతో కలిపి) నిర్ణయించారు. అయితే, పెంచిన ధరలు కేవలం మూడు రోజులే అమల్లో ఉంటాయి. కాగా, పెంచిన ధరల ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం మూవీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు వెళ్లనుంది. చిత్ర పరిశ్రమలో సినీ కార్మికుల సంక్షేమం కోసం ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. ఫిల్మ్ డెవలమెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డిసి) ఇందుకోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరిచింది. ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఖాతాను లేబర్ కమిషనర్ పర్యవేక్షి ంచనున్నారు.

# 6 కంపెనీలకు ఎస్ఐపిబి ఆమోదం

>> 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం జరిగింది.ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద 6 కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపిబి) ఆమోదం తెలిపింది. రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు 13వ ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. దీంతో 56,278 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. అలాగే విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలపై సిఎం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... 'ఎపి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని చూసే ప్రముఖసంస్థలు పెద్దఎత్తున ఎపికివస్తున్నాయి. కంపెనీలు స్థాపించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఆయా కంపెనీలకు అవసరమైన నీరు, విద్యుత్, భూమి వంటి సౌకర్యాలను కల్పిస్తున్నాం. వాటి విషయంలో పారదర్శకత పాటిస్తుండడం వల్లనే ప్రాజెక్టులు ఎపికి వస్తున్నాయి. గత పాల కులు సింగపూర్ లాంటి దేశాన్నే ఇబ్బందులు పెట్టారు. ఆ దేశ కంపెనీలను ఇబ్బంది పెట్టారు. అలాంటి పరిస్థితులుంటే రాష్ట్రానికి పెట్టుబడులు రావు. అంతర్జాతీయ స్థాయిలో చెడ్డ పేరువస్తుంది. మనం ఆ బ్యాడ్ ఇమేజ్ ని చెరిపేసి ఎపికి బ్రాండ్ఇమేజ్ తీసుకువచ్చాం. అందుకే ఇటీవల మనం నిర్వహించిన పెట్టుబడులసదస్సుకు మంచి స్పందన వచ్చింది" అని సిఎం అభిప్రాయపడ్డారు.

**ప్రభుత్వ యంత్రాంగం కూడా నైపుణ్యాలు పెంచుకోవాలి..**

ఆమోదం పొందిన యూనిట్లు, పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా ఏర్పాటు చేయాల్సిందే. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేయాలని చూస్తున్నాం. అలాగే రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం కూడా పూర్తిగా టెక్నాలజీపై గ్రిప్ పెంచుకోవాలి. లేకుంటే మనం వెనుకబడిపోతాం. ఇదే కాకుండా... భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని యువతను సిద్ధం చేయాలి. ఈ మేరకు వివిధ రంగాల్లో వారిని నైపుణ్యాలు అందించేలా చూడాలి. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ, గ్రీన్ ఎనర్జీ యూనివర్సిటీ వంటివి ఏర్పాటు చేయాలి. క్వాంటం వ్యాలీకి అడ్వైజరీ బాడీని నియమించండి. మెంటరింగ్, మోనిటరింగ్, వెంచర్ క్యాపిటల్ కోసం ఇది పనిచేయాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనేది స్టార్టప్‌లకు ఒక మెంటార్ గా వ్యవహరిస్తుంది. క్వాంటం వ్యాలీలో నిర్మించే 6 క్వాంటం టవర్లలో రెండు టవర్లను క్వాంటం అల్గారిథం డెవలప్మెంట్ కోసం... మరో రెండు టవర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్మెంట్ కోసం కేటాయించండి. పర్యాటక కేంద్రాలకు ప్రచారం కల్పించండి. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఆతిథ్య రంగంలోనూ, పర్యాటక రంగంలోనూ రావాలి. విశాఖ కాపులుప్పాడలో హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల కోసం 50 ఎకరాలు కేటాయించండి. దీనికి అవసరమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ప్రాజెక్టు స్థాయిని బట్టే ప్రోత్సాహకాలు అందాలి. లార్జ్, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా వర్గీకరించాలి. మనం ఇచ్చే ప్రోత్సాహకాలు ఎస్క్రో ఖాతాకు జమ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలి."అని సిఎం సూచించారు.

**సావరిన్ ఫండ్ ఏర్పాటు చేద్దాం..**

ప్రభుత్వ రంగ సంస్థలే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. యూఎఇ, దుబాయ్, సహా మరికొన్ని దేశాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు లక్షల కోట్ల రూపాయలతో సావరిన్ ఫండ్ ఏర్పాటు చేసుకున్నాయి. దీంతో ప్రభుత్వ కంపెనీలతోనే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఎపి కూడా ఆ స్థాయికి రావాలి. రూ.500 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయాలి. లైవ్ స్టాక్ పరిశ్రమ రూ. 8 లక్షల కోట్లకు చేరాలన్నదే మన లక్ష ్యం. ఆ దిశగా మార్గదర్శకాలు రూపొందించండి. హార్టికల్చర్ ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా రైల్, రోడ్, ఎయిర్, వాటర్ కనెక్టివిటీ కూడా పెరగాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పరిశీలన తర్వాతే అనుమతులు: మంత్రి నారా లోకేష్..**

ఎస్ఐపిబి సమావేశంసందర్భంగా మంత్రి నారా లోకేష్‌మాట్లాడుతూ... 'పెట్టుబడులుపెట్టే ప్రతి కంపెనీని పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతివ్వాలని మంత్రి చెప్పారు. ఇదే సమయంలో పరిశ్రమ ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని మంత్రి లోకేష్ సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని.. ప్రభుత్వ సమయం, కంపెనీల సమయం వృధా కాకుండా పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని లోకేష్ సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు టిజి భరత్, పి.నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, అనగానిసత్యప్రసాద్ హాజరయ్యారు. మంత్రులు బిసి జనార్ధన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నా యుడు వర్చువల్‌గా హాజరయ్యారు. సిఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

05-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి రా.12.58
రోహిణి ఉ.11.47, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : సా.4.29-5.53
దు.ఉ.8.27-9.22,
2) మ.12.21-1.06
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** పరిస్థితులు అనుకూలించవు. దుర భ్యాసాల వైపు మనస్సు మళ్ళకుండా జాగ్రత్తలు వహించండి.క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**వృషభం:** స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే పరోక్ష లాభంగా పరిణమిస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాల వరంగా ఉపయుక్తం లేని బాధ్యతలు పెరుగుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**కర్కాటకం :** నిర్మాణాత్మకమైన నిర్ణయాలను అమలు చేయుటకు తగిన వ్యక్తులు కలుస్తారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**సింహం:** బరువైన కొన్ని బాధ్యతలను దించుకుంటారు. వెనువెంటనే కాకపోయినా మీ నిజాయితీకి గుర్తింపు వస్తాయి.

**కన్య:** వ్యాపారపరముగా చెప్పుకోదగిన లాభాలు రాకపోయినా నష్టాలు ఉండవు. ఉద్యోగములో స్థానము పదిలము.

**తుల :** ఆర్థిక సర్దుబాటులలో మీ వ్యూహాలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు మెరుగ్గా ఉంటాయి. శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** మీ శక్తి సామర్థ్యములు ప్రతిభ, ఆకస్మికముగా చాలామందికి గుర్తుకు వస్తాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మంచి అవకాశమును గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకు వస్తాయి. వాహన సౌలభ్యం కలదు.

**మకరం:** కోర్టు వ్యవహారములు రాజకీయ వ్యవహారములకు అనుకూలము. దూర ప్రాంతములలో వారికి సాయం చేస్తారు.

**కుంభం:** గృహ నిర్మాణ సంబంధమైన విషయములు స్వల్పమార్పులకు చోటు చేసుకుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మీనం :** కుటుంబములోని వారి ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధఖర్చులు సూచించుచున్నది. వస్తువులు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం నెల్లూరులో కురిసిన భారీ వర్షానికి నీటమునిగిన కాలనీలు

# నెల్లూరు జిల్లాలో కుండపోత

>> ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్న అధికారులు ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఉన్నారు. గత రెండు రోజులు నుండి ఎడతెరపి లేకుండా నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఆత్మకూరు బస్టాండ్, విజయమహల్ గేటు, రామలింగాపురం, మాగుంట లేఔట్ నందు నిలిచిన వర్షపు నీరును ఎప్పటికీ అప్పుడు యుద్ధప్రాతిపదికన మోటార్ల సహాయంతో వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించి వాహన చోదకులకు, ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో నెల్లూరు, జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు నగరం, గ్రామీణంలో బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం పడుతోంది. దీంతో నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లాలోని వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో చెరువులు నిండి జాతీయ రహదారిపైకి వరద ప్రవాహం చేరింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నెల్లూరులోని పేరారెడ్డిపల్లి, బీసీ కాలనీల్లోని ఇళ్లలోకి వరద చేరింది. దీంతో వాళ్లని సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నారు. ఇలాగే మరో రెండు రోజులు వర్షం పడితే జిల్లాకు తీవ్ర నష్టం చేకూరే అవకాశం ఉంది. ఇప్పటికే అధికారులు అప్రమతం అవ్వడంతో నెల్లూరులో కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు జిల్లా అధికార బృందంతో పర్యటిస్తూ ఎక్కడ నీళ్ల నిల్వ ఉండకుండా వెంటనే చర్యలు తీసుకుంటున్నారు.

# అధికారిక గుర్తింపు

>> తెలిపింది. ఈ సవరణ బిల్లు కేంద్ర మంత్రివర్గ సమా వేశంలో ఆమోదం పొంది.. ఈ నెల లోనే పార్లమెంటు శీతకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. పార్లమెంటు ఆమోదం పొందిన తర్వాత అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. కాగా దాదాపు ఐదేళ్లుగా స్తంభించిపోయిన అమరావతి రాజధాని చట్టబద్ధత ప్రక్రియను ఓ కొలిక్కి తీసుకురావడానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి అధికారికంగా చట్టబద్ధత కల్పించేందుకు ఎపి పునర్విభజన చట్టం2014లోని సెక్షన్ 5(2)ను సవరించాలి. ఈ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. న్యాయ శాఖ ఆమోదం పొంది.. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి బిల్లు సిద్ధంగా ఉంది. కాగా, 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వం రాజధానుల బిల్లు తీసుకొచ్చింది. అయితే దీన్ని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసి.. అమరావతిని ఆంధ్రప్రదేశ్ అధికారిక, ఏకైక రాజధానిగా గుర్తించాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఈ విషయమై సిఎం చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీతో పలుమార్లు చర్చించారు. దీంతో అమరావతి చట్టబద్ధత ప్రక్రియలో వేగం పుంజుకుంది. కాగా, ఎపిలో ప్రభుత్వం మారితే రాజధాని అమరావతి ఉంటుందా లేదా అమరావతి రైతులను ఇన్ని రోజులు వెంటాడింది. రాష్ట్ర ప్రజల్లో కూడా ఇదే సందేహం ఉంది. ఎట్టకేలకు రాజధాని చట్టబద్ధతకు అడుగులు పడుతున్న వేళ అమరావతి రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రెండో దశ భూసేకరణ తప్పదని ఇటీవల సిఎం చంద్రబాబు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ వంటి వాటికి భూములు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో రెండో దశ భూసేకరణకు సంబంధించి చర్చించారు. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది.

## గ్రామ స్వరాజ్య స్థాపనకు కూటమి ప్రభుత్వం అడుగులు
## సంస్కరణలతో 10 వేల మందికి పదోన్నతులు: డిసిఎం పవన్

**చిత్తూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని డిప్యూటీ సిఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో గురువారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పాల్గొని చిత్తూరులో నిర్మించిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయంను ప్రారంభించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసులను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించి డివిజన్ స్థాయిలో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో రాష్ట్రానికి సహాయ సహకారాలు అందుతున్నాయని, సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో పలు సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖకు చెందిన డిడిఓ, డిఎల్‌పిఓ, ఏఎపిడి, ద్వామా ఇతర అధికారులు సేవలు అందించనున్నారన్నారు. జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ విభాగాలను ఏకీకృతం చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారిని డిప్యూటీ డైరెక్టర్‌గా మార్చడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ సంస్థలను పటిష్టం చేయడానికి ఒక ప్రత్యేక ఐటి వింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ విఆర్ కృష్ణతేజ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై పాలనాపరమైన సంస్కరణల్లో భాగంగా జిఓఎంఎస్‌నెం.57, 58లను తీసుకురావడం జరిగిందన్నారు. మండల స్థాయిలో అభివృద్ధి శాఖకు ఎంపిడిఓలు, రెవెన్యూ శాఖకు తహసిల్దారు, పోలీసు శాఖకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు వుంటారన్నారు. వీరికి సంబంధించి రెవెన్యూ, పోలీసు శాఖలకు మాత్రమే డివిజనల్ కార్యాలయాలు వుంటాయని, ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఇకపై పంచాయతీరాజ్ శాఖకు సైతం ఒక డివిజనల్ స్థాయి అధికారి వుంటారన్నారు.

# అన్ని వర్గాలను మోసగిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం : జగన్

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి పేరిట ఏపీ చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాలను దారుణంగా మోసగిస్తుందని వైసిపి అధినేత వైఎస్.జగన్ అన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు చేసానని చెబుతున్న అభివృద్ధి ఎక్కడా కన్పించదన్నారు.రాష్ట్రంలో అవాస్తవాలు,వాస్తవాలు ఏలా ఉన్నాయో ప్రజలకు వివరించాల్సి అత్యవశ్యకత ఉందన్నారు. నాణేనికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది " అని . గురువారం ఉదయం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో' సేవ్ ఆంధ్రా' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు.

నాణేనికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు.

# చిలకలూరిపేట వద్ద రోడ్డు ప్రమాదం

## అక్కడికక్కడే నలుగురు మృతి

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), డిసెంబరు 4. ప్రభాతవార్త:** గుంటూరు నుంచి ఒంగోలు వెళుతున్న కారు చిలకలూరిపేట బైపాస్ వద్ద ట్రాలీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. కారులో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. ఇద్దరికి తీవ్ర గాయాలయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరణించిన వారిని భౌతికకాయాలను స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి నివాళులర్పించారు .రూరల్ సీఐ సుబ్బనాయుడు ఆధ్వర్యంలో మరణించిన వారి వివరాలు తెలుసుకుంటున్నారు .సంఘటన జరిగిన వెంకటనే సంఘటన స్థలానికి రూరల్ సీఐ సుబ్బరాయుడు రూరల్ ఎస్సై అనిల్ కుమార్ నాదెండ్ల ఎస్సై పుల్లారావు వెళ్లి ట్రాలీ నుంచి కారును బయటకు తీశారు. ఇద్దరు అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్నారు. వారిదరు చనిపోయిన వారిలో ఉన్నారు.

05-12Pg3exHMNWJQETKP.qxd:05-12Pg3exHMNWJQETKP.qxd 1/1/02 6:35 AM Page 1



## కోర్టు అనుమతితో గ్లోబల్ ఆస్పత్రి సీజ్: డిఎస్పీ మహేంద్ర

**మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 4 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ దందా కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. మదనపల్లె కేంద్రంగా గ్లోబల్ ఆస్పత్రిలో నిర్వహించిన కిడ్నీ రాకెట్ కేసులో ఇప్పటికే అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు, డయాలసిస్ టెక్నీషియన్స్ మెహరాజ్, బాలరంగడు లను, వైజాగ్ కు చెందిన పిల్లి పద్మ, సత్య, సూరిబాబు, కడప కు చెందిన ఓటి అసిస్టెంట్లు కొండయ్య, సుమన్ లను పోలీసులు అరెస్ట్ చేశారు.

కిడ్నీ రాకెట్ దందాకు కేంద్రం గా నిలిచిన గ్లోబల్ ఆస్పత్రిని సీజ్ చేసేందుకు పోలీసులు కోర్టు అనుమతి కోరారు. కోర్టు నుంచి అనుమతి రావడంతో గురువారం డిఎస్పీ మహేంద్ర, సీఐ లు మహ్మద్ రఫి, రాజారెడ్డి, ఎస్ఐ రహీమ్, టిబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ లు వెళ్లి గ్లోబల్ ఆస్పత్రిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్లోబల్ ఆస్పత్రిలో చట్ట విరుద్ధంగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరగడంతో వైజాగ్ కు చెందిన యమున అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందేనన్నారు. ఈ కేసులో ఇప్పటికీ 8 మందిని అరెస్ట్ చేశామని, సర్జరీ చేసిన బెంగుళూరు కు చెందిన డాక్టర్ అనంద్ పార్థసారథి పరారీలో ఉండడంతో గాలింపు చేపట్టామన్నారు.

## పెద్ద ఎత్తున ముందుకు వస్తున్న ఇన్వెస్టర్లు


మంత్రులు కందుల దుర్గేష్, టిజి భరత్

### ఎస్ఐపిబి సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
### 13 సమావేశాల్లో రూ.8.20 లక్షల కోట్ల పెట్టుబడులు ప్రత్యక్షంగా 7,62,148 మందికి ఉద్యోగాలు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాత వార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సీబీఎన్ బ్రాండ్ తో పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లు ముందుకు రాగా 18 నెలల్లోనే 20 లక్షల కోట్ల వరకూ పెట్టుబడులు సాధించగలిగామని మంత్రులు కందుల దుర్గేష్, భరత్ వెల్ల డించారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ విభాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ జరిగిన 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. మొత్తం 26 సంస్థలకు రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 56,278 మందికి ఉద్యోగాలు దక్కుతాయని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల కింద మరో ఆరు కంపెనీలకు కూడా ఆమోదం తెలిపామని వెల్లడించారు. ఇటీవల విశాఖ సీఐఐ సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఇవాళ ఆమోదం తెలిపామన్నారు. అదే విధంగా విశాఖ పెట్టుబడుల సదస్సు లో కుదుర్చుకున్న ఎంఓయూల పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రివ్యూ చేశారని దీని కోసం ఓ పోర్టల్ ను కూడా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎంఓయూలు సాకారమై ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేసేందుకు నేరుగా ముఖ్యమంత్రి, సీఎస్, మంత్రివర్గ ఉపసంఘం, ఆయా శాఖలకు చెందిన మంత్రులు కూడా నిరంతరం పర్యవేక్షి స్తారని పేర్కొన్నారు. దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొనేందుకు వెళ్ళేలోగా వీలైనన్ని ఎంఓయూలు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని సీఎం నిర్దేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. మొత్తం కుదుర్చుకున్న ఎంఓయూల్లో 50 శాతం మేర పెట్టుబడులకు ప్రాసెస్ ప్రారంభమైపోయిందని అన్నారు. ఇప్పటి వరకూ పెట్టుబడుల సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో రూ.7.69 లక్షల కోట్ల మేర పెట్టుబడులు, ఆయా కంపెనీలకు సంబంధించిన ప్రాసెస్ కూడా ప్రారంభమైందని తెలిపారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో రూ.1.69 లక్షల కోట్లు, అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు రూ.87 వేల కోట్లు, తిరుపతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు.73 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు.

ఇప్పటి వరకూ 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 7,62,148 మందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా లభించనున్నాయన్నారు.

20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామనే హామీని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఘంటాపథంగా తెలిపారు. ఇప్పటి వరకూ వచ్చిన కంపెనీల్లో ప్రపంచ ఐటీ దిగ్గజం గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్, రేమాండ్స్, రిలయన్స్ లాంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, టూరిజం, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, హెల్త్, ఆటోమొబైల్, ఏరో స్పేస్, డిఫెన్స్ తదితర రంగాల్లో పెట్టుబడులు తాము ఆకర్షిస్తున్నామన్నారు.

## పరకామణి చోరీ, కల్తీనెయ్యి కేసులపై మాజీ సిఎం వ్యాఖ్యల దుమారం!

### - న్యాయస్థానాల్లో విచారణలో ఉండగా వివాదం

**తిరుపతి,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీ కాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకలను పరకామణి భవనం నుండి చోరీ చేసిన రవికుమార్ కేసు విషయంలో, గత వైసిపి ప్రభుత్వ హయాంలో లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులు న్యాయస్థానాల్లో విచారణలో ఉండగా మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బాధ్యత గల ఓ రాజకీయపార్టీ అధినేతగా ఉంటూ ఆయన విమర్శలు గుప్పించడం వివాదాస్పదమతోంది. మాజీ సిఎం జగన్ ఏడాదిన్నర తరువాత నోరుమెదపడం వెనుక ఆంతర్యమేమిటనేది కొందరు మేధావులు,నిపుణులు ప్రశ్నిస్తున్నారు. సంచలనంగా మారిన ఆ రెండు కేసుల్లో ప్రస్తుతం దర్యాప్తు,విచారణ వివరాలు మొత్తం అటు సుప్రీంకోర్టులో ఇటు హైకోర్టులో ఉండగా ఆయన గురువారం విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఛైర్మన్‌లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డితోబాటు కొందరు మాజీ అధికారులను కీలకంగా ప్రశ్నించింది. 2023వ సంవత్సరం ఏప్రిల్‌లో తిరుమల పరకామణి భవనంలో గుమస్తా సివి రవికుమార్ 920 అమెరికన్ డాలర్లు చోరీ చేశాడని,దానివిలువ 72వేల రూపాయలు విలువమాత్రమేనని అప్పటి టిటిడి పెద్దలు వెల్లడించారు. దొంగతనం జరిగిన రోజే విధుల్లో ఉన్న అప్పటి ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ సిసికెమెరాలద్వారా గుర్తించి అతనిని పట్టుకున్నాడు. పై అధికారుల ఆదేశాలతో తిరుమల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తదనంతరం తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు తిరుపతిలోని రెండవ అదనపు న్యాయస్థానంకు చేరింది. ఆ తరువాత అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ మెగా లోక్‌అదాలత్‌లో కేసు రాజీచేసుకునే స్థాయికి ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్‌పై ఒత్తిడి చేశారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం సమగ్ర విచారణకు సిఐడి డిజిని ఆదేశించింది. సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ తమ సిబ్బందితో తిరుమల,తిరుపతికి చేరుకుని చోరీ జరిగిన ఘటనకు సంబంధించి ఆధారాలు, సాక్ష్యాలను, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. గతనెల 6వతేదీ నుండి డిసెంబర్ 1వతేదీ వరకు నిందితుడు సివిరవికుమార్ తో బాటు ఆయన భార్యను మరో 35మందిని క్షేత్రస్థాయిలో విచారణ చేసి అనేక వివరాలు రాబట్టారు. అతని ఆస్తులు , కేసురాజీ వెనుక ఉన్న పెద్దల వివరాలు రాబట్టి సీల్డుకవర్‌లో హైకోర్టుకు సమర్పించారు. ఈ కేసుపై నేడు(శుక్రవారం)న్యాయమూర్తి విచారణ చేసి తదుపరి సిఐడికి ఆదేశాలివ్వనున్న సమయంలో గురువారం మాజీ సిఎం జగన్ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. పరకామణి వివాదం ఆశ్చర్యం కలిగించే కేసు అని, ఈ కేసులో దొరికింది 9డాలర్లుమాత్రమేనని ,

ప్రాయశ్చిత్తంగా 14కోట్ల రూపాయలు ఆస్తులను టిటిడికి ఇచ్చారని ఆయన చెప్పడం ఎక్కడకు దారితీస్తుందనేది ఇప్పుడు ఆసక్తికర పరిణామం. ఇక కల్తీనెయ్యి వ్యవహారంలో సిబిఐ సిట్ అధికారులు లోతుగా దర్యాప్తుచేపట్టి కీలకమైన పాత్రధారులను డెయిరీ నిపుణులను, టిటిడి మాజీ మార్కెటింగ్‌జిఎం సుబ్రమణ్యంను, మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఎ చిన్నఅప్పన్నను,రసాయనాలు సరఫరా చేసిన కాంట్రాక్టర్ అజయ్‌కుమార్‌ను అరెస్ట్‌చేసి జైల్లో పెట్టింది.

## పాఠశాల రికార్డుల సవరణకు మార్చి 31 వరకు అవకాశం

**విజయవాడ,డిసెంబరు 4,పభాతవార్త ప్రతినిధి:** పాఠశాలల్లోని రికార్డులను సవరించే అధికారాన్ని మండల,డిప్యూటీ విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, గ్రేడ్ 2లకు కల్పిస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఈ అవకాశం కల్పించింది. అపార్ ఐడీల కోసం విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రికార్డుల్లో మార్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఇంటి పేరు,విద్యార్థులు,తల్లిదండ్రుల పేర్లు,ఇతర వివరాలు ఆధార్‌తో సరిపోలకపోవడంతో అపార్ ఐడీ కేటాయింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాల రికార్డులను సవరించేందుకు ఎంఈఓ,డిప్యూటీ ఈఓ,హెచ్ఎంలకు పాఠశాల విద్యాశాఖ అధికారం కల్పించింది. ప్రభుత్వ ఎయిడెడ్,ప్రైవేటు ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎంఈఓ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు, ఎయిడెడ్, ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు డిప్యూటీ విద్యాధికారికి ఈ అధికారాలు కల్పించింది.

## సుప్రీం కోర్టు ఉత్తర్వులు బేఖాతర్, 42 ఇళ్లు కూల్చివేత!

### న్యాయం చేయాలంటూ సిఎం చంద్రబాబు నివాసం వద్ద బాధితుల ఆందోళన

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడలోని భవానీపురం జోజినగర్ కరెంట్ ఆఫీసు రోడ్డులోని 42 ఇళ్లను అధికారులు కూల్చివేసిన తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది.ఈ ఘటనపై బాధితులు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం వద్ద బాధిత ప్రజలు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులు,వెనుక ఉన్న ప్రజాప్రతినిధులపై చర్యలను తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.తక్షణం తమకు పునారావాసం కల్పించడంతో పాటుగా అదే స్థలాల్లో ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు.సుప్రీంకోర్టు స్టే విధించినప్పటికీ..ఆ ఉత్తర్వులు వచ్చేలోగానే ఆఘమేఘాల మీద అధికార యంత్రాంగం ఇళ్లను కూల్చివేసింది.ఎ. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..విజయవాడలోని భవానీపురం జోజినగర్ కరెంట్ ఆఫీసు రోడ్డులోని 42 ఇళ్లను అధికారులు కూల్చివేశారు. శ్రీ లక్ష్మీ ్మ రామ కోఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ సొసైటీ స్థలదారులకు అనుకూలంగా కోర్టు తీర్పు రావడంతో బుధవారం ఉదయం సుమారు 200 మంది పోలీసుల బలగాల నడుమ భవనాలను నేలమట్టం చేశారు. 2001లో అబ్దుల్ మజీద్ అనే వ్యక్తి 2.17 ఎకరాల స్థలాన్ని విక్రయించారు. పలువురు ఆ స్థలాన్ని కొనుగోలు చేసి అందులో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇంటిపన్ను, నీటి పన్ను, కరెంట్ బిల్లులు సైతం చెల్లిస్తూ వచ్చారు. మరికొందరు ఆ స్థలం ద్వారా బ్యాంకులో రుణాన్ని సైతం పొందారు. 2017లో శ్రీ లక్ష్మీ ్మ రామ కో - ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పేరిట 42 ఇళ్ల యజమానులకు విజయవాడ కోర్టు నుంచి నోటీసులు అందాయి. స్థలం ఖాళీ చేయాలని నోటీసులో పేర్కొనడంతో బాధితులందరూ కోర్టును ఆశ్రయించారు. వాదనల అనంతరం శ్రీ లక్ష్మీ ్మ రామ కోఆపరేటివ్ బిల్డింగ్స్ సొసైటీకి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నిన్న ఉదయం సుప్రీంకోర్టు స్టే విధించినా బలవంతంగా ఇళ్లను కూల్చివేశారు. దీంతో బాధితులకు పోలీసులకు మధ్య తోపులాట, ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ ఘటనలో ఇద్దరు అస్వస్థతకు గురికాగా, వారి పరిస్థితి విషమించడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ ఇద్దరి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల కూల్చివేతతో ప్లాట్ల యజమానుల్లో కూడా భయం ఏర్పడింది.

## మూలపేట పోర్టు నిర్మాణ పనులకు గడువు పెంపు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా మూలపేట దగ్గర నిర్మాణంలో ఉన్న పోర్టును పూర్తి చేసేందుకు 2026 నవంబరు వరకు గడువు పొడిగించేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన కాలానికి ఎలాంటి అదనపు ఖచ్చును క్లెయిమ్ చేసేందుకు గుత్తేదారు సంస్థకు అవకాశం లేదని పేర్కొంది. రూ.2,949.70 కోట్ల అంచనాలతో పోర్టు నిర్మాణ పనులు చేపేట్టందాఉకు ప్రభుత్వంతో విశ్వ సముద్ర పోర్ట్స్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. నిర్మాణాన్ని ప్రారంబించినప్పటి నుండి 30 నెలల్లో పనులు పూర్తి చేయాలి.

## 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ

**మంత్రి నారాయణ**

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఏపీ నగర,వట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ తెలిపారు. కాంట్రాక్టర్లుకు బకాయిలు చెల్లించి పనులు ప్రారంభించేనాటికి వర్షాలు ముంచెత్తాయి. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సీఎం నిర్ణయించారని వివరించారు.పల్నాడు జిల్లాలో రైతులు ఇచ్చిన భూమిలో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తాం. గతంలో భూ సమీకరణ సమయంలో విధానాలే ఇక్కడా అమలు చేస్తాం. ట్రంకురోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. నాలుగు, ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాం. ఇక్కడ కూడా ఏడాదిలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం ?అమరావతి మండలం యండ్రాయిలో రెండో విడత భూసమీకరణలో తీసుకుంటున్న 7 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రెండో భూసమీకరణ చేపడుతున్న ప్రాంత రైతులతో పల్నాడు జిల్లా యండ్రాయిలో మంత్రి నారాయణ సమావేశం అయ్యారు. యండ్రాయి, వైకుంఠపురం, పెద్దమత్తూరు, కర్లపూడి రైతులతో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమావేశంలో పాల్గొన్నారు. భూసమీకరణపై రైతుల అభిప్రాయాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు. భూసమీకరణపై రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏడాదిలోపు స్పోర్ట్స్ సిటీ నిర్మాణం.

## ఎయిడ్స్ నియంత్రణ సంస్థల ర్యాంకింగులో రాష్ట్రానికి తొలి స్థానం!

### వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:**హెచ్ఐవీ నియంత్రణ, బాధితులకు వైద్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశంలోనే తొలిసారి ప్రథమ ర్యాంకు సాధించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరుతో పోలిస్తే రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ న్యాకో నిర్దేశించిన ఇండికేటర్లలో అద్భుతమైన పనితీరు కనబరిచి, మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని ప్రకటించారు. 33 ఇండికేటర్ల (పనితీరు సూచికలు)కు కేటాయించిన 138కి 105 మార్కులను ఏపీ సాధించిందని చెప్పారు. న్యాక్ (నేషనల్ కంట్రోల్ ఆర్గనైజేషన్) విడుదల చేసిన అర్థ సంవత్సర వార్షిక నివేదికలో పేర్కొన్న ర్యాంకింగ్ జాబితాలో ఆంధ్రప్రదేశ్ పేరు ముందుందని వెల్లడించారు. ఇదే ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు పనితీరు ప్రతిపాదికన న్యాక్ విడుదల చేసిన త్రైమాసిక నివేదికలో ఏపీ రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. దీనిని అధిగమిస్తూ తొలి స్థానంలో నిలిచేలా పనితీరు కనబరిచిన ఎయిడ్స్ నియంత్రణ సంస అధికారులు, ఉద్యోగులను మంత్రి సత్యకుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో అభినందించారు.

## తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**విజయవాడ,డిసెంబరు 4,పభాతవార్త ప్రతినిధి:** తెలుగు చదువుకుంటేనే ఏపీ,తెలంగాణాలో ఉద్యోగం ఇవ్వాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మచిలీపట్నం లోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న కృష్ణా తరంగ్ 2025' ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. 'ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని ఈ రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులను కోరాను. దీనికి వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉంటే...అదే రామోజీరావుకు ఘన నివాళి. భారతీయ భాషలను కాపాడాలని ప్రధాని మోడీ ఆలోచన చేస్తున్నారు. ఆంగ్లేయులు వారి భాషను అధికార భాషగా చేసుకొని పాలన చేశారు. మనం తెలుగు వాళ్ళం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేయాలి. మెడికల్,ఇంజనీరింగ్ భోధన మాతృభాషలో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన వాళ్ళు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారు. ఆంగ్లంలో మాట్లాడితేనే గొప్ప అని భావిస్తున్నారు. ముందాఉ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలి'అని వెంకయ్యనాయుడు అన్నారు.

## నకిలీ మద్యం వ్యవహారంపై 6న కోర్టులో చార్జీషీట్ దాఖలు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:**నకిలీ మద్యం వ్యవహారంపై సిట్, ఎక్సైజ్ అధికారులు ఈ వారంలో ప్రాథమిక ఛార్జిషీట్ దాఖలుకు సన్నద్ధమవుతుంది,ఈ వారంలోనే చార్జీషీట్‌ను కోర్టులో దాఖలు చేసేందుకు అవసరమైన ముందస్తు రంగాన్ని సిద్ధం చేసుకుంటుంది. చట్ట ప్రకారం పదేళ్లలోపు శిక్ష పడే కేసులకు 60 రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్‌ను కోర్టులో ఫైల్ చేయాల్సి ఉంది. దీంతో డిసెంబరు 6వ తేదీలోగా అభియోగపత్రం దాఖలు చేయాలన్న ఆలోచనలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారు. ములకలచెరువు కేసులో ఉన్న పలువురు నిందితులను కస్టడీకి తీసుకుని విచారించాల్సి ఉంది. ఇంకా కొందరు అరెస్టు కావాల్సి ఉంది. తొలుత ప్రాథమిక ఛార్జిషీట్ వేసి, ఆ తర్వాత అనుబంధ పత్రాలు దాఖలు చేయాలని తలపోస్తున్నారు. అక్టోబరు 6న భవానీపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో ఇప్పటివరకు సాగిన దర్యాప్తు ఆధారంగా ఎక్సైజ్ కోర్టులో అభియోగపత్రం వేయనున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 25 మందిని నిందితులుగా చేర్చారు. మూతలు సరఫరా చేసిన మనోజ్‌కుమార్, ధారబోయిన ప్రసాద్, సీసాలు సమకూర్చిన సెంథిల్ తదితరులు అరెస్టు కావాల్సి ఉంది.ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులు తమ ఫోన్లలో చెరిపేసిన ఆధారాలను ఫోరెన్సిక్ నిపుణులు తిరిగి రాబట్టారు. నిందితుల మధ్య సాగిన యూపీఐ చెల్లింపులు, వాటి తాలూకూ స్క్రీన్‌షాట్లు, పలు ఫోటోలు బయటపడ్డాయి.

# తిరుమల సమాచారం

## విద్యతోబాటు సనాతనధర్మం నైతికవిలువలపై బోధన చేయాలి :టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానాల ఆధ్వర్యంలోని విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యతోబాటు హిందూ సనాతనధర్మం, నైతికవిలువలు, భక్తిభావం, వ్యక్తిత్వవికాసం, నైపుణ్యాభివృద్ధి అంశాలపై బోధన చేయాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ కోరారు. దీనివల్ల ఆదర్శవంతమైన పౌరులుగా తయారవుతారన్నారు. విద్యాబోధనతోబాటు విద్యార్థులను తరచుగా క్షేత్రస్థాయి పరిశీలనకు తీసుకెళ్తే వారిలో మరింత విజ్ఞానం పెరుగుతుందన్నారు. శ్రీవేంకటేశ్వర సర్వశ్రేయస్‌ట్రస్ట్, విద్యాదానం ట్రస్ట్, ప్రాణదానట్రస్ట్‌లపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒవీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, స్విమ్స్‌డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, సిఎంఒ డాక్టర్ కుసుమకుమారి, పద్మావతిచిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, డిఇఒ వెంకటసునీల్,సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవితో కలసి గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఇఒ సింఘాల్ సమీక్షించారు.

టిటిడి విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సృజనాత్మక ఆలోచనల్లో లోపాలను సరిచేసేలా ప్రయోగశాలల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధికి నిపుణులతో శిక్షణ,అవసరమౌన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. టిటిడి ఆస్పత్రుల్లో రోగులకు ఆస్పత్రుల వారీగా మందుల కొరత ఉన్న విషయాలను ,అవసరమైన మందులు సరఫరాచేసుకుని అందుబాటులో వుంచాలన్నారు. తిరుమలలోని వేంకటాద్రి వసతిసముదాయం(పిఎసి-5)లోఅవసరమైన వైద్యసేవలందించేందుకు సిబ్బందిని నియమించాలన్నారు.

## హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లాలి

### - శ్రీవారిసేవా గ్రూప్‌ట్రైనర్లశిక్షణలో టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా శ్రీవారిసేవకులు జనాల్లోకి తీసుకెళ్ళాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ సూచించారు. 2000వసంవత్సరంలో 200మంది సేవకులతో ప్రారంభమైన శ్రీవారి సేవ ప్రస్తుతం 17లక్షలుమందికి చేరుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా గ్రూప్ సూపర్‌వైజర్లకు ట్రైన్ ది ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు చెప్పారు. తిరుమలలోని శ్రీవారిసేవాసదన్ 2లో గ్రూప్ సూపర్‌వైజర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ,ఐఐఎం అహమ్మదాబాద్, ఏపి ప్రణాళిక విభాగం నిపుణులతో కలసి ఇఒ ఎకె సింఘాల్ పాల్గొని కీలకమైన విషయాలు తెలిపారు.ఈ శిక్షణలో తరగతి శిక్షణ ,క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అధ్యయనం చేసిన అంశాలను గ్రూప్ సూపర్‌వైజర్లు తమ ప్రాంతాల్లోని శ్రీవారిసేవకులకు నేర్పించి వారిని ఉత్తమ సేవకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఇఒ తెలిపారు.

## పేదప్రజలు ఆర్థికంగా ఎదగాలని సిఎం కృషి :మంత్రి బాలవీరాంజనేయస్వామి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదప్రజలు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో సిఎం చంద్రబాబు నాయుడు పి4 ప్రాజెక్ట్ అమలు చేస్తున్నారని రాష్ట్రమంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఇప్పటికే పరిశ్రమలు తీసుకువచ్చేందుకు విశాఖపట్నంలో చేపట్టిన కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళేందుకు చంద్రబాబునాయుడు కృషికి తోడు దేవునిశక్తినివ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో అంకితభావంతో, సేవానిరతితో కోట్లాదిమంది భక్తులకు ఇతోధిక సేవలందిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యతచూపింది. ఇందులో భాగంగా టిటిడిలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులకు పెద్ద మొత్తంలో బీమా సదుపాయం కల్పించేందుకు కసరత్తుచేపట్టింది. ఈ బీమా కోసం ప్రధాన బ్యాంక్ భారతీయ స్టేట్ బ్యాంక్ ముందుకు వచ్చింది. టిటిడిలో దాదాపు 6,300మంది వరకు వివిధ హోదాల్లో శాశ్వత ఉద్యోగులు తిరుమల శ్రీవారి ఆలయం, వసతి కల్పన విభాగం, పరకామణి, అన్నప్రసాదం, ఉద్యానవనవిభాగం,ఆర్థికవిభాగం, దర్శన టిక్కెట్లు ,ఆర్జితం కార్యాలయం వంటి అనేక కీలక విభాగాలతోబాటు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం, తిరుచానూరు, తిరుపతి, శ్రీనివాసమంగాపురం, అప్పలాయగుంటతోబాటు స్థానిక ఆలయాల్లోనూ, దేశంలోని అనేక ప్రాంతాల్లో టిటిడి కల్యాణమండపాలు, సమాచార కేంద్రాలు, శ్రీవారి ఆలయాల్లో వివిధ చోట్ల క్రిందిస్థాయి ఆఫీస్ సబార్డినేట్ నుండి డిప్యూటీ ఇఒ స్థాయి వరకు అధికారులు పనిచేస్తున్నారు. వీరందరికీ ఎస్‌బిఐతో టిటిడి బోర్డు, ఉన్నతాధికారులు కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఉద్యోగులకు కోటిరూపాయలు ఉచిత ప్రమాద బీమా, 50లక్షలు రూపాయల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ టాఫ్ అప్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఇహెచ్ఎస్ పథకం క్రింద ఐదులక్షలు రూపాయల వరకు ఉచిత వైద్యసదుపాయాలు కల్పించాలనేది ఉద్యోగుల సంఘాల నేతల డిమాండ్. ఇప్పుడు టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆధ్వర్యంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం వారిలో మరింతగా అంకితభావ సేవలందించేందుకు దోహదపడుతుందని టిటిడి వర్గాల అభిప్రాయం.

## భగవంతుని ఆశీస్సులందుకున్నాం :శ్రీవారి సేవలో హైకోర్టు జడ్జి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వి.శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టీస్ సంజయ్‌కిషాకౌల్, మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, రాష్ట్రవిద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్త, సినీసంగీత దర్శకుడు తమన్, నటుడు యశ్విన్, యాంకర్ ఓంకార్ తదితరులు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకునిస్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు.

5 -12 pg4.qxd:5 -12 pg4.qxd 1/1/02 6:12 AM Page 1



వార్త

మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.

న-జేన్ పోర్టర్

# ఉచిత 'తంత్రం'పై ఆలోచించాలి..

అధికారంలో లేనప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచితతంత్రాన్ని మొదలెట్టడం చూస్తూనే ఉన్నాం. ఎవరికి వారే ఆపద్ధర్మ మంత్రం పాటిస్తుంటారు. ఆపద్ధర్మానికి అయినా ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్ధిని సమకూర్చడం అంత మర్యాద కాదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని, అలాంటి తంత్రాలు వారిలో సోమరితనాన్ని పెంచుతుందని విమర్శలు చాలానే వచ్చాయి. అయినా ఎవరూ లక్ష ్య పెట్టిన దాఖలాలు లేవు. రాజకీయాల్లో వాగ్దానాలు చేయడం పరిపాటి. అది ఆయా పార్టీల ఆలోచనా విధానాన్ని ప్రజలకు తెలియ చేసే ఉద్దేశ్యమే కనుక దానిని ఎవరూ తప్పు పట్టరు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. తాజాగా బీహార్‌లో ఏం జరిగిందో ఓటర్లకందరికీ ఎరుకే. తక్షణ ప్రయోజనం వచ్చే వ్యూహాన్ని వెలుగులోకి తెచ్చారు. అధి కార పార్టీ లబ్ధి పొందిన విషయం విదితమే.అప్పటికప్పు డు ఖర్చయ్యే తాత్కాలిక లబ్ధి పేదవారికి ఎంతకాలం అక్కరకు వస్తాయో తెలియనిది కాదు. అంచనా వేసుకో వచ్చు. ముందు గుప్పించిన ధర్మ పన్నాలను పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. మళ్ళీ అప్పులకు దేబిరించడమామూలే. ఎప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటికది చాలునన్నట్లు వ్యవహరించడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికనువెవరూ పట్టించుకున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యానించారని కాదు కానీ ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు.ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి.ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మర్యాద కాదు.లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలుతున్నాయి. జీతాలు కూడా చెల్లించలేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. అంటే ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం, లేదా అప్పుడు వాటి చర్చల్లోకి దిగడం ఏ మాత్రం పద్ధతిగా లేదు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్, ఉచితంగా రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఒకానొక సందర్భంలో ఆందోళన వ్యక్తం చేసారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమా నాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 2022జూలైలో యూపీలో బుందేల్ అండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేక రాజకీయపార్టీలు కూడావ్యతిరేకించాయి. మోడీకిసంక్షేమం పట్ల సానుకూల వైఖరి లేదని విమర్శించారు. కానీఎంతో విచిత్రంగా ఆ తర్వాత ఏడాది మధ్యప్రదేశ్‌లో లాక్షీ మోహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ.3వేల వరకు పెంచుతామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథ కాన్నే ప్రకటించారు. గెలిచి బయటపడ్డారు.నిన్న మొన్నటి బీహారు ఎన్నికల్లో కూడా ఇదే జరిగింది. ఎన్నికల ముందే పంచి పెట్టేశారు. పైగాప్రభుత్వపరంగా ముందే తాయిలా లు విసిరేశారు. అంతకు ముందు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూడా అంతే చేసింది.దీన్నిబట్టి ఉచితాలను వ్యతి రేకించినవారే సమయానుకూలంగా వాటిని అనుమతించ గలరని అర్థం చేసుకోవచ్చు. దాని మహత్యం అలాంటిది. నగదు బదిలీల వల్ల ప్రజల విని యోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది.అయితే ఉచిత మంత్రం అన్నిసార్లూ అంద రికీ ఉపయోగపడదన్నది నిన్న మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ వంటి వారి ఓటమిని ఆపలేకపోయాయి.అందుకే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. రెండు రోజులక్రితం రాజకీయాల్లో ఉచితాల సంస్కృతిని మాజీ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తప్పు పట్టారు. అవి భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని అన్నారు. తక్షణం వాటిని నివారించాలని ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలని కోరారు. ఒకసారి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టాక వాటిని సమీక్షి ంచుకునేందుకు ఏ ప్రభుత్వానికి ధైర్యం ఉండదు. ఇలాంటి పరిస్థితులపై

మహామేధస్సు అనేదేదీ లేదు. మహా మేధస్సు అంటే శ్రమ, నైపుణ్యాల సమాహారమే.



లియో టాల్‌స్టాయ్

మిడిమిడి జ్ఞానం ఉన్నవారు ప్రతి విషయాన్ని వివరిస్తారు. వాళ్లదేన్నీ చూసీ ఆశ్చర్యపోరు.



బైరన్

# ప్రజావాక్కు



### గిడ్డంగులు ఏర్పాటు చేయాలి

దేశంలో రైతుపండించిన ధాన్యానికిఉత్పత్తులకు మార్కెట్ లోకి వెళ్లేవరకు సంశయంగా ఉంటున్నది. అకాల వర్షాలు మన దేశ రైతుకు ఒకశాపంగా మారుతున్నవి. పండించిన ధాన్యాన్ని సురక్షి తంగా భద్రంగా నిలువ చేయుటకు సరి యైన గిడ్డంగులు ఏర్పాటు చేయడంలేదు.ఫలితంగా రైతు బ్రతుకు గాలిలో దీపంగా మారుతున్నది.లక్షలు పెట్టి పం డించిన పంటలఫలితం అందకపోవడంవలన రైతు బ్రతు కు చిద్రంగా మారుతున్నది. దేశానికి అన్నం పెడుతున్న రైతుకు సరైన వసతులు కల్పించకపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. అన్నిరాజకీయ పార్టీ నాయకులు అధికారులురైతుల గురించిఎన్నెన్నో కట్టుకథలు చెబుతుంటారు. కానీ ఆచరణలో శూన్యం. క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వవలసిందే అత్యంత ఆధునిక స్టేడియాలు ఇతరత్రా వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

**- దండంరాజ రాంచందర్ రావు, హైదరాబాద్**

### ఓవర్ బ్రిడ్జి తిప్పలు

గత నెలలో గుంటూరు మార్కెట్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్‌ను కలిపే ఓవర్‌బ్రిడ్జిని శిధిలావస్థకి చేరిందని కూల్చేశారు.అధికారులు ఏవో కొన్నిప్రత్యామ్నాయ మార్గాలు చూపినా విద్యా, వైద్యం వంటి అత్యవసర పనులపై వెళ్ళే వారికి చాలా సమయంపడుతుంది. ఇది గుంటూరులో ముఖ్య కూడలి. మరో వైపు కొత్త బ్రిడ్జి నిర్మాణానికి సంవత్సరం పడుతుందో రెండు సంవత్సరాలు పడతాయోతెలియదు. ఈమధ్య ఆధునికటెక్నాలజీ సాయంతో వారం, తేలికపాటి ఇళ్లని నిర్మిస్తున్నట్లు తెలిసింది. అదే టెక్నాలజీతో ద్విచక్రవాహనాలు,ఆటోల వంటి తేలికపాటి వాహనాలు వెళ్ళే విధంగా ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి.

**- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు**

### ఉచిత న్యాయ సేవలు అందించాలి

వికలాంగులకు ఉచిత న్యాయ సేవలు అందించవలసిన అవసరం ఉంది. వికలాంగులకు సంబంధించిన భూమి సమస్యలు. అప్పుకాగితాల సమస్యలు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న వికలాంగుల పెండింగ్‌దరఖాస్తులు. వికలాంగులకు సంబంధించిన కుటుంబసమస్యల పరిష్కారం కోసంఉచిత న్యాయసహాయం అవసరం. తెలంగాణా రాష్ట్రంలో40లక్షలకు పైగావికలాంగులున్నారు.

**- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా**

### సంచార్ సాథీ తోడు గానా? నీడ గానా?

కేంద్రప్రభుత్వం సంచార్ సాథీయాప్‌ని అన్నిఫోన్లలో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ అయి ఉండేలా తయారీదారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ యాప్‌తో ఫోన్ ద్వారా జరిగే సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించడంతోబాటు, సకాలంలో అడ్డుకొనే అవకాశం ఉంటుందని చెప్తోంది.కొన్న ఫోన్ అసలా,నకిలీయా తెలుసుకోవడం,పోతే బ్లాక్‌చెయ్యడం సులువని,అందుకొనే ఫోన్ కాల్స్ మోసపూరితం అని గుర్తించి హెచ్చరించే వీలుంటుందని చెప్తోంది. ఆ యాప్ ద్వారాఏడు లక్షలఫోన్ల ఉనికి తెలిసిందని, లక్షలాది తప్పుడు కనెక్షన్లను రద్దు చేయడం జరిగిందని, కనుక ఆ యాప్‌ని రానున్న కాలంలో అన్ని ఫోన్లలో తప్పనిసరి చేస్తే మేలు జరుగుతుందని చెప్తోంది. ఈ ప్రకటన వినగానే ప్రతిపక్షాలు,కొన్నిసాంకేతిక పరిజ్ఞానం ఉన్నసంస్థలు ఆందోళన వెలిబుచ్చాయి. ఇలా ఒక యాప్‌ని ఫోన్‌లో తప్పనిసరి చేయడంలో ప్రభుత్వానికి వేరే ఉద్దేశాలున్నాయని అంటున్నాయి.

**- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం**

### స్టడీ అవర్స్ పెట్టాలి

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ విద్యాశాఖలో పని చేస్తున్న మంచి ఉపాధ్యాయులను అభినందించడం వారి సంస్కారాన్ని తెలియజేస్తున్నది.వారిని ప్రోత్సహిస్తూ ఉన్నారు. పదవ తరగతి విద్యార్థుల పరీక్షలనుదృష్టిలో పెట్టుకొని సెలవు దినాలలో ముఖ్యంగా ఆదివారాలలో స్టడీ అవర్స్ పేరుతో రోజుకు రెండు సబ్జెక్టులు చొప్పున విద్యార్థిని విద్యార్థులను చక్కటి పర్యవేక్షణలో చదివించాలని చూడటం చాలా మంచి నిర్ణయమే కానీ పదవ తరగతి వంద రోజుల ప్రణాళికలో ఉదయం ఎనిమిది నుండి సాయంత్రం ఐదు వరకువిద్యార్థులకు స్టడీ అవర్స్‌తో రోజుకు నాలుగు సబ్జెక్టులు నిర్వహించమంటూ విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్ణయం చేసే ఉన్నారు.

**-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి**

### అతివలకు ఆర్థిక చేయూత

సమాజంలో మహిళల స్థానం మరింత బలపడాలంటే ఆర్థిక రంగంలోవారికి దృఢమైన చేయూత అవసరం.ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు పథకాలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే కాదు,వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలుఉపాధి,స్వయంఉపాధి అవకాశాలు పొందుతున్న తీరు పరిశీలిస్తే ఆర్థిక ఆత్మనిర్భరతకు ఇది ముఖ్యమైన అడుగు.

**-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి**

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నైపుణ్య యువతే దేశానికి భవిత!

**ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలుపెడుతుండగా, వారిలోసగం మంది తగిన నైపుణ్యాలు లేనేలేవు. మరోవైపు తమ సంస్థలలో పని చేయటానికి మెరుగైన మానవ వనరులు దొరకటం లేదంటూ ప్రముఖ సంస్థలు వాపోతున్నాయి. ఈ అగాధాన్ని పూడ్చడమే ఇప్పుడు దేశం ముందున్న అతిపెద్ద సవాలు! మన కార్మిక శక్తిలో 92 శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8 శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగల ఉపాధిబాట పట్టించటం అవసరం. మనదేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఏపీలలో యువ జనాభా తగ్గ తుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగాఉంది. అయితే ఉత్తరాది యువత సాంకే తిక విద్యలేక సంప్రదాయ వృత్తుల్లో ఉండిపోతుండగా, దక్షి ణాది వారు టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీ అవకాశాలను పొందే దిశగా అడుగులువేస్తున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ తేడాను సరిచేయవచ్చు.**

కోడూరు సాల్మన్ రాజు

ఏ దేశానికైనా నైపుణ్యాలతో కూడిన యువత ప్రధాన బలం. ప్రపంచంలో అత్యధిక యువజనాభా గల దేశం మనదే. ప్రపంచ యువ జనాభా 180 కోట్లుగా ఉంటే 28 శాతం వాటా మనదే. మరి మన యువతలో ఉండాల్సినంత ఉత్తేజం. ఉత్సాహం ఉన్నాయా? అంటే డౌటే. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పమున్న యువత ఈ దేశానికి అవసరం. నా నమ్మకం, ఆశ అంతా నా యువతపైనే అని స్వామి వివేకానంద చెప్పిన మాటలు ముమ్మాటికీ అక్షర సత్యాలు. ప్రశ్న ఆయుధం కావాలి. ఏ ఉద్యమం విజయవంతం కావాలన్నా, ఏ ప్రాజెక్టు పట్టాలెక్కాలన్నా యువత క్రియాశీల భాగస్వామ్యం అవసరం. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా యువతలో పెరుగుతోన్న అసంతృప్తి అంశం మీద సర్వే చేసిన ఒక అంతర్జాతీయమీడియా సంస్థ తన నివేదికను వెల్లడించింది. రాబోయే రోజుల్లో వచ్చే తిరుగుబాట్లలో చురుగ్గా పాల్గొంటారా..? అనే ప్రశ్నను 35 దేశాల్లోని 18-34 ఏళ్ల మధ్య వయసున్న 5.8 లక్షలమందిని అడగగా వారిలో సగానికి పైగా అవుననటం ప్రపంచ యువత అసంతృప్తికి నిదర్శనం. అందరికీ మెరుగైన విద్య, ఉపాధి, సమాజంలో సమాన అవకాశాలు లేకపోవటమే ఈ దుస్థితికి కారణమని ఆ నివేదిక వాపోయింది. మన చుట్టూ జరుగుతోన్న వాస్తవ పరిస్థితులను గుర్తించడంలో ఏమాత్రం ఏమరుపాటు వహించినా ఒక తరంఅభివృద్ధి ప్రమాదంలో పడుతుంది. యువశక్తి దేశాభ్యుదయానికి జీవనాడి. ఆ తరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనఅందరిపై ఉంది.ఇక మనదేశంలో 15-29 ఏళ్ల మధ్య వయస్కులను యువతగా పరిగణిస్తున్నాం. స్థూల దేశీ యోత్పత్తిలో వీరి వాటా 34శాతంగా ఉంది. యువ జనాభాపరంగా భారత్‌ను మరే దేశమూ అందుకోలేదనే మాటలు.. ఒకవైపు సంతోషాన్ని, మరోవైపు బాధనీ కలగజేస్తున్నాయి. పనిచేయగల వయసులో ఉన్న యువత ఉండటం సంతోషానికి కారణమైతే మనదేశంలోని యువతకు తగిన నైపుణ్యాలు లేవనే వాస్తవం బాధ పెడుతోంది. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్నవారిలో 36.2శాతం, సంప్రదాయ వృత్తి విద్యా కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని చిన్నాచితకా కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో వారి భాగస్వామ్యం 20 శాతమే! మహిళలకు అనువైన ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాల వైఫల్యం, పురుషాధిక్య భావజాలం, మెరుగైనరవాణా సదుపాయాలు లేకపోవటం, పిల్లల బాధ్యత తల్లిదేననే ధోరణి దేశంలో మహిళాశక్తికి సమానావకాశాలను దూరంచేస్తున్నాయి. ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలుపెడుతుండగా, వారిలోసగం మంది తగిన నైపుణ్యాలు లేనేలేవు. మరోవైపు తమ సంస్థలలో పనిచేయటానికి మెరుగైన మానవ వనరులు దొరకటం లేదంటూ ప్రముఖ సంస్థలు వాపోతున్నాయి. ఈ అగాధాన్ని పూడ్చడమే ఇప్పుడు దేశం ముందున్న అతిపెద్ద



సవాలు! మన కార్మిక శక్తిలో 92శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8 శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగల ఉపాధి బాట పట్టించటం అవసరం. మనదేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగాఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తుల్లో ఉండిపోతుండగా, దక్షి ణాది వారు టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీ అవకాశాలను పొందే దిశగా అడుగులువేస్తున్నారు.ఈ లోపా న్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ తేడాను సరిచేయ వచ్చు. దేశంలో 2022 నాటికి 40కోట్ల యువతకునైపుణ్య శిక్షణనిచ్చి, భిన్న రంగాల్లో వారిని తిరుగులేని మానవ వనరులుగా మలచే లక్ష ్యంతో 2015లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'నైపుణ్య భారత్' ప్రోగ్రాం ఆశించిన ప్రయోజనా లను సాధించలేకపోయింది. 2016లో ప్రారంభమైన 'స్టార్టప్ ఇండియా' అత్యధిక సంఖ్యలో అంకుర సంస్థలున్న మూడో దేశంగా భారత్‌ను మార్చినా స్టార్టప్లకు కావలసిన సదుపాయాలను, అనువైన వాతావరణాన్ని కల్పించలేకపోయింది. 94 శాతానికి పైగా స్టార్టప్ల నిధుల కొరతతో ఆరంభమైన ఏడాదిలోపే మూతబడుతున్నాయి. మరోవైపు ప్రతిభావంతులైన సాఫ్ట్వేర్లు విదేశీ ఉద్యోగాలకు పోవటం వల్ల ఏటా దేశానికి భారీగా నష్టం కలుగుతోంది. ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని, నిరుద్యోగ యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి నడుం బిగించారు. రాష్ట్రంలోని యువత సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుని ప్రపంచంతో పోటీ పడాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలనే లక్ష ్యంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్శిటీ ఏర్పాటు చేశారు. గాంధీ స్ఫూర్తితో ఈ వర్సిటీ ఏర్పాటు చేశామని లక్షల మంది యువతకు నైపుణ్యాలను అందించి వారికి కొలువులు కల్పించటమే దీని లక్ష ్యమని ప్రకటించారు. ఈ వర్సిటీలో 17 కోర్సులుంటా యని, ఈ ఏడాది అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఆస్కి)లో ఆరు కోర్సులలో 2 వేల మందికి నైపుణ్య శిక్షణనిచ్చేందుకు ఏర్పాటు జరుగుతున్నాయి. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ పిల్లలకు బోధన రుసుం రీయింబర్స్ చేయటం, ట్రైనింగ్ పూర్తయిన వారికి కొలువులిచ్చేందుకు కొన్ని కంపెనీలున్నా యన్నారు. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్న వారిలో 36.2శాతం, సంప్రదాయ కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యో గులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని కొలు వులతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభా లో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో వారి భాగస్వామ్యం 20 శాతమే! తెలంగాణ యానిమేషన్ అసోసియేషన్ ముందుకు రావటం విశేషం. ముచ్చర్ల సమీపంలో వర్సిటీ మెయిన్ క్యాంపస్ ఉన్నప్పటికీ, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని 6 ప్రాంతాల్లో దీనికి అను బంధంగా క్యాంపస్‌ల ఏర్పాటుకు సర్కారు రెడీ అవుతోంది. ఇంత పెద్ద దేశంలో కేవలం ఢిల్లీ, హర్యానా, తెలంగాణ తప్ప మరో రాష్ట్రంలో స్కిల్ వర్సిటీలు లేకపోవటందురదృష్టకరం. ఏది ఏమైనా తెలంగాణ ప్రభుత్వ చొరవను ప్రశంసించాలి. ప్రభుత్వం చేపట్టిన ఈ స్కిల్ యూనివర్సిటీ రాబోయే

# సంస్కృతి, సంప్రదాయాలే భారతీయ హృదయం

డా. చిటికెన కిరణ్ కుమార్

భారతదేశం అనేది ఒక గాన సమూహంలా ఉంటుంది ప్రతి రాష్ట్రం, ప్రతి సంస్కృతి తన స్వరం జోడిస్తుంది. తమిళనాడులో భరతనాట్యం, పంజాబ్‌లో భాంగ్రా, ఒడిశాలో ఒడిసి, ఆంధ్రలో కూచిపూడి ఇవన్నీ భారత హృదయంలో మిళితమైన నాట్య నాదాలు. మన సంస్కృతులు భిన్నమైనా, ఆత్మ మాత్రం ఒక్కటే.మనసుకు ఆనందం పంచే భారతీయత. భారతదేశం పేరు వినగానే మనసులో ఒక చిలిపి వెలుగు జ్వలిస్తుంది. ఈ నేలపై అడుగు పెట్టిన ప్రతి వాడికి ఏదో ఒక కోణంలో మనసు ముడుచుకునే శాంతి తాకిడి కలుగుతుంది. ఎందుకంటే ఇక్కడి మట్టిలో సాంస్కృతిక సుగంధం నిండి ఉంది. ప్రతి గాలి తాకిడిలోనూ, ప్రతి జాతరలోనూ, ప్రతి పండుగలోనూ మనిషి మనసు అద్దంలా ప్రతిబింబించే జీవన రంగులు దాగిఉన్నాయి.భారతదేశం ఒక దేశం మాత్రమే కాదు, అది జీవన విధానాల కలయిక. ఉత్తరంలో హిమాలయాల మేడల నుంచి దక్షి ణంలో సము ద్రపు అలల వరకు ప్రతిప్రాంతం తనదైన సంస్కృతి,భాష, ఆచారాలను మోస్తూ సాగుతుంది. ఇక్కడి ప్రతి భాష ఒక సంగీతం లాంటిది, ప్రతి ఆచారం ఒక కవిత్వం లాంటిది. ఇక్కడ మనిషి ప్రకృతితో మమేకమై జీవిస్తాడు. పండగలలో పూలు, పళ్ళు, ఆకులు ఉపయోగించడం కూడా ప్రకృతిని గౌరవించే మనసుకే సంకేతం. సూర్యుడిని ప్రార్థించడం, గంగానది వద్ద దీపాలు వెలిగించడం, చిగురుటాకులా పచ్చని జీవన విలువలు ఇవన్నీ మన మట్టిలోనే పుట్టినవే.ప్రతి రాష్ట్రం ఒక రంగురంగుల చిత్రపటం లాంటిది. తమిళనాడులోని భరతనాట్యం, కేరళలో కతకళి, పంజాబ్‌లో భాంగ్రా, అస్సాంలో బిహు ఇవన్నీ మన భారతాత్మకు రూపాలు. తెలుగు నేలలో ఉగాది పచ్చడి తినే ఆనందం ఎంత, అదే ఆనందం ఉత్తరంలో హోలీ రంగులు చల్లే ఉత్సాహంలో మనిషి ఒకటే, రూపాలు మారినా భావం ఒక్కటే అని చెబుతుంది. ఈదేశం సాంస్కృతికంగా విభిన్నమైనా, మనసులుగా ఏకమైనది. పండగలు వేరు అయినా ఆనందం మాత్రం ఒకటే. దుస్తులు వేరు అయినా మనసు మాత్రం మనదే. ఈ అందమే భారతదేశాన్ని ప్రపంచంలో ప్రత్యేకంగా నిలబెడుతోంది. కాలం మారినా భారత సంస్కృతి మారలేదు. మారినది రూపం మాత్రమే. ఆధునికత రాగంలోనూ సంప్రదాయం తాళాన్ని కోల్పోలేదు. ఈ రెండు కలిసిపోయి నేటి భారత జీవన గీతాన్ని పాడుతున్నాయి.యువత కొత్త మార్గాలు వెతుకుతున్నా, తమ మూలాలను మరవడం లేదు. ఇదే ఈ దేశ బలం మార్పును ఆహ్వానిస్తూ, మూలాలను మర్చిపోని సంస్కారం. ఈ నేల మనకు చెప్పే పాఠం ఒక్కటే విభిన్నత్వంలో ఏకత్వమే నిజమైన భారతీయత. మనం భిన్నంగా కనిపించినా, మన హృదయ స్పందన ఒకటే. ఈ బంధమే మనల్ని ఒకటిగా ఉంచుతుంది. ఈ స్నేహమేమన సంస్కృతికి స్ఫూర్తి. భారతదేశం అనేది కేవలం భూభాగం కాదు, అది అనుభూతుల అల్లిక. ప్రతి రాష్ట్రం ఒక రాగం, ప్రతి పద్ధతి ఒక తాళం. ఈ దేశం మొత్తం ఒక సంగీత సమ్మేళనం లాంటిది. విభిన్న భాషలు, వర్ణాలు, దుస్తులు, వంటకాలు ఉన్నప్పటికీ వాటన్నింటి వెనుక ఒకే తాత్పర్యం ఉంది. మానవత్వం, సఖ్యత, పరస్పర గౌరవం. తూర్పున సూర్యుడు మొదట ఉదయిస్తే,పశ్చిమం సాయంత్రపు రంగులతో చిగురుస్తుంది. ఈ భిన్నతలు మన దేశానికే అందం. తెలంగాణలోని బతుకమ్మ పూలవేడుకలలో కనిపించేమహిళా సౌందర్యం, కేరళలోని ఓనం పండుగలో కనిపించే కుటుంబ సఖ్యత, గుజరాత్‌లో గర్భా నృత్యాలలో కనిపించే ఉత్సాహం ఇవన్నీ ఒకదానితో ఒకటి మమేకమై భారతీయతను నింపుతున్నాయి. ఒక రాష్ట్రపు ఆచారం మరొక రాష్ట్రంలో కొత్త రూపంలో పుట్టి సజీవమవుతుంది. భారతదేశం అనేది కేవలం భూభాగం కాదు, అది మనసుల తంతి. ఈ నేలపై పుట్టిన ప్రతి ఆచారం మనిషి హృదయంలోని మంచితనానికి ప్రతిరూపం. ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సాంప్రదాయం చేరినప్పుడు అది రూపం మార్చుకున్నా, భావం మాత్రం అదే ఉంటుంది.పరస్పర గౌరవం, పరస్పర ప్రేమ.అదే ఈ నేలగొప్పతనం. ప్రతి రాష్ట్రం ఒక పాఠశాల, ప్రతి పద్ధతి ఒక గురువు. పసిడి మట్టిలో పండే పంటలోనూ, పండగ వెలుగుల్లోనూ మనిషి శ్రమకు గౌరవం కనిపిస్తుంది. మన దేశ సంస్కృతి నేను అనే భావాన్ని కాకుండా మనం అనే జీవన పంథాను నేర్పింది. ఈ మనస్తత్వమే భారతీయతకు మూలాధారం. కాలం మారినప్పటికీ మన ఆచారాలు నిలకడగా నిలిచాయి. అవి బంధాలను కాపాడే తాడు లాంటివి. ప్రతి పండుగ వెనుక ఉన్నది ఒక కరుణ భావం. ప్రతి నృత్యం వెనుక ఉన్నది ఒక భక్తి నిబద్ధత. ఇవన్నీ కలసి మన దేశాన్ని జీవించే హృదయమై ఉన్నాయి. భారత సాంస్కృతిక సంపదలో కొత్త తరం అడుగులు వేస్తోంది. సాంకేతికత వచ్చి దానిని దూరం చేయలేదు, మరింత దగ్గర చేసింది. పాత పద్ధతులలో కొత్త ప్రాణం నింపిన యువత, ఈ సంస్కృతిని కాలాతీతంగా మార్చింది. మన సంస్కృతి ఇప్పుడు కేవలం జ్ఞాపకం కాదు. అది ప్రతీ రోజు మన ఊపిరిలోనూ, మన కర్మల్లోనూ జీవిస్తోంది. మనసు కలవడానికి మతం అవసరం లేదు, మమకారం చాలు. ఒకరి పండుగలో మరొకరు పాలు పంచుకోవడం, ఒకరి భాషను మరొకరు గౌరవించడం, ఒకరి ఆనందంలో మరొకరు పాల్గొనడం ఇవే మన భారతం అసలైన రూపం. భారతీయత అనేది మాటల్లో చెప్పే గర్వం కాదు, మనలో

# నాణ్యమైన నేలలే ఆర్థిక వ్యవస్థకు మూలాధారం

డి జయరాం

ప్రపంచ ఆహార భద్రతపై ప్రతి సంవత్సరం అంతర్జాతీయ నివేదికలు హెచ్చరిస్తున్నా, మన వ్యవసాయ నేల ఆరోగ్యంపై మనం తీసుకుంటున్న చర్యలు సరిపోవడం లేదు. 2050 నాటికి ఆహార ఉత్పత్తిని 60 శాతం పెంచాల్సిన అనివార్యత మన ముందు ఉంది. అయితే, నేటికీ మనం తినే ఆహారంలో 95 శాతానికి మూలమైన భూమిని కేవలం ఒక వనరుగా చూడటంలో విఫలమవుతున్నాం. సుస్థిర భూసార నిర్వహణ ద్వారా మనం ఇంతకంటే ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేయగలం అన్నది కేవలం ఒక గణాంకం కాదు, మనందరిపై ఉన్న సామాజిక బాధ్యత. నేల అంటే కేవలం మట్టి కాదు, ఒక జీవ వ్యవస్థ. వ్యవసాయ నేలను కేవలం పంటలు పండించే పైపొర మట్టిగా మనం భావించడం ఆపాలి. ఇది మొక్కలకు ఆధారాన్ని ఇచ్చే ఒక గట్టి పునాది మాత్రమే కాదు. వానపాములు, కోట్లాది సూక్ష్మజీవులు నివసించే ఒక సజీవ పర్యావరణ వ్యవస్థ. ఈ జీవరాశులే చనిపోయిన సేంద్రియ పదార్థాలను కుళ్లబెట్టి, నేలకు సారవంతాన్ని పెంచుతాయి. మనమందరం తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే, ఒక ఆరోగ్యకరమైన నేల లేకపోతే మంచి పంట దిగుబడి అసాధ్యం. మొక్కలకు అవసరమైన 15 రకాల పోషకాలను అందించే ఈ తల్లి లాంటి భూమిని మనం నిస్సత్తువగా మారనివ్వడం నిజంగా మన దురదృష్టం. ఆరోగ్యకరమైన నేలలు లేకపోతే, సుస్థిర ఆహార వ్యవస్థల నిర్మాణం కేవలం కలగానే మిగిలిపోతుంది. ప్రపంచ బ్యాంకు నివేదికలు ఏం చెబుతున్నా, మన దేశంలో సాగుకు అనువైన భూమి 51.8 శాతం అనేది ఎక్కువగా ఉన్నప్పటికీ, పెరుగుతున్న జనాభా కారణంగా తలసరి సాగు భూమి విస్తీర్ణం తగ్గుతుండటం ఆందోళన కలిగిస్తుంది. అత్యంత సారవంతమైన ఒండ్రు నేలలు మన వ్యవసాయానికి పట్టుకొమ్మలు. కానీ, నేడు మన దేశ నేలల్లో నత్రజని, భాస్వరం, జింక్ వంటి ముఖ్యమైన పోషకాల లోపం తాండవిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఏంటంటే, రైతులు అసమతుల్య ఎరువుల వాడకం, కేవలం దిగుబడిపై దృష్టి సారించడం. ఈ అశ్రద్ధ నేల ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తుంది. 1990లలో పొటాషియం లోపం, 2000లో సల్ఫర్ లోపం వంటి సమస్యలు ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయంటే, నేల ఆరోగ్యంపై విధాన నిర్ణేతలు ఎంత నిర్లక్ష ్యంగా వ్యవహరించారో అర్థమ వుతోంది. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ చెప్పినట్లుగా, హెక్టారుకు 15.35 టన్నుల పోషకాలు కోల్పో తున్నామంటే, మనం ప్రతి సంవత్సరం మన భవిష్యత్తును కోల్పోతున్నట్లే. అడవుల నరికివేత,



అస్తవ్యస్తమైన సేద్యపు పద్ధతుల కారణంగా సారవంతమైన పైపొర గాలికి, నీటికి కొట్టుకుపోతోంది. అతిగా పశువులను మేపడం, వాతావరణ మార్పుల వలన సారవంతమైన నేల ఉత్పాదకత కోల్పోయి ఎడారీకరణ జరుగుతోంది. దీనిని కేవలం ప్రకృతి వైపరీత్యం గా భావించడం సరికాదు, ఇది మన మానవ తప్పిదం. నేలకు బలం ఇచ్చే సేంద్రియ కార్బన్ ప్రమాదకర స్థాయిలో తగ్గడం మన నేలల గుండె బలాన్ని కోల్పోవడమే. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులను ఇష్టం వచ్చినట్లు గా వాడటం వలన నేలలు కలుషితమై పోషకాల సమతుల్య త దెబ్బతింటోంది. అతిగా నీటిపారుదల చేయడం వలన నేలలు ఉప్పగా, క్షారంగా మారి పంటలు పండించడానికి కష్టంగా మారుతున్నాయి. నీటి పారుదల సరిగా లేనిచోట నీరు నిలిచిపోయి, మొక్కల వేర్లు చనిపోవడం చూస్తుంటే, మన నీటి యాజమాన్యం ఎంత నాసిరకంగా ఉందో అర్థమవుతోంది. చిన్న కమతాల రైతులు సాంకేతికతను అందుకోలేకపోవడం, నేల పరీక్షలు చేయించుకోకపోవడం,పంట అవశేషాలను తగులబెట్టడం వంటి పద్ధతులపై అవగాహన లేకపోవడం సామాజిక వైఫల్యం. కేవలం రెండు లేదా మూడు సెంటీమీటర్ల మట్టిని ఉత్పత్తిచేయడానికి వేల సంవత్సరాలు పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ఈ వాస్తవం మనందరినీ ఆత్మపరిశీలన చేసుకునేలా చేయాలి. ఈ సవాళ్లను అధిగమించడానికి, మనం కేవలం సాంకేతికతపై ఆధారపడకుండా, మనసు పెట్టి సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి. నేల కోత సమస్యను తగ్గించడానికి అడవులను పెంచడం, గట్ల నిర్మాణం వంటి పద్ధతులను మనం జాతీయ ఉద్యమంలా చేపట్టాలి. సేంద్రియ కార్బన్ కొరతను తీర్చడానికి పంట అవశేషాలను తగులబెట్టకుండా నేలలోనే కలిపేయాలి. పశువుల ఎరువు, జీవామృతంవంటి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి. ప్రభుత్వం ఇచ్చే నేల ఆరోగ్య కార్డులను తప్పనిసరి చేసి, దాని ఆధారంగానే రైతులు ఎరువులు వాడేలా కఠిన నిబంధనలు పెట్టాలి. అప్పుడే పోషకాల అసమతుల్యత తగ్గుతుంది. నీటి యాజమాన్య సమస్యల పరిష్కారానికి బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి నీటిని ఆదా చేసే పద్ధతులను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలి. చిన్న రైతులను సంఘాలుగా ఏకం చేసి, వారికి నిరంతరంగా శిక్షణ ఇవ్వడం ద్వారానే మార్పు సాధ్యమవుతుంది. మన వ్యవసాయ రంగ సుదీర్ఘ విజయం, దేశ ఆహార భద్రత పూర్తిగా నేల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, రైతులు, ముఖ్యంగా ప్రతి పౌరుడు సమష్టిగా ఈ సాంకేతిక, విధాన పరమైన పరిష్కారాలను అమలు చేసినప్పుడే మన వ్యవసాయ నేల దీర్ఘకాలికంగా సారవంతంగా ఉంటుంది.నాణ్యమైన నేలనే ఆరోగ్యకరమైన పంటలకు, పౌష్టికాహారానికి, సుస్థిర ఆర్థిక వ్యవస్థకు మూలాధారం. నేల సంరక్షణ అనేది కేవలం రైతు బాధ్యత మాత్రమే కాదు. ఇది మనందరి భవి

5-12Pg5.qxd:5-12Pg5.qxd 1/1/02 5:50 AM Page 1





ఢిల్లీలో పేరుకుపోయిన పొగమంచు మధ్య చిక్కుకున్న వాహనాలు

# వాయు కాలుష్యంతో పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు

## ఢిల్లీలో క్షీణిస్తున్న గాలి నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 4:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకి క్షీణిస్తుంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. వాయుకాలుష్యం అరికట్టేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో వాయు కాలుష్యంపై గురువారం ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో నిరసనలు తెలిపాయి. మాస్కులు ధరించి ప్రధాని ప్రకటనలు చేయడం ఆపి, చర్యలు చేపట్టడంపై దృష్టి పెట్టాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సమస్యపై పార్లమెంటులో చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఇందులో సోనియాగాంధీతో పాటు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. అనంతరం సోనియా విలేకరులతో మాట్లాడుతూ వాయు కాలుష్యంతో పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు అవస్థలు పడుతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరగాలని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ డిమాండ్ చేశారు. ఎలాంటి వాతావరణాన్ని ఆస్వాదించాలి. బయట కాలుష్య పరిస్థితులు చూడండి. సోనియాగాంధీ చెప్పినట్లు పిల్లలు ఊపిరి పీల్చుకోలేకపోతున్నారు. అనేకమంది వృద్ధులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. ఏటా ఈ పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ ప్రభుత్వం ప్రకటనలు చేయడం తప్ప, చర్యలు తీసుకోవడంలేదు. దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలి. ఇది రాజకీయ సమస్య కాదు. ప్రజలు ఇబ్బందిపడుతున్నారు అని అన్నారు. పార్లమెంట్‌లో శీతాకాల సమావేశాలు జరుగుతున్న తరుణంలో వాయుకాలుష్యంపై చర్చ జరపాలంటూ కాంగ్రెస్ ఎంపిలు కొందరు నోటీసులు జారీ చేశారు. ఇందులో పార్టీ ఎంపి మాణికం ఠాగూర్ మాట్లాడుతూ వాయు కాలుష్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా సలహాలు ఇస్తోందని మండిపడ్డారు. కాలుష్యం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై విమర్శలు గుప్పించారు.

# యాసిడ్ దాడి కేసు విచారణ 16యేళ్లు!

## దేశానికే సిగ్గుచేటు.. పెండింగ్ కేసుల వివరాలివ్వండి హైకోర్టులకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** యాసిడ్ దాడి కేసు విచారణ 16ఏళ్లుగా కొనసాగుతుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఇది న్యాయ వ్యవస్థను అపహాస్యం చేయడమేనని పేర్కొంది. యాసిడ్ దాడి కేసులలో జాప్యం తగదు అని వ్యాఖ్యానించింది. దేశంలోని అన్ని హైకోర్టులలో పెండింగ్‌లో ఉన్న యాసిడ్ దాడి కేసుల విచారణలపై నాలుగు వారాల్లోగా సమాచారం అందించాలని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ఢిల్లీలో రోహిణి కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఓ యాసిడ్ దాడి కేసును సుప్రీం విచారిస్తూ చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయమాలా బాగ్చితో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ.. 2009 నుంచి ఆ కేసు రోహిణి కోర్టులో ఉందని, ఇది న్యాయ వ్యవస్థను పరిహాసం చేయడమే అవుతుందని ధర్మాసనం చెప్పింది. ఇది చాలా సిగ్గుచేటు అంశమని, దేశ రాజధానిలో ఓ కేసు ఇంత కాలం పెండింగ్‌లో ఉంటే, మరి ఎవరు దీన్ని పరిష్కరిస్తారని, దేశానికే సిగ్గుచేటు అని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రభుత్వ పథకాలను పొందేందుకు యాసిడ్ బాధితులను దివ్యాంగులుగా గుర్తించాలని మాలిక్ చేసిన అభ్యర్థనను కేంద్రం పరిశీలించాలన్నారు.

# బిఎల్‌ఒలపై ఒత్తిడి వద్దు

## అదనపు సిబ్బందిని నియమించండి: రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** "ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో బూత్ లెవల్ అధికారుల(బిఎల్‌ఓ)పై ఒత్తిడి సరికాదు. బిఎల్‌ఓల పనిగంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. తక్షణమే ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి" అని సుప్రీంకోర్టు ఆదేశించింది. బిఎల్‌ఓలపై పనిభారం తగ్గించేందుకు అదనంగా సిబ్బందిని నియమించాలని ఆదేశించింది. ఎన్నికల కమిషన్ జారీ చేసిన సర్ ప్రక్రియలో విధుల నుంచి మినహాయింపు కావాలంటూ స్పష్టమైన కారణాలు చెప్పిన బిఎల్‌ఓల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పింది. వారి స్థానంలో సమర్థులైన అధికారులు, ఇతర సిబ్బందిని కేస్ టూ కేస్ ఆధారంగా నియమించాలని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో అవసరమైతే అదనపు సిబ్బందిని కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొంది. తమిళ నటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ నేత విజయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారించింది. బిఎల్‌ఓలుగా తమ విధులను నిర్వర్తించడంలో విఫలమైన అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 32 ప్రకారం పని ఒత్తిడి కారణంగా విధులు నిర్వర్తించలేని బిఎల్‌ఓలపై ఎన్నికల కమిషన్ క్రిమినల్ చర్యలు తీసుకుంటుందని టివికె పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది.

# ముందు ఇండియా రండి తర్వాత మీ కేసు వింటాం

## - మాల్యాకు బాంబే హైకోర్టు చురకలు
## - విజయ్ పిటిషన్ విచారణ 23కు వాయిదా

**ముంబై, డిసెంబరు 4:** "ఎక్కడో ఉండి పిటిషన్‌పై సత్వర విచారణ చేయాలనడం కాదు, ముందు మీరు భారత్‌దేశానికి రండి. ఆ తరువాత మీ కేసును వింటాము" అని విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టు చురకలంటించింది. పారిపోయిన ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించడంపై సవాల్ చేస్తూ వ్యాపారవేత్త విజయ్ మల్యా దాఖలు చేసిన పిటిషన్ గురువారం చీఫ్ జస్టిస్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ జరిగింది. ఈ సందర్భంగా మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ, పిటిషనర్ విజయ్ మాల్యా ప్రస్తుతం లండన్‌లో ఉన్నారని పేర్కొనడంతో చీఫ్ జస్టిస్ స్పందించి... "మీరు ఇక్కడి రండి, అప్పుడు తాము మీ వాదన వింటాము. అతను ఎప్పుడు వస్తాడనే దానిపై సూచనలు తీసుకోండి. మీరు మమ్మల్ని సంతృప్తిపరిచే వరకు స్టే లేదు" అని అన్నారు. ఈ పిటిషన్ తాము విచారించగలమా లేదా అనే దానిపై తమకు సందేహాలున్నాయంటూ విచారణకు డిసెంబర్ 23కు వాయిదా వేసింది.

# మోడీజీ! ఇదేం సంప్రదాయం

## - విదేశీ ప్రతినిధులను ప్రతిపక్ష నేతలు కలవకూడదా? : లోక్‌సభలో విపక్ష నేత రాహుల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** విదేశీ ప్రతినిధులు భారత పర్యటనకొచ్చినప్పుడు ఇక్కడి ప్రతిపక్ష నేతలతో సమావేశం కావడం సంప్రదాయంగా వస్తోంది. కానీ మోడీ ప్రధాని అయ్యాక సరికొత్త సంప్రదాయానికి తెరతీశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. విదేశీ ప్రతినిధులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతతో సమావేశం కాకుండా కేంద్రం అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశ పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్లమెంట్ వెలుపల రాహుల్‌గాంధీ మీడియాతో... గతంలో విదేశీ ప్రతినిధులు దేశానికి వస్తే ప్రతిపక్ష నాయకుడితో సమావేశమవడం ఒక సంప్రదాయంగా ఉండేదని గుర్తుచేశారు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ఈ పద్ధతి కొనసాగిందని తెలిపారు. అయితే, ప్రస్తుత మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టిందని ఆరోపించారు. "విదేశీ ప్రతినిధు లతో మమ్మల్ని కలవకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది. ప్రతిపక్ష నేతతో మాట్లాడొద్దని వారికి సూచిస్తోంది. ప్రభుత్వం తన అభద్రతాభావం కారణంగానే ఇలా చేస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. ఈ దేశానికి కేవలం ప్రభుత్వమే కాదని, ప్రతిపక్షం కూడా ప్రజల గొంతుక అని ఆయన అన్నారు. జాతీయ అంశాలపై ప్రతిపక్షాల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని సూచించారు. ప్రధాని మోడీ, విదేశాంగ శాఖ దీనికి అనుమతించడం లేదని ఆయన స్పష్టం చేశారు.

**మోడీ విధానాలతో రూపాయి పతనం : ఖర్గే**

**- మోడీ సమాధానమివ్వాలి: ప్రియాంకగాంధీ**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే రూపాయి విలువ పతనమవుతోంది. ప్రపంచంలోనే మన కరెన్సీకి విలువ లేకుండా పోయిందని ఎఐసిసి అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఇందుకు ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమని ఆరోపించారు. గురువారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ "మోడీ ప్రభుత్వ విధానాల వల్లే రూపాయి బలహీనమవుతోంది. ఆ విధానాలు సరైనవి అయితే, రూపాయి పడిపోయేది కాదు. ఇది మన ఆర్థిక పరిస్థితి బాగోలేదని చూపిస్తోంది. మనం ఏది కావాలంటే అది చెప్పుకోవచ్చు, ఎంతైనా పొగడవచ్చు. కానీ రూపాయి పతనం దేశ నిజమైన ఆర్థిక పరిస్థితిని వెల్లడిస్తుంది. ప్రపంచంలో మా కరెన్సీకి విలువ లేదని ఇది స్పష్టం చేస్తోంది. 2014కు ముందు రూపాయి విలువ ఎందుకు పడిపోయిందో సమాధానాలు చెప్పాలని మోడీ ప్రశ్నించారు. ఈ రోజు మేం కూడా ప్రధాని మోడీని అదే ప్రశ్నిస్తున్నాం. ఆయన దీనికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది" అని ఖర్గే అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో రూపాయి పడిపోయినప్పుడు బీజేపీ చేసిన విమర్శలను గుర్తుచేశారు. "అప్పుడు విమర్శించారు కదా ఇప్పుడు వారి సమాధానం ఏమిటి?" అని ప్రియాంక గట్టిగా ప్రశ్నించారు. దేశ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఐఎంఎఫ్ ఒత్తిడితో అమ్మకానికి పాక్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్




**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఒత్తిడితో తమ జాతీయ విమానయాన సంస్థ పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ ప్రైవేటీకరించేందుకు సిద్ధమైంది. ఈ విమానయాన సంస్థలో 51 శాతం నుంచి 100 శాతం వాటాల అమ్మకానికి ఈ నెల 23న బిడ్డింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రక్రియను మీడియాలో ప్రత్యక్ష ప్రసారం చేస్తామని ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పష్టం చేశారు. ఐఎంఎఫ్ నుంచి 7 బిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీ పొందేందుకు పీఐఏ ప్రైవేటీకరణ అనేది ఒక ప్రధాన షరతు. గత రెండు దశాబ్దాల్లో పాకిస్థాన్‌లో జరుగుతున్న అతిపెద్ద ప్రైవేటీకరణ ప్రక్రియ ఇదే కావడం గమనార్హం. ఈ బిడ్డింగ్ కోసం నాలుగు కంపెనీలు అర్హత సాధించాయి. వాటిలో లక్కీ సిమెంట్ కన్సార్షియం, ఆరిఫ్ హబీబ్ కార్పొరేషన్ కన్సార్షియం, ఎయిర్ బ్లూ లిమిటెడ్‌తో పాటు పాక్ సైన్యం నియంత్రణలో ఉండే ఫౌజీ ఫౌండేషన్‌కు చెందిన ఫౌజీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్ కూడా ఉండటం చర్చనీయాంశమైంది. సంవత్సరాలుగా ఆర్థిక దుర్వినియోగం, అవినీతి, రాజకీయ నియామకాలతో పీఐఏ భారీ నష్టాల్లో మునిగిపోయింది. 2020లో 30 శాతం మంది పైలట్లు నకిలీ లైసెన్సులతో విమానాలు నడుపుతున్నారనే కుంభకోణం బయటపడటంతో సంస్థ ప్రతిష్ఠ పూర్తిగా దెబ్బతింది. ఈ కారణంగా యూరప్, అమెరికా, యూకే వంటి దేశాలు పీఐఏ విమానాలపై నిషేధం విధించాయి. దీంతో సంస్థ ఆర్థికంగా మరింత కుదేలైంది. తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టేందుకే మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితిలో ఉన్న పాకిస్థాన్, ఐఎంఎఫ్ షరతులకు తలొగ్గి తన జాతీయ విమానయాన సంస్థను అమ్మకానికి పెట్టింది.

# హెచ్-1బి వీసాదారులకు 'వెట్టింగ్' కష్టాలు

## ఆ సెట్టింగ్‌ను 'పబ్లిక్'లో ఉంచాల్సిందే!




**వాషింగ్టన్, డిసెంబరు 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి హెచ్1-బి వీసా జారీపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని నెలల క్రితం హెచ్-1బి వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచిన ట్రంప్ యంత్రాంగం.. తాజాగా వెట్టింగ్ నిబంధనలు మరింత కఠినతరం చేసింది. ఆ వీసాలకు దరఖాస్తు చేసుకునే వారి లింక్డిన్ పేజీలు, రెజ్యూమోలను సమీక్షించాలని దౌత్యవేత్తలకు అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలు ఇచ్చింది. వాక్ స్వాతంత్ర్యం అణచివేసేలా సెన్సార్‌షిప్‌ను అమలు చేసేందుకు గతంలో పనిచేసినట్లు తేలినా వారి వీసాలను తిరస్కరించవచ్చని స్టేట్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన మెమో వెల్లడి చేస్తోంది. ఈ నెల 2న అన్ని అమెరికా దౌత్య కార్యాలయాలకు వెట్టింగ్ ఆదేశాలు వెళ్లాయి. వాటి ప్రకారం.. హెచ్-1బితోపాటు హెచ్-4 వీసాదారులు రెజ్యూమో, లింక్డిన్ ప్రొఫైళ్లను సమీక్షించాలి. వారు అసత్య ప్రచారం, కంటెంట్ నియంత్రణ, ఫ్యాక్ట్ చెకింగ్,ఆన్‌లైన్ సేఫ్టీ వంటి విభాగాల్లో పనిచేశారు..? అని గమనిస్తారు. ఈ నెల 15 నుంచి ఈ సమీక్ష జరగనుంది. విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్ల పైగా ఈ పరిశీలన ఉండనుంది. ఈ వీసాలకు దరఖాస్తు చేసుకున్న వారు తమ సోషల్ మీడియా ఖాతాల ప్రైవసీ సెట్టింగ్‌లను పబ్లిక్ చేయాలని యుఎస్ యంత్రాంగం ఆదేశించింది. యుఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక అర్హత అని, అదొక హక్కు కాదని.. దేశ భద్రతకు ముప్పు కలిగించే దరఖాస్తుదారుల్ని గుర్తించేందుకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని స్క్రీనింగ్ చేస్తామని వెల్లడించింది. ఇది జాతీయ భద్రతా నియమని పేర్కొంది. యుఎస్ కంపెనీలు నిపుణులైన కార్మికులను నియమించుకునేందుకు హెచ్-1బి ప్రోగ్రామ్ అనుమతిస్తుంది. ఈ వీసాల ద్వారా అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న వారిలో ఎక్కువ భారత్, చైనాకు చెందినవారే. సోషల్ మీడియా వెట్టింగ్.. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేస్తారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఇదిలా ఉంటే.. హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, హెచ్-1బి వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు అని వైట్‌హౌస్ స్పష్టతనిచ్చింది. అలాగే అమెరికాలో చదువుకొని, ఉద్యోగాల కోసం హెచ్-1బి వీసాకు దరఖాస్తు చేసుకొనే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది.

# ఉక్రెయిన్‌లోని రష్యా ధాన్యాగారంపై బాంబుదాడి

కీవ్, డిసెంబరు 4: రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. తాజాగా ఉక్రెయిన్‌లోని వోవ్‌చాన్స్క్‌లో రష్యాకు చెందిన కీలకమైన డ్రోన్ కంట్రోల్ మరియు కమ్యూనికేషన్ కేంద్రాన్ని ఉక్రెయిన్ వైమానిక దళం విజయవంతంగా ధ్వంసం చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒక ధాన్యాగారం పై అంతస్తులలో మాటువేసిన రష్యన్ డ్రోన్ బృందాన్ని లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్‌కు చెందిన సుఖోయ్27 ఫైటర్ జెట్ ఆకాశం నుంచి బాంబును జారవిడిచింది. అది నేరుగా లక్ష్యాన్ని ఛేదించడంతో భారీ పేలుడు సంభవించి, దట్టమైన పొగ, శిథిలాలు గాల్లోకి ఎగిరిపడ్డాయి. ఈ దాడిలో సుమారు 226 కిలోల (500 పౌండ్లు) బరువున్న జీబీయూ62 జేడీఏఎంఈఆర్ ప్రెసిషన్ గ్లైడ్ బాంబును ఉపయోగించినట్లు నిపుణులు గుర్తించారు. ఈ బాంబు జీపీఎస్ సాయంతో తనంతట తానే లక్ష్యాన్ని గుర్తించి ఛేదించగలదు. గ్లైడ్ కిట్ ఉండటం వల్ల, ఫైటర్ జెట్ లక్ష్యానికి చాలా దూరం నుంచే దీనిని ప్రయోగించే వీలుంటుంది. ఉక్రెయిన్ వద్ద ఉన్న పాత సోవియట్ కాలం నాటి మిగ్29 జెట్‌లలో కూడా పనిచేసేలా ఈ బాంబులను మార్పులు చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

ఇదిలా ఉండగా, రష్యా దళాలు చుట్టుముట్టిన మిర్నోగ్రాడ్ పట్టణం తీవ్రంగా ధ్వంసమైనట్లు అసోసియేటెడ్ ప్రెస్ విడుదల చేసిన డ్రోన్ ఫుటేజీలో స్పష్టంగా కనిపించింది. ఆ పట్టణాన్ని భూమిపై నుంచి పూర్తిగా తుడిచిపెట్టేందుకు రష్యా ప్రయత్నిస్తోందని ఉక్రెయిన్ సైనికాధికారి ఒలెక్సీ హోర్డ్జెంకో ఆరోపించారు. అక్కడి సైనికులకు ఆహారం, నీరు అందించేందుకు ఉక్రెయిన్ గ్రౌండ్‌రోబోట్ డ్రోన్‌లను ఉపయోగిస్తోంది.

# గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికే టాటాల అత్యధిక విరాళాలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** సార్వత్రిక ఎన్నికల సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి విరాళాలు వెల్లువెత్తాయి. ప్రముఖ టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ (పీఈటీ) నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరంలో బిజెపికి ఏకంగా రూ.757 కోట్లు అందాయి ఈ ట్రస్ట్ మొత్తం 10 రాజకీయ పార్టీలకు రూ.914 కోట్లు పంచగా, అందులో దాదాపు 83 శాతం నిధులు ఒక్క బిజెపి ఖాతాలోకే వెళ్లడం గమనార్హం. ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల ప్రకారం ఇదే ట్రస్ట్ నుంచి కాంగ్రెస్ పార్టీకి రూ.77.3 కోట్లు (8.4 శాతం) మాత్రమే అందాయి. బిజెపి, కాంగ్రెస్‌తో పాటు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ), శివసేన, బీఆర్ఎస్, బీజేడీ, జేడీయూ, ఎల్జేపీ, డీఎంకే పార్టీలకు పీఈటీ తలా రూ.10 కోట్ల చొప్పున విరాళాలు అందించింది. ఈ నిధులన్నీ 15 టాటా గ్రూప్ కంపెనీల నుంచే వచ్చినట్లు ట్రస్ట్ వెల్లడించింది. టాటా సన్స్ (రూ.308 కోట్లు), టీసీఎస్ (రూ.217 కోట్లు), టాటా స్టీల్ (రూ.173 కోట్లు) ప్రధాన దాతలుగా ఉన్నాయి. మరోవైపు, కాంగ్రెస్ పార్టీకి 2024-25లో వివిధ ట్రస్టులు, సంస్థల ద్వారా మొత్తం రూ.517.37 కోట్లు విరాళాలుగా అందాయి. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి అత్యధికంగా రూ.216. 33 కోట్లు అందాయి. సుప్రీంకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎలక్టోరల్ బాండ్లను రద్దు చేసిన నేపథ్యంలో రాజకీయ పార్టీలకు నిధులు సమ కూర్చడంలో ఎలక్టోరల్ ట్రస్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

# సంక్షిప్తంగా..

## సౌదీ లాటరీలో కేరళ వ్యక్తికి రూ.61.37 కోట్లు




**దుబాయి, డిసెంబరు 4:** సౌదీ అరేబియాలో నివసిస్తున్న భారతీయుడిని అదృష్టం వరించింది. కేరళకు చెందిన పీవీ రాజన్, అబుదాబిలో నిర్వహించిన బిగ్ టికెట్ లక్కీ డ్రాలో 25 మిలియన్ దిర్హామ్‌లు (భారత కరెన్సీలో సుమారు రూ.61.37 కోట్లు) గెలుచుకున్నారు. 15 సంవత్సరాలుగా లాటరీ టికెట్లు కొనుగోలు చేస్తున్న ఆయనకు ఎట్టకేలకు ఈ భారీ జాక్‌పాట్ తగిలింది. వివరాల్లోకి వెళ్తే, పీవీ రాజన్ 282824 నంబర్‌తో లాటరీ టికెట్‌ను కొనుగోలు చేశారు. తాజాగా నిర్వహించిన సిరీస్ 281 డ్రాలో ఆయన టికెట్‌కే మొదటి బహుమతి లభించింది. లాటరీ నిర్వాహకులు ఫోన్ చేసి ఈ శుభవార్తను అందించగా రాజన్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తనకు చాలా సంతోషంగా ఉందని, ఈ ప్రైజ్ మనీని తాను ఒక్కడినే వుంచుకోనని, తన 15 మంది సహోద్యోగులతో సమానంగా పంచుకుంటానని ఆయన ఉదారంగా ప్రకటించారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదరింపు




**అహ్మదాబాద్, డిసెంబరు 4:** సౌదీ అరేబియా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో, దానిని అహ్మదాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. 180 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో కూడిన 6ఈ58 విమానం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానం గాల్లో ఉండగానే ఇండిగోకు ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. అహ్మదాబాద్ సమీప విమానాశ్రయం కావడంతో, ముందు జాగ్రత్త చర్యగా అధికారులు విమానాన్ని అక్కడికి మళ్లించారు. ల్యాండింగ్ అనంతరం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) సిబ్బంది, స్థానిక పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు.

## సుష్మాస్వరాజ్ భర్త కన్నుమూత!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 4:** మిజోరం మాజీ గవర్నర్, బిజెపి దివంగత నేత సుష్మా స్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ (73) కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమార్తె బన్సూరీ స్వరాజ్ వెల్లడించారు. 1952 జులై 12న హిమాచల్‌ప్రదేశ్‌లోని సోలన్‌లో జన్మించిన స్వరాజ్ కౌశల్ 37 ఏళ్ల వయసులోనే మిజోరం గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయన భార్య సుష్మాస్వరాజ్ ఢిల్లీ ముఖ్య మంత్రిగా, విదేశాంగమంత్రిగా సేవ లందించారు. 2019 ఆగస్టు 6న ఆమె మరణించారు.

## అమెరికాలో పాక్ ఉగ్రసానుభూతిపరుడి అరెస్ట్



**డెలావేర్;(యుఎస్),డిసెంబరు 4:** యూనివర్సిటీ ఆఫ్ డెలావేర్‌లో చదువుతున్న లుఖ్‌మాన్ ఖాన్‌ను గతనెల 24న అమెరికా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక పార్కులో పికప్ ట్రక్కులో అనుమానాస్పదంగా కనిపించడంతో అధికారులు వాహనాన్ని తనిఖీ చేశారు. ఆ సమయంలో వాహనంలో ఒక గ్లాక్ హ్యాండ్‌గన్, దానికి అమర్చిన 27 రౌండ్ల మ్యాగజైన్, సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌గా మార్చే కన్వర్షన్ కిట్, అదనంగా మరో మూడు లోడెడ్ మ్యాగజైన్లు, బుల్లెట్ ప్రూఫ్ ప్లేట్, చేతిరాతతో ఉన్న ఒక నోట్‌బుక్‌ను గుర్తించారు. అందులో ఆయుధాల వివరాలు, ఎలా ఉపయోగించాలి, ఎలా తప్పించుకోవాలి రాసి ఉన్నాయి.

## మళ్లీ విజృంభిస్తున్న మలేరియా

**జెనీవా, డిసెంబరు 4:** ప్రపంచదేశాల్లో మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. 2024లో దాదాపు 28.2 కోట్ల మంది మలేరియా బారిన పడగా, 6.10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. గురువారం విడుదల చేసిన ఈ నివేదిక, మలేరియా నిర్మూలన ప్రయత్నాలకు డ్రగ్ రెసిస్టెన్స్ (మందులకు లొంగని తత్వం) పెద్ద ముప్పుగా పరిణమించిందని హెచ్చరించింది. గతేడాదితో పోలిస్తే కేసుల సంఖ్య 90 లక్షలు పెరిగింది.

# ఐదు వేల మంది.. 40 నిమిషాల 'ఆత్మాహుతి' శిక్షణ!

## విస్తరిస్తున్న జైషే మహిళా బ్రిగేడ్

**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** ఎర్రకోట పేలుడు ఘటనలో జైషే మహిళా విభాగం కుట్రలు తెరపైకి వచ్చాయి. ఈ పేలుడు కుట్రలో కీలక భాగస్వామి అయిన డా. షాహీన్ షాహిద్ జైషే మహమ్మద్ మహిళా విభాగం 'జమాత్ ఉల్ మొమినాత్' సభ్యురాలని దర్యాప్తు వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బ్రిగేడ్‌కు సంబంధించి మరిన్ని కీలక విషయాలు బయటికొచ్చాయి. ఇప్పటివరకు ఈ విభాగంలో 5000 మందికిపైగా చేరినట్లు తెలిసింది. దీనిపై జైషే చీఫ్ మసూద్ అజార్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అక్టోబరు 8 నుంచి జైషే ప్రధాన కార్యాలయంలో ఈ బ్రిగేడ్ కోసం నియామకాలు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, కొట్లీ, ముజఫరాబాద్ ప్రాంతాల నుంచి మహిళలను నియమించుకున్నట్లు తెలిపాయి. వీరికి ప్రతిరోజూ 40 నిమిషాల పాటు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తున్నారట. ఐసిస్, హమాస్, ఎల్‌టిటిఇ తరహాలో మహిళలతో ఆత్మాహుతి దాడులకు సిద్ధమయ్యేలే వీరిని ప్రేరేపిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఒక్కో మహిళ నుంచి రూ. 500 చొప్పున విరాళాల కింద సేకరిస్తున్నట్లు సేకరిస్తున్నట్లు సమాచారం జైషేలో పురుష ఉగ్రవాదుల తరహాలోనే వీరికి కూడా కఠిన శిక్షణ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ బ్రిగేడ్‌లో చేరే వారికి రూల్స్ కూడా కఠినంగా ఉన్నాయట. భర్త లేదా కుటుంబసభ్యుడు మినహా తెలియని ఏ పురుషుడితోనూ మాట్లాడొద్దని వీరికి ఆంక్షలు పెట్టినట్లు సమాచారం.



ఈ మహిళా విభాగానికి మసూద్ సోదరి సాదియా అజార్ నాయకురాలు. ఇక, ఆన్‌లైన్ క్లాసులకు అఫీరా బిబి నేతృత్వం వహిస్తున్నట్లు సమాచారం.

5-12Pg6exHMNWJQE.qxd:5-12Pg6exHMNWJQE.qxd 1/1/02 5:54 AM Page 1






# ఉద్భవ్‌లో మెరిసిన గిరిజన చిన్నారులు

● క్విజ్, మిమిక్రీ, శ్లోకాలు, నృత్య, సంగీత పోటీలలో విద్యార్థుల ప్రతిభ ● శాస్త్రీయ సంగీతం, ఆశుకవిత్వం విభాగాలలో ఎపికి పసిడి ● దేశభక్తి గ్రూప్ సాంగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు రెండో స్థానం ● 22 పతకాలతో ఒడిశాకు తొలి స్థానం, 20 పతకాలతో తెలంగాణ రెండో స్థానం ● మొత్తం 11 పతకాలు సాధించి ఐదో స్థానంలో ఉన్న ఆతిథ్య ఆంధ్రప్రదేశ్

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి; గిరిజన విద్యార్థుల నైపుణ్యాల్ని వెలికితీయడమే ఉద్దేశంగా నిర్వహిస్తోన్న ఉద్భవ్2025 సాంస్కృతిక ఉత్సవాలలో విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. కేఎల్ యూనివర్సిటీ వద్ద చిన్నారులు ప్రదర్శించే కళలతో సందడి వాతావరణం నెలకొంది. తొలి రోజు నిర్వహించిన పోటీల ఫలితాలలో త్రిపుర, సిక్కిం, ఏపీ, ఒడిశా రాష్ట్రాల హవా సాగింది. రెండో రోజు నిర్వహించిన క్విజ్, మిమిక్రీ, శ్లోకాలు, నృత్య, సంగీత పోటీలలో విద్యార్థులు మెరిశారు. రెండో రోజు మొత్తం 22 విభాగాలలో ఈఎంఆర్ఎస్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉదయం 10 గం.ల నుంచి సాయంత్రం 4.30 గం.ల వరకు పోటీలు నిర్వహించారు. ఇప్పటికే పలు విభాగాలకు సంబంధించి పోటీల ఫలితాలు వెల్లడించారు. ప్రధాన వేదిక కృష్ణ జింక వద్ద జరుగుతున్న డ్రామా పోటీలను వీక్షకులు ఆసక్తిగా తిలకించారు. జాస్మిన్ హాల్ వద్ద జరుగుతున్న శాస్త్రీయ సంగీత, నృత్య పోటీల వద్ద పండగ వాతావరణం నెలకొంది. ప్రాంతీయ జానపద బృంద నృత్యం, దేశభక్తి బృందగానం, గిరిజన సంప్రదాయ నృత్యం, కథ చెప్పడం, సృజన రచన, చిత్రలేఖనం వంటి పోటీలలో చిన్నారులు ఆసక్తిగా పాల్గొన్నారు.

11 పతకాలతో ఐదవస్థానంలో ఆంధ్రప్రదేశ్

ఉద్భవ్2025 ఉత్సవాలలో తొలి రెండు రోజులు కలిపి మొత్తం 46 ఈవెంట్లలో ఇప్పటివరకు 29 ఈవెంట్లు పూర్తయ్యాయి. అత్యధికంగా 22 పతకాలు సాధించి ఒడిషా రాష్ట్రం తొలి స్థానంలో సాధించింది. తెలంగాణ రాష్ట్రం 20 పతకాలు సాధించి రెండో స్థానంలో నిలిచింది. 16 పతకాలతో సిక్కిం 16, 13 పతకాలతో ఉత్తరాఖండ్ రాష్ట్రాలు మూడు, నాలుగు స్థానాలు దక్కించుకున్నాయి. 11 పతకాలతో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్ తర్వాతి స్థానాలలో నిలిచాయి. అయితే, శాస్త్రీయ సంగీతం, ఆశుకవిత్వం విభాగాలలో ఆతిథ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పసిడి పతకం దక్కింది. దేశభక్తి గ్రూప్ సాంగ్ విభాగంలో రెండో స్థానంలో నిలిచింది. ఆశుకవిత్వం ఇంగ్లీష్ సీనియర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు మూడో స్థానం దక్కింది.

# 18 నుంచి రాష్ట్ర యువజనోత్సవాలు

## యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్.భరణి



విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: యువతలో నిక్షి ప్తమైన నైపుణ్యాలను వెలికితీయడమే యువజన మహోత్సవం "యువ - 2025" లక్ష్యమని యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్.భరణి తెలిపారు. రాష్ట్ర యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర యువజన మహోత్సవం యువ 2025 నిర్వహణపై గురువారం స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలోని శాప్ ప్రధాన కార్యాలయంలో యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్.భరణి పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఈ నెల 18, 19, 20 తేదీలలో వడ్డేశ్వరం కేఎల్ యూనివర్శిటీలో రాష్ట్ర స్థాయి యువజన మహోత్సవాలను "యూత్ ఫర్ స్వర్ణాంధ్ర" థీమ్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. అన్ని జిల్లాల నుండి దాదాపు 700 మంది యువత పోటీల్లో పాల్గొంటారని భావిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జానపద నృత్య బృందం, జానపద పాటల బృందం, పెయింటింగ్, ప్రకటన, కవితా రచన, కథా రచన, ఆవిష్కరణ (సైన్స్ మేళా ప్రదర్శన) ఏడు ఈవెంట్లలో పోటీలు నిర్వహించబడతాయన్నారు. అనంతరం యువజన మహోత్సవం యువ 2025 ఈవెంట్ కర్టెన్ రైజర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఏపీ యూత్ సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల సీఈవో యూ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి హస్తకళల ఉత్పత్తులు, అమ్మకాలు

## - దేశవ్యాప్తంగా తయారైన హస్తకళా ఉత్పత్తులు ఒకే వేదికపై ప్రదర్శన

సచివాలయం, డిసెంబరు 4 ప్రభాతవార్త: హస్తకళలను ప్రోత్సహించి కళాకారులను ఆదరించి వారికి ఆర్థిక తోడ్పాటును అందించాలని అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ట్రైనింగ్స్) మోకా సత్తిబాబు తెలిపారు. విజయవాడ ఆటోనగర్ బస్టాండ్ ఎదురుగా గల శ్రీసాయి బాబా కళ్యాణ మండపంలో ఎపిటో్కో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హస్తకళా ఉత్పత్తుల థీమాటిక్ ఎగ్జిబిషన్‌ను గురువారం అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ట్రైనింగ్స్) మోకా సత్తిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మోకా సత్తిబాబు మాట్లాడుతూ హస్తకళా ఉత్పత్తులను ఆదరించి ఆ కళాకారులకు ఆర్థిక చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా హస్తకళాకారులచే తయారైన ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకొచ్చి అమ్మకాలు నిర్వహించేలా నేటి నుండి 12వ తేది వరకు 10రోజుల పాటు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు వారి కళా నైపుణ్యంతో రూపొందించిన హస ్తకళా ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకొచ్చి సుమారు 50స్టాల్స్ ద్వారా ప్రదర్శన అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

డెవలప్‌మెంట్ కమిషనర్ హ్యాండీ క్రాఫ్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.అపర్ణ లక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ హ్యాండి క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కమీషన్ సహకారంతో నిర్వహించే థీమాటిక్ ఎగ్జిబిషన్‌లో కర్నాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, రాజస్థాన్, మహారాష్ట్ర, బిహార్, ఒరిసా , తెలంగాణ, పశ్చిమ బెంగాల్, గుజరాత్, పంజాబ్ తదితర రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో పేరుగాంచిన కొండపల్లి, ఏటికొప్పాక, హస్తకళా ఉత్పత్తులను ప్రదర ్శనలో ఏర్పాటు చేసి అమ్మకాలు నిర్వహిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎకౌంట్స్ ఎన్.ప్రియాంక, ఏపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.శేఖర్, ఏపిటో్కో సంస్థ ప్రతినిధులు డి.సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.



# మోపిదేవి శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామికి వెండి మండపం బహూకరణ

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా మోపిదేవిలోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆరీ ఆర్ గ్రూపు చైర్మన్ రావి వీరరాఘవ చౌదరి, సౌభాగ్యలక్ష్మి దంపతులు రూ.కోటికి పైగా విలువైన వెండి మండపాన్ని బహూకరించారు. రూ.1,01,53,742 విలువైన ఈ వెండి మండపానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి సమక్షంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ దాసరి శ్రీరామవర ప్రసాదరావుకు అందచేశారు. ఈ వెండి మండపాన్ని స్వామివారి గర్భాలయంలో ఉంచారు. దేవస్థానానికి రూ.కోటికి పైగా విలువ చేసే బహక్త్రణ రావడం ఇదే మొదటిసారి అని డిప్యూటీ కమీషనర్ చెప్పారు. రావి వీరరాఘవ చౌదరి దంపతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ హయాంలో మైనార్టీలకు ద్రోహం నేడు న్యాయం: సయ్యద్ రఫీ

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: జగన్ హయాంలో మైనార్టీలకు ద్రోహం... నేడు చంద్రబాబు హయంలో న్యాయం జరుగుతున్నదని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ వ్యాఖ్యానించారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల పాలనలో మైనార్టీలకు గతంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమం అమలవుతుంది. 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో కేవలం మైనార్టీల సంక్షేమం కోసమే ప్రభుత్వం రూ.5,434 కోట్లు కేటాయించి మైనార్టీల పక్షపాతి అని రుజువు చేసుకుంద న్నారు. జగన్ హయాంలో మైనార్టీ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బటన్ నొక్కడంలో ఇది కూడా ఒక పార్ట్ అన్నాడు. కానీ అమలు చేయలేదని విమర్శలు గుప్పించారు. మైనార్టీలకు సంక్షేమం అభివృద్ధి కేవలం చంద్రబాబు వల్లే సాధ్యమని పేర్కొన్నారు.



అయితవరంలో డీడీవో కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

# పటిష్ట వ్యవస్థలతోనే అభివృద్ధి పరుగులు

## ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: వ్యవస్థలు ఎంత బలంగా ఉంటే అభివృద్ధి అంత బాగా పరుగులు తీస్తుందని.. డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి (డీడీవో) కార్యాలయాల ద్వారా మరింత ప్రగతికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ ్మశ, ప్రభుత్వవిప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డీడీవో కార్యాలయాలను వర్చువల్ పద్ధతిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్తూరు నుంచి గురువారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా నందిగామ మండలం, ఐతవరంలో గురువారం జరిగిన డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావుతో పాటు కలెక్టర్ లక్ష్మీ ్మశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నందిగామ డివిజన్ డీడీవో జి.జ్యోతికి శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయాల ప్రారంభంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని.. ఈ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి క్షేమం, సంక్షేమానికి కృషిచేయాలని ఆకాంక్షి స్తున్నట్లు శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము, పంచాయతీరాజ్ ఎస్ఈ బాపిరెడ్డి, డీఈ రమేష్, డ్వామా ఏపీడీ లక్ష్మీ ్మకుమారి, ఎంపీడీవోలు తదితరులు

# ఎయిడ్స్ నియంత్రణలో ఎపి టాప్

● న్యాకో నివేదికలో వెల్లడి ● 33కు 25ఇండికేటర్లలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రతిభ ● అధికారులు, ఉద్యోగులకు మంత్రి సత్యకుమార్ అభినందనలు



సచివాలయం, డిసెంబరు 4 ప్రభాతవార్త: హెచ్ఐవి నియంత్రణ, బాధితులకు వైద్యసేవలు అందించడంలో ఏపి ప్రభుత్వం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశంలోనే తొలిసారి ప్రథమ ర్యాంకు సాధించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరుతో పోలిస్తే రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ న్యాకో నిర్దేశించిన ఇండికేటర్లలో అద్భుతమైన పనితీరు కనబరిచి, మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని ప్రకటించారు. ఇండికేటర్లకు కేటాయించిన 138కి 105మార్కులను ఏపి సాధించిందని చెప్పారు. న్యాకో విడుదల చేసిన అర్థ సంవత్సర వార్షిక నివేదికలో పేర్కొన్న ర్యాంకింగ్ జాబితాలో ఆంధ్రప్రదేశ్ పేరు ముందుందని వెల్లడించారు. ఇదే ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు పనితీరు ప్రాతిపదికన న్యాకో విడుదల చేసిన త్రైమాసిక నివేదికలో ఏపి రెండోస్థానంలో ఉందని పేర్కొన్నారు. దీన్ని అదిగమిస్తూ తొలి స్థానంలో నిలిచేలా పనితీరు కనబరిచిన ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారులు, ఉద్యోగులను మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో అభినందించారు. ఇదేవిధంగా భవిష్యత్తులోనూ వ్యవహరించాలని కోరారు.

### ర్యాంకుల్లో దూకుడు

హెచ్ఐవి కేసుల నియంత్రణ,బాధితులకు వైద్యసేవలు అందించేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తీసుకుంటున్న చర్యలు అనుసరించి న్యాకో ర్యాంకింగ్‌లను ప్రకటించింది. ఏప్రిల్ 2024 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కనబరిచిన పనితీరు ప్రాతిపదికన ఏపికి 17వ స్థానం లభించింది. ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు వార్షిక నివేదిక అనుసరించి ఏపికి 12వ ర్యాంకు లభించింది. ఈ ఏడాదిలో ఏప్రిల్ నుంచి జూన్ మధ్య తీసుకున్న చర్యలను గుర్తించి న్యాకో రెండో ర్యాంకు నిచ్చింది. అర్థ వార్షిక నివేదిక ప్రకారం ఏపి తొలి స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజక్టు డైరెక్టర్ నీలకంఠరెడ్డి వెల్లడించారు.

### హైరిస్క్‌లో ఉన్నవారిని గుర్తించడం, అవగాహన కల్పించడంలో ...

న్యాకో మొత్తం 33ఇండికేటర్ల ద్వారా ఎయిడ్స్ నియంత్రణ సంస్థల పనితీరును న్యాకో గుర్తిసు ్తంది. ఈ క్రమంలో ముఖ్యంగా 25ఇండికేటర్లలో ఏపి శాక్స్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది.హైరిస్క్ (ట్రక్కు డ్రైవర్లు, సెక్స్ వర్కర్లు,) గ్రూపులో ఉన్న వారిని గుర్తించి, నమోదు చేయించడం సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కేసుల నమోదు గరి ్భణీలకు హెచ్ఐవి, సిఫిలిస్ నిర్ధారణ పరీక్షలు, చికిత్స తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి నియంత్రణలో ప్రగతిని సాధించింది.

### పాజిటివిటి, మరణాల నియంత్రణలోనూ..

హెచ్ఐవి పాజిటివిటి కేసులు 2015లో ఉన్న 2.34శాతం ఉండగా 2025 అక్టోబర్ నాటికి 0.58శాతంకు తగ్గాయి. 2010తో పోల్చితే మరణాలు (88.72శాతం) తగ్గించడంలో గర్భిణీనుల నుంచి శిశువులకు హెచ్ఐవి సోకకుండా చేయడంలోనూ ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది.



# అరటి రైతులను ఆదుకోండి

## - పార్లమెంట్‌లో అనంత ఎంపి అంబిక లక్ష్మినారాయణ

అనంతపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లాలో అరటి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభాన్ని లోక్‌సభలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ ప్రస్తావించారు. రాయలసీమలో 40 వేల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్న అరటికి ఈ సీజన్‌లో ధరలు భారీగా పడిపోవడంతో, కోత ఖర్చులకూ డబ్బు రాక రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవాణా సాయం ప్రకటించడం ద్వారా రైతులకు కొంత ఉపశమనం లభించినప్పటికీ, రీఫర్ కంటైనర్లపై రైల్వే విధిస్తున్న అధిక ఛార్జీలు, ఖాళీ కంటైనర్ల ఎంపి హాలేజి రుసుములు రైతుల లాభాలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయని ఎంపీ తెలిపారు. అనంతపురంలో ఉత్పత్తి అయ్యే నాణ్యమైన అరటి జాతీయ మార్కెట్లకు చేరే మార్గంలో ఇదే ప్రధాన అడ్డంకిగా మారిందని, ఢిల్లీ, ముంబై వంటి నగరాలకు ప్రత్యేక కార్గో రైళ్లు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సీజన్‌లో రైతులు పొందిన నష్టాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతోపాటు, రీఫర్ రవాణా రుసుములను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ అంబికా లక్ష్మినారాయణ కోరారు.



# నాన్ స్టాప్ 200 కిలోమీటర్ల బ్లైండ్ మల్టీ టాస్క్ రోడ్డు స్కేటింగ్ మారథాన్

తిరుపతి క్రీడ, డిసెంబరు 4 ప్రభాతవార్త: ప్రపంచ రికార్డు కొరకు అంధుడైన 11ఏళ్ల మురారీ హర్షవర్ధన్ నాన్ స్టాప్ 200 కిలోమీటర్ల బ్లైండ్ మల్టీ టాస్క్ రోడ్డు స్కేటింగ్ మార్తాన్ చేయనున్నాడు. హర్షవర్ధన్‌కు చిత్తూరు, తిరుపతి జిల్లాల క్రీడా ప్రాధికార సంస్థలు సహాయ సహకారాలు అందించాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆదేశించారు. అలాగే హర్షవర్ధన్ ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమం కర్ణాటక- ఆంధ్ర సరిహద్దుల వద్ద నంగిలి చెక్‌పోస్ట్ నుండి పలమనేరు, చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి మీదుగా పుత్తూరుకు చేరుకోనున్నారు. ఈ కార్యక్రమం ముగింపు కార్యక్రమం తిరుపతిలో శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డిసెంబర్ 9 మంగళవారం రికార్డ్ పత్రాన్ని బహుకరిస్తారు. ఈ కార్యక్రమం ఆసాంతం రికార్డ్ చేసేందుకు వజ్ర వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ల ప్రతినిధులు సంయుక్తంగా పాల్గొననున్నారు. ముఖ్య కోచ్ జి. ప్రతాప్, శాప్ కోచ్ వి.జి. ప్రేమ్‌నాథ్, టాలెంట్ స్కేటింగ్ అకాడమీ ప్రతినిధులు పర్యవేక్షించనున్నారు.



డివిజినల్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# పంచాయతీరాజ్‌లో విప్లవాత్మక అభివృద్ధి

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, డిసెంబరు 4 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్‌శాఖలో ఎన్నో విప్లవాత్మక అభివృద్ధిని ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ సారథ్యంలో సాగుతుందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీకాళహస్తి పంచాయతీరాజ్ డివిజినలనఅధికారి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఇది ఒక గేమ్ చేంజర్ అని పేర్కొన్నారు. పరిపాలనలో గ్రామీణ పాలన ఎంతో కీలమైనదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ ఏడాది భారీ వర్షాలతో గ్రామాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. దిత్వా తుపానుతో గతంలో ఎన్నడూ లేని విధంగా వర్షాలతో గ్రామీణ రోడ్లు పూర్తిగా ఛిద్రమయ్యాయని ప్రత్యేక నిధులు కేటాయించాలని పంచాయతీరాజ్‌శాఖ మంత్రిని టెలికాన్ఫరెన్సులో కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారి సుమిత్ర, వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షుడు రంగినేని చెంచయ్యనాయుడు, జడ్‌పిటిసి వెంకటసుబ్బారెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ అలెక్స్ అరెస్టు

## మహిళపై పలుమార్లు నిందితుడు అత్యాచారం



చిత్తూరు(గుడిపాల), డిసెంబరు 4 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా గుడి పాల మండల పోలీసులు తమిళ నాడులో పేరు మోసిన రౌడీషీటర్ అలెక్స్(30)ను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తమిళనాడులో అలెక్స్ రౌడీ షీటర్‌గా పేరుగాంచాడు. ఇతనిపై తమిళనాడు పోలీసులు 50కి పైగా కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో గుడిపాల మండలంలో ఓ యువతిని పలుమార్లు అత్యాచా రం చేయడంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు అలెక్స్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ రామ్మోహన్ వెల్లడించిన వివరాల మేరకు గుడిపాల మండలం అనుపు ఎస్టీ కాలనీలో నివాసం వుంటున్న ఓ వ్యక్తికి తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాకు చెందిన అలెక్స్ ఏడాది క్రితం మద్యం షాపు వద్ద పరిచయం అయ్యాడు. అలెక్స్‌ను ఆ వ్యక్తి తనతో పాటు అనుపు ఎస్టీ కాలనీలో వున్న తమ ఇంటికి తీసుకెళ్ళి కుటుంబ సభ్యులను పరిచయం చేశాడు. అప్పటి నుండి అలెక్స్ ఆ వ్యక్తి కుటుంబసభ్యులతో పరిచయం పెంచుకుని కుటుంబంలోని ఓ యువతిని భయపెట్టి లొంగదీసుకు న్నాడు. ఆ యువతిపై అలెక్స్ పలుమార్లు అత్యా చారం చేస్తున్నప్పటికీ ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను సైతం బెదిరించడంతో వారు నోరు తెరిచేవారు కాదు. పలుమార్లు ఇంట్లోని వ్యక్తులను అలెక్స్ బెదిరించి కొట్టడంతో ఒక్కో సారి అలెక్స్ ఇంటికి వచ్చాడంటే ఇంట్లో ఆ యువతిని మాత్రం వదలి కుటుంబసభ్యులు సమీపం లో వున్న అడవికి వెళ్ళిపోయే వారు. ఈ క్రమంలో పలుమార్లు అలెక్స్ చేతిలో అత్యాచారంకు గురైన యువతి తెగించి గుడిపాల పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ అలెక్స్‌ను అదుపులోకి తీసుకుని అతనిపై అత్యాచారయత్నం కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అలెక్స్‌పై తమిళనాడు, కర్నాటక రాష్ట్రల్లో 50కి పైగా కేసులు వున్నట్లు సమాచారం. ఇతని ఆర్థిక లావాదేవిలు నెలకు కోట్ల రూపాయలకు పైబడి వుండటంతో ఇతనిని బెయిలుపై విడిపించడానికి పెద్ద సంఖ్యలో లాయర్లు సిద్ధమైనట్లు సమాచారం. ఈ క్రమంలో గుడిపాల పోలీసులు అలెక్స్‌ను అరెస్టు చేశారని సమాచారం తెలియడంతో తమిళనాడు రాష్ట్రానికి చెందిన సిఐడి పోలీసులు, ఇంటెలిజెన్స్ పోలీసులు గుడిపాల వచ్చి అతనిని తమకు అప్పటించాలని ట్రాన్సిట్ వారెంట్ ఇచ్చినట్లు సమాచారం.



# కలికిరి రైల్వేస్టేషన్‌లో రైలు ఢీకొని ఇద్దరు మృతి

కలికిరి, డిసెంబరు 4 ప్రభాతవార్త: కలికిరి మండల కేంద్రంలో ఉన్న రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన కలికిరిలో కలవరం లేపింది. కలికిరి పీఎస్ సమీపంలో ఉన్న లింగయ్య కుమారుడు వీరభద్రయ్య గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మతిస్తిమితం లేకుండా తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో తన కుటుంబ సభ్యులకు భారం కాకూడదని ఆలోచించడం దాంతో పాటు మద్యానికి బానిసయ్యాడు. అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం ఇరికిపెంటకు చెందిన మునికుమార్ కలికిరి అమర్‌నాథ్‌రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్నాడు. మునికుమార్ మద్యానికి బానసై కుటుంబంలో తన భార్య శ్రీదేవితో తరచూ ఘర్షణ పడేవాడు. వీరభద్రయ్య, మునికుమార్‌లు ఇద్దరూ మద్యం సేవించడంతో పాటు స్నేహంగా ఉంటూ బుధవారం రాత్రి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ మద్యం సేవించడంతో రైల్వే స్టేషన్ అధికారులు మందలించడంతో అక్కడి నుంచి కొంత దూరం వచ్చి రైల్వే ట్రాక్‌పై కూర్చొని మద్యం సేవిస్తున్నారు. అదే సమయంలో నాగర్‌కోయల్ నుంచి ముంబై వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు వారిని రైలు ఢీకొంది. దీంతో ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ సమాచారం పైలెట్ రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడు వీరభద్రయ్యకు భార్య భాగ్యలక్ష్మి, ఇంజినీరింగ్ చదివే కుమాడు, కుమార్తె ఉన్నారు. మృతుడు మునికుమార్‌కు ఏడాది బాబు ఉన్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు రైల్వే జీఆర్‌పీ ఎస్సై బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబాన్ని పోషించే భర్తలు చనిపోవడంతో వీరభద్రయ్య, మునికుమార్‌ల కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయి. తమను ఆదుకునే దిక్కెవరని మునికుమార్ భార్య శ్రీదేవి కన్నీరుమున్నీరయ్యారు. అది చూసిన పలువురు కంటతడి పెట్టారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చలేకపోయారు.

5-12P□g7exHMNWJQE.qxd:5-12P□g7exHMNWJQE.qxd 1/1/02 6:22 AM Page 1



# జగన్‌దంతా అబద్ధాల ప్రచారం

### - వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: రైతులను, ప్రజలను ఎప్పటికప్పుడు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే వైఎస్ జగన్ మరోసారి అబద్ధాలతో ప్రచారం చేయడం దారుణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. గత ఐదేళ్ల పాటు జగన్ నడిపిన తుగ్లక్ పరిపాలనే వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడానికి ప్రధాన కారణమని, ఇప్పుడు ఆ వైఫల్యాలను దాచిపెట్టేందుకు అబద్ధాల అంబాసిడర్ లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, పంట కొనుగోళ్ల వేగం, తక్షణ సహాయ చర్యలపై స్పష్టమైన సమాచారాన్ని ఉన్నట్టుండి వక్రీకరించి ప్రజలో గందర గోళం సృష్టించడం జగన్‌కు అలవాటైపోయిందని మంత్రి పేర్కొన్నారు. రైతుల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పారదర్శకంగా, శాస్త్రీయంగా ఉంటుందని, గత ప్రభుత్వం మాదిరిగా రాతపూర్వక హామీలను కూడా నిలబెట్టుకోకుండా మోసం చేయడం ఈ ప్రభుత్వ లక్ష్యం కాదని స్పష్టం చేశారు. జగన్ చేస్తున్న ఈ బాధ్యతారహిత ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. వైసీపీ హయాంలో రైతు, ప్రజల బ్రతుకులు నాశనం చెయ్యబట్టే కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.




### ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు పాల్పడితే

# కఠిన చర్యలు తీసుకుంటాం

### - ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవారనప్రతినిధి: ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షి ంచేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్షీ ్మశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం జరిగిన జిల్లాస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ (డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ) సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్షీ ్మశ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్షీ ్మశ మాట్లాడుతూ... వేధింపుల కేసుల విచారణను త్వరితగతిన పూర్తిచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని సూచించారు. ఈ చట్టం అమలుకు జిల్లా యంత్రాంగంతో కలసి సమన్వయంతో పనిచేయాలని అనధికార సభ్యులకు సూచించారు. ఏమైనా లోపాలు గుర్తిస్తే వెంటనే తెలియజేయాలన్నారు. బాధితులకు భరోసా అందిం చడంతోపాటు ఎఫ్ఐఆర్ నమోదయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో 32 కేసులలో బాధితులకు ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. డిసిపి సరిత, డిఆర్ఓ ఎం.లక్షీ ్మ నరసింహం, ఆర్డిఓ కె. చైతన్య, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రమాదేవి, ఏసీపీలు పావన్ కుమార్, దుర్గారావు, డీఎం హెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీపీవో డీఎంఫ్ విజయ కుమారి, ఎంపీడీవోలు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి. కీర్తి, డివిఎంసి అనధికార సభ్యులు బి.రాజు, పి.ఆనంద కీర్తి, డాక్టర్ కె.ముత్యాలరాణి, వై.వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్ ఎఫెక్ట్



# రాపూరులో కుండపోత

### - పొంగి ప్రవహిస్తున్న చెరువులు - దెబ్బతిన్న నారుమళ్ళు, పంటలు

రాపూరు, (నెల్లూరు), డిసెంబరు 4 ప్రభాతవార్త: దిత్వా తుపాన్ ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వార్షలతో రాపూరు మండలంలోని పలు గ్రామాలలో వాగులు పోంగి ప్రవహిస్తున్నాయి. రాపూరులోని చెరువులన్ని పూర్తిగా నిండిపోయాయి. ఈదల చెరువు చెరువు కలుజు పెద్ద ఎత్తున వస్తుండటంతో రాపూరు. పెంచలకోన పాత రోడ్డుపై నీరు పోంగి ప్రవహిస్తుంది. వర్షం ప్రభావంతో గోనుపల్లిలో రోడ్డు కోట్టుకుపోయింది. పంగిలి గ్రామా రహదారి సైతం వర్షానికి కోట్టుకోని పోయింది. దీంతో పాటు పలు గ్రామాలలో వర్షపు నీరు ప్రమదకర స్ధాయిలో వాగులు ప్రవహిస్తున్నాయి. రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్‌రెడ్డి గ్రామాలలో వర్షపు పరిస్ధితి తెలుసుకుంటూ ఎక్కడికక్కడ అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. తహసీల్దార్ లక్ష్మీనరసింహం, ఎస్ఐ యం. వెంకట రాజేష్‌లు వరద ప్రవాహం ఎక్కువగా వున్న ప్రదేశాలను సందర్శిస్తూ వర్షపు నీటిలోకి ఎవ్వరూ ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.



# కొత్త మెడికల్ కాలేజీల్లో పిజి సీట్ల వార్షిక ఫీజులు నిర్ధారణ

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 4 ప్రభాతవార్త: రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ వైద్యకళాశాలల్లో పిజి సీట్లకు వార్షిక ఫీజులు నిర్ధారించారు. అధికారులతో చర్చించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదనల మేరకు వార్షిక ఫీజులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయిన 5 ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 50 పీజీసీట్లను కేటాయిస్తూ ఎన్‌యంసి నిర్ణయం తీసుకుంది. మొత్తం సీట్లలో 50శాతం ఆలిండియా కోటాలో సీట్లు భర్తీచేయనుండగా, 50శాతం సీట్లు రాష్ట్రకోటాకు దక్కుతాయి. గత ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వీటిలో 50శాతం కన్వీనర్ కోటాలోనూ, 35శాతం మేనేజ్‌మెంట్ కోటాలోనూ, 15శాతం ఎన్‌ఆర్ఐ కోటాలోనూ భర్తీ చేయనున్నారు. పోస్టుగ్రాడ్యుయేషన్ వార్షికఫీజు ప్రభుత్వ కోటా సీట్లకు రూ.30 వేలు, సెల్ఫ్‌ఫైనాన్సింగ్ సీట్లకు రూ.9లక్షలు, ఎన్‌ఆర్ఐ కోటా సీట్లకు రూ.29 లక్షలుగా నిర్ణయించారు. అదే ప్రయివేటు కళాశాలల్లో కన్వీనర్ కోటా రూ.4,96,800లు, మేనేజ్‌మెంట్ కోటా రూ.9,93,600లు, ఎన్‌ఆర్ఐ కోటా రూ.57.50 లక్షలుగా నిర్ణయించారు.

## ధాన్యం కొనుగోలులో

- ఫిర్యాదులందితే తక్షణమే స్పందించి పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో సిఎస్

# రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు

విజయవాడ(గన్నవరం), డిసెంబరు 4 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతుందని ధాన్యం కొనుగోలులో రైతులకు ఏవిధమైన ఇబ్బందులు తలెతకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. అమరావతిలోని సచివాలయం నుండి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోలు గణాంకాలను జిల్లాల వారీగా అడిగి తెలుసుకుని పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు సరిపడినన్ని గోనెసంచులు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రవ్యాప ్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతుల నుండి ఫిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే అధికారులు స్పందించి వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. రబీ సీజన్ ప్రారంభం కానున్నందున అన్ని రకాల



రసాయనిక ఎరువుల కొరత రాకుండా ముందుస్తుగానే ఎరువులు నిల్వ చేసుకుని రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎరువుల డిమాండ్ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువుల లభ్యతపై జిల్లాల వారీగా సమీక్షించారు. దిత్వా తుఫాన్ వల్ల కలిగిన నష్టాలను నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ వల్ల దెబ్బతిన్న రహదారులకు మరమత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు నియంత్రణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టిసారించాలని వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరవ్‌గౌర్ కలెక్టర్లకు సూచించారు. స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై స్టాండర్డ్ గైడ్‌లైన్స్ జారీ చేసినట్లు చెప్పారు. టెస్టింగ్‌కిట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సిఐఐ సమ్మిట్‌లో ఎంఓయులు కుదుర్చుకున్న కంపెనీల ఏర్పాటుపై కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పరిశ్రమలశాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ సమావేశంలో వర్చువల్‌గా పాల్గొని కలెక్టర్లకు సూచించారు. వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి వీర పాండ్యన్ మాట్లాడుతూ అల్లూరి మన్యం జిల్లాలో మలేరియా వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్క్రబ్‌టైఫస్ వ్యాధి నియంత్రణకు వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పరిక్షలు చేయాలని, ప్రతి శనివారం డ్రైడే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఅండ్‌పిఆర్ సంచాలకులు కెఎస్.విశ్వనాధన్, ఆర్టీజిఎస్ సిఈఓ ప్రఖర్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతులతో శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి అలంకరణ



శ్రీశివరామకృష్ణ క్షేత్రంలో పూజాదికాలు జరుపుతున్న దృశ్యం

# కనులపండువగా కలశజ్యోతి ఉత్సవం

- అరుణవర్ణ కాంతులతో శోభిల్లిన బెజవాడ
- నగరవీధుల్లో విహారిస్తూ భక్తులను అనుగ్రహించిన శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 4 ప్రభాతవార్త: శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వరసా ్వమి వార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. గురువారం సాయంత్రం బెజవాడ నగరం అరుణవర్ణ కాంతితో శోభిల్లింది. గత 44 వసంతాలుగా నిర్వహిస్తున్న కలశజ్యోతి ఉత్సవం ముందుగా శ్రీ శృంగేరీ పీఠ పరిపాలి శివరామకృష్ణ క్షేత్రంలో శ్రీ స్వామి అమ్మవార్లను ప్రత్యేక ఆసనంపై వేంచేపు చేసి పూజాదికాలు నిర్వహించారు. ఇఓ వికె శీనానాయక్, చైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు, వైదిక కమిటీ, ఆలయాధికారులు పాల్గొన్నారు. అనంతరం ప్రారంభమైన కలశజ్యోతి ఉత్సవంలో ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. శివరామకృష్ణ క్షేత్రం నుండి ప్రారంభమైన ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున భక్తజనాలు పాల్గొని కలశ జ్యోతులను తలపై పెట్టుకుని శ్రీ స్వామి అమ్మవార్లతో పాటు నగర వీధుల గుండా ప్రదర్శనగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు చేరుకున్నారు. నగరవీధులు అపర కైలాసాన్ని తలపిస్తూ శ్రీస్వామి అమ్మవార్లకు జేజేలు కొడుతూ పలు భక్తిరస ప్రదర్శనలు సాగించారు. డప్పు, ఢమరుక, ఢక్క, డోలు, సన్నాయి తదితర వేదవిహిత నాదాలతో పాటు పలు దేవతా మూర్తుల అవతారాలు, మరియు భూత, ప్రేత, పిశాచ, టక్కు, టమార, గోకర్ణ, గజకర్ణ తదితర విశిష్ట వేషధారణలతో అలరిస్తూ దుర్గమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు.

### వేడుకగా గిరి ప్రదక్షణ

గురువారం పౌర్ణమి పర్వదినాన ఉదయం 5.55లకు ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద నుండి బయల్దేరి శ్రీ స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ జరిగింది. భక్తులు పలు విచిత్ర వేషధారణలు, నృత్యాలు, గీతాలు, భజనలతో శ్రీ స్వామి అమ్మవార్లను అనుసరిస్తూ గిరి ప్రదక్షణలో పాల్గొని కుమ్మరి పాలెం, విద్యాధరపురం, నాలుగు స్థంబాల సెంటర్, సితార, పాలఫ్యాక్టరి, కెబిఎన్ కాలేజ్, బ్రాహ్మణ వీధి, కనకదుర్గానగర్ మీదుగా శ్రీ దుర్గమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ శీనా నాయక్, పాలక మండలి, వేదపండితులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ

- రీ సర్వేలో భూమి తగ్గింపు... సర్వేయర్ నిరక్ష్యంపై ఫిర్యాదు
- డి పట్టా భూమి ఆక్రమణ.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి
- ట్రేడింగ్ పేరుతో ఏలూరు యువకుడికి భారీ మోసం
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం చెవిటికల్ల గ్రామానికి చెందిన రంగమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.210లో య.0.85 సెంట్ల భూమి కలదు. దీనికి 2001 లో పట్టాదారు పుస్తకాలు మంజూరు చేశారు. అయితే తమ గ్రామంలో రీసర్వే జరిగిన తర్వాత య.0.85 సెంట్లకు బదులు య.0.55 సెంట్లు మాత్రమే చూపిస్తుంది. రీ సర్వేలో జరిగిన పోరపాటు సరిచేయమని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేస్తే సర్వేయర్ వచ్చి భూమి కొలకుండనే కొలచినట్లు లెటరు ఇచ్చారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజులకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం.1159లో సుమారు య.9.00 ప్రభుత్వ బంజరు భూమిని తుప్పలుకొట్టి సాగులోకి తీసుకువచ్చి, అందులో జీడిమొక్కలు పెంచి వాటి ఫలసాయమును అనుభవిస్తున్నాం. అప్పటి తడికలపూడి విఆర్‌వో జి.గంగాధరరావు (లేట్) తమ సాగులో వున్న సర్వే నెం.1159, య.9.00 భూమిలో తూర్పువైపున ఒక మాజీ సైనికోద్యోగికి సర్వే నెం.11596తో య.3.02ట్లు పట్టా మంజూరు చేశారు. తమ తండ్రి అది తెలుసుకుని విఆర్‌వోని అడుగగా ఆయన నా ఇష్టం అంటూ చాలా దురుసుగా మాట్లాడినాడు. ఆ విధంగా ఆయనను తమ తండ్రి అడిగినారనే కక్షతో సైనికోద్యోగికి ఇవ్వగా మిగిలిన య.6.00 లలో పడమర వైపు తమ తండ్రి పేరున కేవలం య.2.20 సెంట్లకు పట్టా ఇచ్చారు. మధ్యన మిగిలివున్న భూమికి తమకు డిపట్టా ఇవ్వకుండా తమ పట్ల కక్షపూరితంగా వ్యవహరించాడు. అయినప్పటికీ సదరు య.6.00 భూమి తమ కుటుంబ స్వాధీనానుభవములోనే వుండెడిది. సదరు విఆర్‌వో. ప్రవర్తన కారణంగా తమ తండ్రి మానసిక ఒత్తిడి లోనయి పక్షవాతంతో మూడు సంవత్సరాలు బాధపడి మరణించారు. సదరు సైనికోద్యోగి తనకు ఇచ్చిన యల్.డి.పట్టా భూమిని బొట్ల గంగాధరరావు అనే వ్యక్తికి విక్రయించాడు. ఈ గంగధరరావు తమ సాగులోని మరికొంత భూమిని ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నాడు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ఏలూరుకు చెందిన సజ్జా సురేష్ బాబు తనకు అక్టోబర్ 6న అఫెక్స్ ట్రేడింగ్ సెంటర్ అనే సంస్థ నుండి ట్రేడింగ్ ఆఫర్ రావడంతో అకౌంట్ ఓపెన్ చేసి ట్రేడింగ్ ప్రారంభించాను. అక్టోబర్ 10 వరకు రోజూ 10 శాతం లాభం వచ్చింది. దీంతో నమ్మకం పెంచుకున్న సంస్థ ప్రతినిధులు ఐపీవోలో షేర్లు ఇచ్చినట్లు చెప్పి రూబికాన్ షేర్ల పేరుతో రూ. 26 లక్షలు, ఆపై మిడ్వెస్ట్ షేర్ల పేరుతో రూ. 18 లక్షలు వసూలు చేశారు. మొత్తం డబ్బును బ్యాంకు ద్వారా చెల్లించాను. అక్టోబర్ 26న షేర్లు అమ్మి డబ్బు ట్రాన్స్ఫర్ కోరగా రూ.5 లక్షలు సర్వీస్ ఛార్జ్ పేరుతో మళ్లీ డబ్బు అడిగారు. ఈ డిమాండ్‌ను తిరస్కరించిన తరుణంలో సంస్థ నిరాకరించడంతో ఇది మోసపూరిత కంపెనీ అని గ్రహించిన అక్టోబర్ 31న 1930 నేషనల్ సైబర్ సెక్యూరిటీకి ఫిర్యాదు చేశాను. తమ దగ్గర ఆధారాలు తీసుకోని కేసు నమోదు చేశారు. నెల రోజుల దాటిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం భీమవరం గ్రామానికి చెందిన త్రీవేణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ తల్లిదండ్రులు సర్వే నెం. 799/1} 20 సెంట్ల భూమి వ్రాసి ఇచ్చారు. దానిలో 10 సెంట్లు మాత్రమే ఆన్ లైన్ చేశారు. మిగతా 10 సెంట్లు ఆన్ లైన్ చేయాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. కావునా తమయందు దయవుంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

చిత్తూరు జిల్లా నగరి మండలం కాకివేడుకి చెందిన దావీదు రాజా తమ గ్రామంలో సర్వే నెం.120/1లో య. 0.28 సెంట్ల స్థలం ఉంది. ఈ భూభాగంలో 2 సెంట్లు చర్చి నిర్మాణానికి కేటాయించగా మిగిలిన 0.26 సెంట్లు ఖాళీగా ఉంది. అయితే తహసీల్దార్ 0.21 సెంట్లకు మాత్రమే పట్టా ఇస్తున్నారు. మిగతా 0.5 సెంట్లకు పట్టా ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. కావునా తమయందు దయవుంచి తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# 2026లో అధికారిక సెలవులు ఇవే!

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో కొత్త ఏడాది 2026లో అధికారిక సెలవుల జాబితాను ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. నెగోషియబుల్ ఇన్ స్ట్రుమెంట్స్ చట్టం ప్రకారం మొత్తం ఏడాదిలో 21 సెలవుల్ని ఖరారు చేసింది. ఇవి కాక రెండు సెలవులు శని, ఆదివారాల్లో వచ్చాయి. వీటిని కూడా జాబితాలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ లిస్ట్ విడుదల చేసింది. కొత్త ఏడాదిలో జనవరి 15న మకర సంక్రాంతితో సెలవులు మొదలుకాబోతున్నాయి. జనవరి 26 రిపబ్లిక్ డే, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి, మార్చి 3న హోలీ, మార్చి 19న ఉగాది, మార్చి 20న రంజాన్, మార్చి 27న శ్రీరామనవమి, ఏప్రిల్ 1న వార్షిక క్లోజింగ్ డే సెలవులు ఇచ్చారు. ఏప్రిల్ 3న గుడ్ ఫ్రైడే, 14న అంబేద్కర్ పుట్టినరోజు, మే 1న మేడే, మే 27న బక్రీద్, జూన్ 25న మొహర్రం సెలవులు ఇచ్చారు. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం, ఆగస్టు 25న మిలాద్ ఉన్ నబీ, సెప్టెంబర్ 4న కృష్ణాష్టమి, 14న వినాయక చవితి, అక్టోబర్ 2న గాంధీ జయంతి, అక్టోబర్ 20న విజయ దశమి (దసరా), నవంబర్ 8న దీపావళి, డిసెంబర్ 25న క్రిస్మస్ సెలవులు ఇచ్చారు. దీంతో సాధారణ సెలవులు ముగుస్తాయి. వీటిలో ఫిబ్రవరి 15న మహాశివరాత్రి, నవంబర్ 8న దీపావళి ఆదివారాలు రావడంతో ప్రత్యేక సెలవులేమీ ఉండవు. వీటితో పాటు ఆప్షనల్ హాలిడేస్ అదనంగా ఉంటాయి.



### గ్రామపంచాయతీలకు రావలసిన రిజిస్ట్రేషన్

# స్టాంప్ డ్యూటీ విడుదల చేయండి

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామపంచాయతీలకు రావలసిన రు.1000 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం కమీషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో కమిషనర్ అంబేద్కర్‌ను కలిసి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీలలో నిధులు లేక గ్రామపంచాయతీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని కమిషనర్ అంబేద్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రభుత్వానికి రిలీజ్ చేయాలని లేఖ పంపామని త్వరలో నిధులు రిలీజ్ అవుతాయని పంచాయతీరాజ్ శాఖ ప్రతినిధులకు తెలిపారు.

# విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై నివేదికివ్వండి: రాయపాటి శైలజ

విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీ సత్యసాయి జిల్లాలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ స్పందించారు. బాలిక ఆత్మహత్యకు ప్రేరేపిత అంశాలపై సత్యసాయి జిల్లా ఎస్పీకి ఫోన్‌చేసి వివరాలు ఆరా తీశారు. పోలీసులు కేసు నమోదు చేయడంలో అలసత్వం లేదని ఎస్పీ వివరణ ఇవ్వగా, బాధిత మైనర్ విద్యార్థిని ఫిర్యాదిచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు పోలీసు సమగ్ర దర్యాప్తు నివేదికను అందజేయాలని రాయపాటి శైలజ కోరారు. అలాగే బాలిక మృతిపై తల్లిదండ్రుల అనుమానాల్ని నివృత్తి చేయాలని ఎస్పీని ఆదేశించారు. మైనర్లను వేధించే కీచకుల భరతం పట్టడానికి వెనుకాడబోమని రాయపాటి శైలజ హెచ్చరించారు.



### ఆర్టీసి బస్సులో బంగారపు వస్తువులు చోరీ

# నిందితురాలు అరెస్ట్

జగ్గయ్యపేట, డిసెంబరు 4, ప్రభాతవార్త: ఏపిఎస్ ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తూ దాదాపు రూ.7 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, వెండి పట్టీలు చోరీచేసిన మహిళను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట సర్కిల్ పోలీసు సిబ్బంది అరెస్ట్‌చేశారు. చోరీ సంఘటన వివరాలను సిఐ వెంకటేశ్వర్లు, చిల్లకల్లు ఎస్ఐ సూర్యశ్రీనివాస్ వెల్లడించారు. ఈనెల 2వ తేదీన విజయవాడ నుండి కంచికచర్ల వైపు ప్రయాణిస్తున్న ఆర్టీసి బస్సులో శొంఠి అమలేశ్వరి అనే ఫిర్యాదికి చెందిన బంగారు ఆభరణాలు, వెండి పట్టీలు గల హ్యాండ్ బ్యాగ్‌ను కంచికచర్ల మండలం ఎస్ అమరవరం గ్రామానికి చెందిన పాలపర్తి విశాలాక్షి (22) చాకచక్యంగా చోరీచేసి కంచికచర్లలో బస్సు దిగినట్లు సిసి కెమేరాల్లో రికార్డు చేసిన దృశ్యాల ఆధారంగా నేరపరిశోధన చేశారు. రెండు రోజుల వ్యవధిలోనే నేరాన్ని ఛేదించారు. జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు, చిల్లకల్లు ఎస్ఐ టి సూర్యశ్రీనివాస్, ఎస్‌ఎన్‌ఎస్ మణికంఠ, సిబ్బంది చేసిన పరిశోధనపట్ల నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు, రూరల్ డిసిపి బి లక్ష్మీనారాయణల పర్యవేక్షణలో నందిగామ డివిజన్ ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహించినట్లు సిఐ వెంకటేశ్వర్లు వివరించారు. కాగా తక్కువ సమయంలో కేసు గుట్టును కనిపెట్టి బంగారం, వెండిని స్వాధీనపర్చుకున్న సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

### దండకారణ్య స్పెషల్ జోన్‌కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ



విజయవాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి :హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్ అని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ మేరకు దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో విస్తృతం ట్రెండ్ అవుతుంది. "హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్ చికిత్స కోసం విజయవాడకు వెళ్లారు. ఏపీకి చెందిన కలప వ్యాపారులతో కలిసి వెళితే పట్టుకున్నారు. కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లే వాళ్లు దొరికిపోయారు. వారం రోజులపాటు చిత్రహింసలకు గురి చేసి పోలీసులు చంపేశారు. ఈ ఎన్‌కౌంటర్‌పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి" అని ఆ లేఖలో మావోయిస్టు పార్టీ పేర్కొంది.

05-12pg10.qxd OK:05-12pg10.qxd 1/1/02 6:04 AM Page 1





## పట్టుబిగించిన న్యూజిలాండ్

### వెస్టిండిస్‌పై 481 రన్స్ ఆధిక్యం

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ 3వ రోజు 481 పరుగుల ఆధిక్యాన్ని పెంచుకుంది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ పట్టుబిగించింది. టామ్ లాథమ్ (145), రచిన్ రవీంద్ర (176) భారీ శతకాలతో కదంతొక్కడంతో మూడో రోజు గురువారం ఆట ముగిసే సమయానికి 481 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు స్కోర్ 4 వికెట్లు కోల్పోయి 417గా ఉంది. విల్ యంగ్ (21), బ్రేస్‌వెల్ (6) క్రీజులో ఉన్నారు. విండీస్ బౌలర్లలో రోచ్, షీల్డ్స్‌కు తలో 2 వికెట్లు దక్కాయి. అంతకు ముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 167 పరుగులకే ఆలౌట్ అయింది. చంద్రపాల్ (52), హోప్ (56) మాత్రమే అర్ధ సెంచరీలతో రాణించారు. జేకబ్ డఫీ 5 వికెట్లు తీసి వెస్టిండీస్‌ను కుప్పకూల్చాడు. హెన్రీ 3, ఫౌల్క్స్ 2 వికెట్లు తీశారు. దీనికి ముందు న్యూజిలాండ్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే (231) ఆలౌట్ అయింది. కేన్ విలియమ్సన్ (52), బ్రేస్‌వెల్ (47) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో న్యూజిలాండ్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. విండీస్ బౌలర్లు తలా చెయి వేసి న్యూజిలాండ్‌ను తక్కువ స్కోరుకు పరిమితం చేశారు.



## రూట్ వీరోచిత సెంచరీ

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఆస్ట్రేలియా గడ్డపై తన టెస్టు సెంచరీ నిరీక్షణకు తెరదించాడు. గత 12 ఏళ్ల ప్రయత్నాన్ని ఎట్టకేలకు నెరవేర్చుకున్నాడు. యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా గురువారం ఆసిస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో రూట్ సెంచరీతో చెలరేగాడు. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన రూట్ జట్టు బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. ఓపెనర్ జాక్ క్రాలీతో కలిసి స్కోర్ బోర్డును పరుగులెట్టించాడు. ఈ క్రమంలో రూట్ 181 బంతుల్లో తన 40వ టెస్టు సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా ఇది అతడికి 59వ అంతర్జాతీయ సెంచరీ. యాషెస్ రెండో టెస్టు తొలి రోజు ఆటలో కంగారుల జట్టుపై ఇంగ్లండ్ పై చేయి సాధించింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 329 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో రూట్‌తో పాటు, ఆర్చర్ (32 నాటౌట్) ఉన్నాడు. వీరిద్దరూ పదో వికెట్‌కు 61 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. మిచెల్ స్టార్క్ నిప్పులు చెలరేగడంతో ఇంగ్లండ్ తొలి రోజే ఆలౌట్ అయినట్లు కన్పించింది. కానీ రూట్, ఆర్చర్ ఆఖరి వికెట్ కోల్పోకుండా పోరాడారు. ఆసిస్ బౌలర్లలో స్టార్క్ మరోసారి 6 వికెట్లు పడగొట్టగా, నసీర్, బోలాండ్ తలా ఒక వికెట్ సాధించారు.

### మహిళల వరల్డ్ కప్‌లో..

## భారత్ ఓటమి

### 1-3 తేడాతో జర్మనీ విజయం

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల ప్రపంచ కప్ 2025 లో భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. శాంటియాగోలో మహిళల ప్రపంచ కప్ క్యాంపెయిన్‌లో భారత హాకీ జట్టు తమ రెండో మ్యాచ్‌లో జర్మనీతో 1-3 తేడాతో ఓటమి పాలైంది. భారత్ తరఫున హీనా బానో (58వ నిముషం) ఏకైక గోల్ చేసింది. జర్మనీ తరఫున లీనా ఫ్రెరిచ్స్ (5), అన్నీకా స్కోన్‌హాఫ్ (52), మార్టినా రీసెనెగర్ (59) స్కోర్‌షీట్‌లో నిలిచారు. ఈ పోటీలో జర్మనీ తొలి గోల్స్‌లో భారత్‌ను వెనుకకు నెట్టి 5 వ నిమిషంలోనే పెనాల్టీ స్ట్రోక్‌ను అందుకుంది. లీనా ఫ్రెరిచ్స్ (5) జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించింది. ప్రారంభంలో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ రెండవ క్వార్టర్‌లో సమం చేసే దిశగా భారత్ యత్నించింది. మరో పెనాల్టీ స్ట్రోక్‌తో, రెండవ అర్ధభాగం ముగిసే సమయానికి జర్మనీ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. తీవ్రమైన మూడు క్వార్టర్ల తర్వాత, ఆట వేగం కొద్దిగా తగ్గింది, చివరి క్వార్టర్‌లోకి అడుగుపెట్టే సమయానికి భారత్ 1 గోల్ చేసినా వెనుకబడి ఉంది. స్కోర్‌లను సమం చేసే గోల్ కోసం భారత ఆటగాళ్లు ప్రయత్నించి మరో పెనాల్టీ కార్నర్ నుండి దగ్గరగా వచ్చారు. కానీ గోల్ చేయలేకపోయారు. చివరికి అన్నీకా స్కోన్‌హాఫ్ (52) ట్యాప్‌ఇన్ చేయడంతో జర్మనీ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. సమయం ముగియడంతో, పెనాల్టీ కార్నర్ నుండి సకాలంలో గోల్‌ను గోల్‌గా మార్చిన హినా బానో (58) సహాయంతో భారత్ స్పందించింది. అయితే, మార్టినా రీసెనెగర్ (59) జర్మనీ తరపున మూడో గోల్ చేయడంతో, ఈ పోటీలో జర్మనీకి మూడు పాయింట్లు లభించి విజయం సాధించింది.





### ఇండియన్ టూర్ స్క్వాష్‌లో..

## సెమీస్‌కు భారత్

**న్యూఢిల్లీ:** ఇండియన్ టూర్ 4 స్క్వాష్‌లో నలుగురు భారతీయులు సెమీస్ చేరుకున్నారు. హెచ్‌సిఎల్ స్క్వాష్ ఇండియన్ టూర్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఐదు గేమ్‌ల థ్రిల్లర్‌లో మాజీ ప్రపంచ 10వ ర్యాంకర్ జోష్నా చిన్నప్ప ఈజిప్టు రెండవ సీడ్ నార్డిన్ గరాస్‌ను ఓడించింది. దీంతో నలుగురు భారతీయులు చివరి నాలుగు దశకు చేరుకున్నారు. ప్రస్తుత పురుషుల, మహిళల ఛాంపియన్లు వేలవన్ సెంథిల్‌కుమార్, అగ్రశ్రేణి అనాహత్ సింగ్ వరుస గేమ్‌ల విజయాలు నమోదు చేసి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. పురుషుల రెండవ సీడ్ వీర్ చోత్రాని నిష్క్రమించాడు. ప్రపంచ 46వ ర్యాంకర్ సెంథిల్‌కుమార్ శ్రీలంకకు చెందిన రవిందు లక్షి ని 11-7, 11-8, 11-7 తేడాతో ఓడించగా, ప్రపంచ 29వ ర్యాంక్‌లో ఉన్న ఢిల్లీ టీనేజర్ అనహత్, భారత టాప్ సీడ్ జట్టుకు మొదటి రౌండ్ బైలు లభించడంతో ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో తమరా హోల్జ్‌బౌరోవా (చెక్ రిపబ్లిక్)ను 11-7, 11-7, 11-7 తేడాతో ఓడించింది. మహిళల మాజీ ప్రపంచ 10వ ర్యాంక్ క్రీడాకారిణి జోష్నా చిన్నప్ప, మహిళల ఆరో సీడ్ తన్వి ఖన్నా, పురుషుల రెండో సీడ్ వీర్ చోత్రాని కూడా చివరిఎనిమిది స్థానాల్లోకి ప్రవేశించిన ఇతర భారతీయులుగా ఉన్నారు.

ఆట

## ఇద్దరి వల్లే భారత్‌కు ఓటమి

### చెత్త ఫీల్డింగ్.. లోయరార్డర్ బ్యాటింగ్ విఫలం

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెండో వన్డేలో టీమిండియా ఓటమిని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. 358 పరుగుల భారీ స్కోర్ చేసిన తర్వాత కూడా ఓడిపోవడం ఏంటని మండిపడుతున్నారు. విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమై శతకాలతో చెలరేగినా, తొలి వన్డే కంటే 9 పరుగులు అదనంగా చేసినా విజయం దక్కకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్యూ ఫ్యాక్టర్‌తో పాటు లోయరార్డర్ బ్యాటింగ్ వైఫల్యం, చెత్త ఫీల్డింగ్, టాస్ ఓడిపోవడం టీమిండియా ఓటమికి ప్రధాన కారణాలని బిసిసిఐ విశ్లేషించింది. ఇందుకు స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లపై విమర్శలు కురుస్తున్నాయి. చివర్లో ఈ ఇద్దరూ దూకుడుగా ఆడి పరుగులు చేయకపోవడం వల్లే టీమిండియా ఓడిపోయింది. జడేజా, సుందర్ దూకు దుగా ఆడి ఉంటే భారత్ 380, 400 పరుగుల లక్ష ్యం నమోదు చేసేదని అప్పుడు భారత విజయవకాశాలు మెరుగయ్యేవి.. అలాగే పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా లేకపోవడం టీమిండియాకు నష్టం చేసింది. 39 ఓవర్లు పూర్తయ్యేసరికి భారత్ 3 వికెట్లకు 284 పరుగులతో బలమైన స్థితిలో నిలిచింది. భారత బ్యాటింగ్ జోరును చూసి ఈజీగా 400 పరుగులు చేస్తుందని అంతా అనుకున్నారు. అయితే చివరి 11 ఓవర్లలో భారత్ కేవలం 74 పరుగులు మాత్రమే చేసింది. ఫినిషర్ పాత్ర పోషించాల్సి న జడేజా 27 బంతుల్లో 24 పరుగులే చేశాడు. వాషింగ్టన్ సుందర్ 8 బంతుల్లో 1 పరుగే చేసి వెనుదిరిగాడు. రాహుల్ ఒక్కడే 43 బంతుల్లో 66 పరుగులు చేశాడు. జడేజా కూడా అతనికి సహకారం అందించి ఉంటే భారత్ 20, 30 పరుగులు అదనంగా చేసి ఉండేది. లోయార్డర్ వైఫల్యం ఓటమికి కారణమైంది. లోయరార్డర్‌లో ఆడింది జడేజా, సుందర్‌లు మాత్రమే. ఈ మ్యాచ్‌లో విపరీతమైన మంచు ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయడం చాలా కష్టంగా మారింది. దీంతో అంపైర్లు బంతిని మార్చారు. ఇక టాస్ కీలక పాత్ర పోషించింది. కోహ్లీ, రుతురాజ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. మంచి టెంపో అందించారు. అయినా టాస్ ఓడటం, ఫీల్డింగ్‌లో కూడా తప్పిదాలు చేయడం, కొన్ని పరుగులును ఆపలేకపోవడం కూడా మరికొన్ని కారణాలుగా ఉన్నాయి.



## యుఎఇ నుంచి భారత్‌కు భారీ జమలు!

**అబూదాబి, డిసెంబరు 4:** డాలరుతో రూపాయి చెలామణి గణనీయంగా పతనం కావడంతో గల్ఫ్‌దేశాల్లోని భారతీయులు స్వస్థలాలకు నగదు జమలు ఒక్కసారిగా పెంచేసారు. మారకంలో రూపాయిలు ఎక్కువ స్తుండటంతో ప్రముఖ గల్ఫ్ దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచే ఎక్కువ జమలు అందుతున్నాయి. భారత రూపాయి విలువలు భారీగా పతనం కావడంతో, అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపే డబ్బు (రెమిటెన్స్‌లు) ఏకంగా మూడింతలు పెరిగినట్లు గల్ఫ్‌పత్రిక ఒకటి వెల్లడించింది. ప్రస్తుతం ఒక యుఎఇ దిర్హమ్‌కు 24.5 భారత రూపాయల మారకం విలువ లభిస్తుండటంతో, ఇదే సరైన సమయమని భావించి ఎన్నారైలు పెద్ద మొత్తంలో డబ్బు పంపుతున్నారు. యుఎఇ కరెన్సీ అయిన దిర్హమ్‌ను రూపాయితో మార్చుకున్నప్పుడు గతంలో కంటే ఎక్కువ మొత్తం చేతికి వస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని అక్కడి భారతీయులు చెబుతున్నారు. షార్జాలో నివసించే ఆరిఫ్ ఖాన్ అనే వ్యక్తి మాట్లాడుతూ, ప్రతినెలా 1,200 నుంచి 1,500 దిర్హమ్‌లు పంపేవాడినని, కానీ రూపాయి పతనం కారణంగా ఈసారి 4,500 దిర్హమ్‌లు పంపినట్లు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయివిలువ రికార్డు కనిష్ఠా నికి పడిపోయింది. విదేశీ పెట్టుబడులు వెనక్కివెళ్లడం, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితివంటి కారణాలతో రూపాయి బలహీనపడుతోంది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో రూపాయి విలువ 28 పైసలు క్షీణించి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి చేరింది. ఈ పతనం మరికొంత కాలం కొనసాగవచ్చని, రూపాయి విలువ 91 మార్కునుకూడా తాకే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



## కొనసాగుతూనే ఉన్న రూపాయి పతనం!

**ముంబయి, డిసెంబరు 4:** అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ పతనం కొనసాగుతూనేఉంది. ముందురోజు చరిత్రలో తొలిసారిగా 90 మార్కును దాటిన రూపాయి, ఇవాళ్టి ట్రేడింగ్‌లో మరో 22 పైసలు నష్టపోయి మరింత బలహీనపడింది. గత ముగింపు 90.19తో పోలిస్తే, గురువారం ఉదయం 90.41 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. విదేశీ సంస్థాగత పెట్టుబడ ిదారులు (ఎఫ్ఐఐలు) భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి వరుసగా పెట్టు బడులను ఉపసంహరించుకోవడం, భారత్‌అమె రికా వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడం వంటి కారణాలు రూపాయిపై తీవ్ర ఒత్తిడికి కారణమవుతున్నాయని మార్కెట్ నిపుణులు అంచనావేసారు. బుధవారం ఒక్కరోజే ఎఫ్ఐఐలు రూ. 3,692 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇదే సమయంలో దేశీయ సంస్థాగత పెట్టుబడి దారులు (డీఐఐలు) రూ. 4,730 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. రూపాయి విలువ ఇంతలా పడిపోతున్నప్పటికీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇప్పటివరకు పెద్దగా జోక్యం చేసుకోకపోవడం కూడా పతనానికి ఒక కారణంగా కనిపిస్తోంది. రాబోయే ద్రవ్యపరపతి విధాన సమీక్షలో ఆర్‌బీఐ ఈ విషయంపై దృష్టి సారించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. స్వల్ప కాలంలో ప్రతికూలతలు ఉన్నప్పటికీ, దేశంలో బలమైన ఆర్థిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం, కంపెనీల ఆదాయాలు మెరుగుపడటం వంటి సానుకూల అంశాలు మధ్యకాలంలో మార్కెట్‌కు మద్దతుగా నిలుస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## నష్టాలనుంచి లాభాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

### ఐటిషేర్ల కొనుగోళ్ల మద్దతు..



**ముంబయి, డిసెంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు నాలుగు రోజుల వరుస నష్టాలనుంచి రికవరీ అయ్యాయి. గురువారం జరిగిన ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి. ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు, అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి బలపడటం మార్కెట్లకు కలిసొచ్చింది. శుక్రవారం వెలువడనున్న ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయం నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో లాభాలు పరిమితంగానే ఉన్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 158.5 పాయింట్లు లాభపడి 85,265.32 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 47.75 పాయింట్లు పెరిగి 26,033 వద్ద ముగిసింది. సెక్టార్ల వారీగా చూస్తే నిఫ్టీ ఐటీ సూచీ అత్యధికంగా 1.4 శాతం లాభ పడింది. రియల్టీ, ఎఫ్ఎంసీజీ, ఆటో, ఫార్మా రంగాలు కూడా రాణిం చాయి. మరోవైపు, నిఫ్టీ మీడియా సూచీ 1.45శాతం నష్టపోయింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. బ్రాడర్ మార్కెట్లలో మాత్రం బలహీనత కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 స్వల్పంగా నష్టపోగా, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.24 శాతం క్షీణించింది. సెన్సెక్స్ షేర్లలో టిసిఎస్, భారత్ ఎలక్ట్రానిక్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్ ప్రధానంగా లాభపడగా రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్ నష్టపోయాయి. ఇక ఫారెక్స్ మార్కెట్లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 28 పైసలు బలపడి 89.91 వద్ద ట్రేడ్ అయింది. ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై కొత్త ఆశలతో ఐటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించిందని విశ్లేషకులు తెలిపారు.



## సిబ్బంది కొరతతో 170కిపైగా ఇండిగో సర్వీసులు రద్దు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** దేశంలోని అతిపెద్ద బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగోకు సిబ్బందికొరత కారణంగా సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గురువారం కూడా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో పెద్ద సంఖ్యలో విమానాలను రద్దు చేయడంతో వేలాది మంది ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో ఇండిగో కార్యకలాపాలు స్తంభించాయి. గురువారం ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరాల్సి న 30కి పైగా విమానాలు, హైదరాబాద్‌లో సుమారు 33 విమానాలు రద్దయ్యాయి. నేడు దేశవ్యాప్తంగా 170కిపైగా ఇండిగో విమానాలు రద్దయినట్లు తెలుస్తోంది. అవ కాశం ఉంది. ముందురోజు కూడా నాలుగు ప్రధాన నగరాల్లో కలిపి దాదాపు 200 సర్వీసులను నిలిపివేశారు. విమానాల రద్దుపై స్పందించిన ఇండిగో సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగిందని అంగీకరిస్తూ, ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఊహించని కార్యాచరణసవాళ్లు, సాంకేతికలోపాలు, శీతాకాలం షెడ్యూల్ మార్పులు, సిబ్బంది రోస్టరింగ్‌కు సంబంధించిన కొత్త నిబంధనలు కారణాలు తమ కార్యకలాపాలపై ప్రభావం చూపాయని తెలిపింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు రాబోయే 48 గంటల పాటు షెడ్యూళ్లలో సర్దుబాట్లు చేస్తున్నామని, త్వరలోనే సేవలను సాధారణ స్థితికి తీసుకొస్తామని పేర్కొంది. విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) రంగంలోకి దిగింది. విమానాల రద్దుకు గల కారణాలపై పూర్తి నివేదిక సమర్పించాలని, ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించాలని ఇండిగోను ఆదేశించింది. నవంబర్ నెలలో ఏకంగా 1,232 విమానాలను ఇండిగో రద్దు చేసినట్లు డీజీసీఏ తెలిపింది. వీటిలో 755 విమానాలు సిబ్బంది కొరత, ఎఫ్‌డిటిఎల్ నిబంధనల వల్లే రద్దయ్యాయని పేర్కొంది. 84.1 శాతంగా ఉన్న ఇండిగో ఆన్ టైమ్ పనితీరు నవంబరుకు 67.7 శాతానికి పడిపోయింది.



## 341% రిటర్నులు తెచ్చిన గోల్డ్‌బాండ్స్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** పసిడిబాండ్లలో పెట్టుబడులు పెట్టినవారికి ఇటీవలి కాలంలో పెరుగుతున్న పసిడిధరలు కనకవర్షం కురిపిస్తోంది. 8 ఏళ్లక్రితం పసిడిబాండ్లు కొన్నవారికి రికార్డుస్థాయి లాభాలు అందించాయి. రిడింప్షన్‌కు వచ్చిన అన్నిబాండ్లదీ అదే తీరులోఉంది. 2017 డిసెంబరు 4న జారీచేసిన 2017-18 సిరీస్-10కు సంబంధించిన తుది రిడింప్షన్ ధరను ఆర్బీఐ ప్రకటించింది. అప్పట్లో పెట్టుబడి పెట్టినవారికి 341శాతం రిటర్నులు వచ్చాయి. ఈ సిరీస్ బాండ్లు 2017 నవంబరు 27,28 తేదీల్లో కొనుగోలుకుతెచ్చారు. డిసెంబరు 4తేదీని సెటిల్‌మెంట్‌తేదీగావెల్లడించారు అప్పట్లో గ్రాము బంగారంధర రూ.2961గా నిర్ణయించారు. ఎనిమిదేళ్ల కాలపరిమితి పూర్తికావడంతో తాజాగా మెచూరిటీకి వచ్చిన ఈ బాండ్లు భారీ రిటర్నులు తెచ్చాయి.999స్వచ్ఛత కలిగిన గ్రాము బంగారం రూ.12,820గా నిర్ణయించింది. కొనుగోలు ధరను మినహాయిస్తే ఒక్కో గ్రాముపై రూ.9901 రిటర్నులువచ్చాయి. అప్పట్లో రూ.1లక్ష పెట్టుబడిపెడితే వారికి ఇపుడు రూ.4.41 లక్షలు అవుతున్నది. భౌతికంగా బంగారం కొనుగోళ్లను తగ్గించే లక్ష్యంతో 2015 నవంబరులో కేంద్రం ఈ గోల్డ్‌బాండ్‌స్కీం తెచ్చింది. కాలపరిమితి 8 ఏళ్లు.గ్రాముధర నిర్ణయించేందుకు రిడెంప్షన్ ముందు వారం చివరిమూడు రోజులు ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ సగటుధరను పరిగణనలోనికి తీసుకుంటారు.

## అత్యంత సురక్షిత బ్యాంకుల్లో ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ!

### జాబితాను ప్రకటించిన రిజర్వుబ్యాంకు



**ముంబయి, డిసెంబరు 4:** ప్రస్తుతం ఆర్థికసంవత్సరంలో అత్యంత సురక్షితంగా పనితీరుకనబరిచిన బ్యాంకుల జాబితాను ప్రకటించింది. మరోసారి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ ఈ జాబితాలో చోటుసాధించాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన బ్యాంకులుగా దీనిని ఆర్బీఐ ధ్రువీకరించింది. అంటే వీటినే అత్యంత సురక్షితమైన బ్యాంకులుగా గుర్తించింది. దేశ ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవని ఎలాంటి వైఫల్యాలు సంభవించినా,సమస్య తలెత్తినా అప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థపైనా తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపించగలదు. ఈ బ్యాంకుల స్థిరత్వం నిర్ధరించేందుకు, ఆర్థిక పరంగా అన్ని ఆటంకాల్ని తట్టుకునేందుకు రెగ్యులేటరీ నిబంధనలు కూడా వీటిల్లో కాస్త కఠినంగానే ఉంటాయి. 2014లో తొలిసారిగా ఆర్బీఐ ఈ డీసిబ్ ఫ్రేమ్‌వర్క్ ప్రవేశపెట్టింది. 2015 నుంచి దేశంలోని కీలక సంస్థల్ని గుర్తిస్తూ వస్తోంది. బ్యాంకుల నుంచి సేకరించిన డేటా ఆధారంగా దీనిని ఆర్బీఐ రూపొందిస్తుంటుంది. మొదటిసారిగా ఇందులో ఎస్బీఐనే అదే సంవత్సరం చేరింది. తర్వాత 2016లో ఐసిఐసిఐ బ్యాంక్ చేరింది. 2017లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఈ లిస్టులో చేరింది.

ఇవి అధిక స్థాయి మూలధనాన్ని కలిగి ఉండాలి. ఇంకా ప్రత్యేకంగా అదనపు కామన్ ఈక్విటీ టైర్ 1 (సిఇటి1) మూలధనం నష్టాల్ని సమర్థంగా నిర్వహించేందుకు, రిస్క్‌ను తట్టుకునేందుకు ఉండాలి. అంటే సురక్షిత బ్యాంకులుగా ఉండాలంటే ఎలాంటి ఆర్థిక పర ఇబ్బందులు లేకుండా తగినంత మూలధనం కలిగి ఉండాలి. ఈ సిఇటి 1 ను బట్టే ఆర్థిక ఒత్తిళ్లను తటుకోగలిగి సురక్షితమైనవా కావా అనేది తెలుస్తుంది. ఆర్బీఐ డేటా ప్రకారం ఎస్బీఐ 0.80 శాతంతో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 0.40 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.20 శాతంతో ఉంది. ఇక ఈ బ్యాంకులే అత్యంత సురక్షితమైనవిగా నమ్మొచ్చు. దాని ప్రకారమే ఆ బ్యాంకుల్లో డబ్బు దాచొచ్చా వద్దా అనేది నిర్ణయించుకోవాలి. ఈ బ్యాంకులకే దేశవ్యాప్తంగా ఎక్కువగా కస్టమర్లు ఉంటారని చెప్పొచ్చు. కొన్ని బ్యాంకులు దివాలా తీస్తుంటాయి. అప్పుడు డబ్బు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.





# కరుణించమ్మ కనకమహాలక్ష్మమ్మ

## రెండవ గురువారం కావడంతో అమ్మవారి దర్శనం కోసం బారులు తీరిన జనం

విశాఖపట్నం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మార్గశిర మాసం రెండవ గురువారం కనకమాలక్ష్మి అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. వేకువజాము నుండి అమ్మవారికి పాల అభిషేకాలు చేసిన భక్తులు పసుపు 10వ పేజీలో

# విశాఖ ఎయిర్ పోర్టులో మంత్రి లోకేష్‌కి ఘన స్వాగతం





10లో

# దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట




## వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. -కార్పొరేట్ సంస్థల (సీఎస్సార్) నిధులతో ఉచితంగా బ్యాటరీ వాహనాలు - నర్సీపట్నంలో దివ్యాంగుల సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి

నర్సీపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించేలా, వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. బుధవారం నర్సీపట్నంలో దివ్యాంగులతో జరిగిన సమావేశంలో ఆయన 10వ పేజీలో

# వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో మరో పీపీపీ ప్రాజెక్ట్‌కు ఆమోదం

## వైజాగ్ ఎక్స్పీరియన్స్, వర్చువల్ రియాలిటీ అరేనా, 3-స్టార్ హొటల్





విశాఖపట్నం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

గత నెల 29న జరిగిన అథారిటీ సమావేశంలో రుషికొండలో సంస్థకు చెందిన 2.82 ఎకరాల స్థలంలో సుమారు రూ 90 కోట్లు అంచనా వ్యయంతో 3 సంవత్సరాల పూర్తి గడువుతో పి పి పి పద్ధతిలో నిర్మించ తలపెట్టిన "వైజాగ్ ఎక్స్పీరియన్స్ వర్చువల్ రియాలిటీ అరేనా , 3-స్టార్ హొటల్" ప్రాజెక్ట్‌కు ఆమోదించడం జరిగిందని వీఎమ్ఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌లో ప్రధానంగా ఎక్స్పీరియన్స్ వీఆర్ అరేనా ఇందులో 360డి ఇమ్మర్సివ్ థియేటర్, మిక్స్డ్ రియాలిటీ ఎస్కేప్ రూమ్, థీమాటిక్ షోలు, వర్చువల్ టైమ్-ట్రావెల్ అనుభవాలు, వీఆర్ గేమింగ్ జోన్, అక్వేరియం మొదలైనవి అదేవిధంగా డ్రైవ్-ఇన్ ఫుడ్ జోన్ విభాగం ఇందులో యాప్-ఎనేబుల్డ్ డైనింగ్, కేఫ్‌లు, ఫుడ్ కోర్ట్ ఫైన్-డైనింగ్ 3-స్టార్ బౌటిక్ హొటల్ నిర్మాణం 10వ పేజీలో

# సిరుల తల్లి 'కనకమ్మ' ఖాజానాకు తూట్లు!

## -'సేవ'కొచ్చిన మహిళలతో ప్రసాదం తయారీ పనులు.. -ఆ మహిళలను తానే ఏర్పాటు చేసినట్లు కాంట్రాక్టర్ లెక్కలు -అమ్మవారి సొమ్ము దారాదత్తమవుతున్నా.. పట్టించుకోని దేవస్థానం యంత్రాంగం -కొన్నేళ్ళగా ప్రసాదాల తయారీకి ఒకే ఒక్కడు.. -అవినీతి ఉద్యోగుల చేతివాటంతో ప్రతి ఏటా జరిగే మాసోత్సవాల్లో ఇదే తంతు








(ప్రభాతవార్త-విశాఖపట్నం)

సిరుల కురిపించే 'కనకమ్మ' ఖాజానాకు కొందరు తూట్లు పొడిచేస్తున్నారు. అమ్మవారి సొమ్ములను పరులకు నైవేద్యంగా మార్చేస్తున్నారు. కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై సిబ్బంది చేతివాటం చూపిస్తున్నారు. ఏమి జరుగుతుందనే అంశంపై నిఘా కెమేరాలో చిక్కినా.. దేవస్థానంలో కొందరు సిబ్బంది తమకేమీ పట్టనట్లు.. అవినీతి ముసుగులో చేతివాటం ప్రదర్శిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా ప్రతిఏటా 'కనకమ్మ' సొమ్ముకు తూట్లు పొడిస్తున్నా.. సిబ్బంది మాత్రం ముడుపుల మత్తులో మౌనం వహిస్తుండడం విశేషం. ఉత్తరాంధ్ర జిల్లాల కల్పవల్లిగా పేరొందిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల్లో సందర్భంగా 40 రోజులు పాటు ప్రసాదాల తయారీ చేసే నిమిత్తం వంట మనుషులు ఏర్పాటు, ప్యాకింగ్ చేసేందుకు.., ఆ ప్రసాద ప్యాకెట్లను కౌంటర్లకు మోసేందుకు లేబర్‌ను సప్లై చేసేందుకు ప్రతి ఏటా కూడా 'దేవస్థానం' టెండర్‌ను పిలిస్తోంది. ఆ టెండర్ ప్రతి ఏటా కూడా ఒక్క కాంట్రాక్టరే చేజిక్కించుకోవడం జరుగుతుంది కూడా. ఒక్కోసారి ఆ టెండర్ వేరా కాంట్రాక్టర్‌కు వచ్చినా.. అక్కడున్న అవినీతి సిబ్బంది.. ఆ కాంట్రాక్టర్ ఆ పని చేయకుండా.. బెదిరింపులకు గురిచేస్తుండడం ఇక్కడ పరిపాటే. దీంతో.. ఆ కాంట్రాక్టర్ బెంబేలెత్తిపోయి.. అక్కడ పాతుకుపోయిన ఒకే ఒక్కడైన కాంట్రాక్టర్‌కు ప్రసాదాల తయారీ చేసే కాంట్రాక్ట్‌ను అప్పగించడం జరుగుతుంది. అయితే.. ఒకే ఒక్కడైన ఆ కాంట్రాక్టర్ కనకమ్మ ఆలయానికి సేవకొచ్చిన మహిళలతో పనులు చేయిస్తూ.. 40 రోజులకు సంబంధించిన లేబర్‌ను తానే సప్లై చేసినట్లు ఆ సొమ్ములను తన ఖాతాలో వేసుకుంటుండడం చాలా ఏళ్ళగా ఇక్కడ జరుగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### రూ.15 లక్షలకు పైగానే అడ్డంగా దోపిడీ!

ప్రసాదాల తయారీచేసే నిమిత్తం వంటకు, ప్యాకింగ్‌కు, కౌంటర్లకు అందించేందుకు షిఫ్ట్‌కు దాదాపు 50 నుంచి 60 మంది వరకు అవసరమవుతారు. అంటే.. రెండు షిఫ్టుల్లో ప్రసాదాలకు వంట, ప్యాకింగ్ జరిగినా.. ఒక రోజుకు మొత్తం 120 మంది వరకూ అవసరమవుతారని చెబుతున్నారు. అంటే.. ఒక్కో మహిళలకు రోజు కూలీ మినిమం వేతనం అధికంగా వున్నా.. ఉదాహరణకు తక్కువగా.. ఒక రోజుకు.. ఒక మహిళకు రూ.350 చొప్పున లెక్కకట్టినా.. 120 మందికి దాదాపు రూ.42 వేలు వెచ్చించాల్సి వుంటోంది. ఈ లెక్కన 40 రోజులకు రూ.15లక్షలకు పైగానే లేబర్ సప్లైకు చెల్లించాల్సి వుంటోంది. ప్రసాదాల తయారీ చేసేందుకు వంటకు.. ప్యాకింగ్‌నకు అమ్మవారి 'సేవ' కొచ్చిన మహిళలను ఉపయోగించుకుంటూ.. తానేదో బయట నుంచి లేబర్‌ను సప్లై చేసినట్లు మేకాప్ చేస్తూ.. కాంట్రాక్ట్ బిల్లు రూపంలో లక్షలాది రూపాయలను అమ్మవారి సొమ్ములను అడ్డంగా దోచేస్తున్నట్టు తెలుస్తోంది.

### సీసీ కెమేరాలున్నా.. పట్టించుకోని యంత్రాంగం

ప్రసాదం తయారీచేసే వంటకు, ప్యాకింగ్‌కు, కౌంటర్లకు ఆ ప్రసాదాన్ని మోసేందుకు టెండర్ చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ ఎవర్ని ఉపయోగిస్తున్నారో స్పష్టంగా 10వ పేజీలో

# జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగంపై కమిషనర్ సమీక్ష




విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయానికే పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధానకార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగంపై అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, పర్యవేక్షక ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ నగరంలో జీవీఎంసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు త్వరతగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ 10వ పేజీలో



చిన వాల్టేర్ లో ఈస్ట్ షిరిడి సాయిబాబా ఆలయంలో దత్త జయంతిని పురస్కరించుకొని గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ( ప్రభాతవార్త -విశాఖపట్నం)

# అభివృద్ధి సంక్షేమం కూటమి లక్ష్యం

## ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్



10లో

# ఎన్ఏడి ఫ్లైఓవర్‌లో భాగంగా.. రైల్ ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలన

## నిర్దేశించిన కాలపరిమితిలో పూర్తి చెయ్యాలంటూ వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ ఆదేశం



10లో

# 450 కుటుంబాలను దత్తత తీసుకున్న గీతం వైద్య విద్యార్థులు

విశాఖపట్నం, డిసెంబర్4 ప్రభాతవార్త

వైద్య విద్యార్థులకు ప్రజారోగ్యం పట్ల బాధ్యతను, అవగాహనను పెంచడానికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎమ్‌సి) ఆదేశాల మేరకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాలలో ఈ ఏడాది కొత్తగా చేరిన ఎంబిబిఎస్ -2025 బ్యాచ్ కోసం ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. స్థానిక రుషికొండ గ్రామంలోని 450 కుటుంబాలను 150 మంది వైద్య విద్యార్థులు ఈ సందర్భంగా దత్తతకు స్వీకరించారు. మూడు సంవత్సరాల పాటు ఆయా కుటుంబాల ఆరోగ్య పరిస్థితులను గీతం వైద్య విద్యార్థులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమ ప్రారంభ సందర్భంగా జిమ్‌సర్ సామాజిక వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి.శ్రీవిద్య మాట్లాడుతూ ఫ్యామిలీ అడాప్షన్ ప్రొగ్రామ్ యొక్క ప్రధాన లక్ష్యం వ్యక్తిగత మరియు కుటంబ ఆరోగ్యం పై సమాజపు అంశాలు ఎలా ప్రభావితం చేస్తాయో భవిష్యత్ వైద్యులకు అవగాహన కల్పించడం అని చెప్పారు. కుటుంబాలతో క్రియాశీలకంగా సంభాషణ జరపడం ద్వారా విద్యార్థులు కమ్యూనిటీ ఆరోగ్య అవసరాల పై విలువైన అవగాహన పొందుతారని, ఇది వారి క్లినికల్ శిక్షణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల కాలం ముగిసే సమయానికి విద్యార్థులు తమకు కేటాయించిన కుటుంబాల ఆరోగ్య పురోగతి పై ఒక సమగ్ర నివేదిక సమర్పిస్తారని తెలిపారు. రుషికొండ గ్రామంలో జరిగిన ఉచిత వైద్య శిభిరంలో జిమ్‌సర్ సంద్వారా విద్యార్థులు ప్రజలతో నేరుగా మమేకమై అవగాహన పెంపొందించుకునే అర్థంతమైన నేర్చుకునే అనుభవాన్ని పొందుతారని అన్నారు. మూడు సంవత్సరాల కాలంలో విద్యార్థులు కుటుంబ సభ్యులతో మాట్లాడి మౌలిక ప్రజాగణాంక వివరాలు



పర్యావరణ ఆరోగ్య పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, ఇతర ఆరోగ్య నిర్ధారక కారకాలను అంచనా వేస్తారని అదనంగా రక్తపోట కొలతలు, పోషకాహార మూల్యాంకనాలు, క్లీనికల్ పరీక్షలు వంటి ప్రాథమిక వైద్య సేవలను అధ్యాపకులు పర్యవేక్షణలో నిర్వహిస్తారని ఆమె తెలిపారు. జిమ్‌సర్ ఆపరేషన్స్ విభాగం అధిపతి డాక్టర్ బి.కార్తీక్ మాట్లాడుతూ దత్తత తీసుకున్న కుటుంబాల ఆరోగ్య పరీక్షలు మరియు ఔషధాలు సహ వైద్య ఛార్జీల పై 50 శాతం రాయితీను ఇప్పటికే అందుబాటులో ఉన్న ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా అందిస్తామన్నారు. రుషికొండలోని స్వర్ణభారతి నగర్ సామాజిక భవనంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో పాల్గొన్న రుషికొండ గ్రామ పెద్ద,పోలమాంబ ట్రస్ట్, ధర్మకర్త చెన్నాదాస్ జిమ్‌సర్ వైద్య సేవలను 10వ పేజీలో

## స్కూల్ బస్సు డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



మాధవధార, డిసెంబర్ 03, ప్రభాతవార్త

రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు విశాఖ జిల్లాలో అన్నీ స్కూల్ బస్సులు భద్రత నియమ నిబంధనలు పాటించేటట్లుగా పోలీస్ మరియు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా నాలుగు బృందాలుగా ఏర్పడి అవగాహనా కల్పించారు.ఈ మేరకు బుధవారం బస్సు,ఆటో,డ్రైవర్స్ కు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం కల్పించారు.బస్సుల రికార్డ్స్ తనిఖీ చేసి వారికి ట్రాఫిక్ రెగ్యులేషన్ పై అవగాహనా కల్పించారు.బస్సు డ్రైవర్లు వాహనాలను నడిపినపుడు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ సూచనలు తూచ తప్పకుండా పాటించాలని సూచించారు.బస్సులో అగ్నిప్రమాదం జరిగినప్పుడు జరిగే ఘటనలపై కూడా పలు సూచనలు చేశారు.స్పీడ్ లిమిట్,హ్యాండ్ బ్రేక్, సర్వీస్ బ్రేక్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, తదితర భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు.ఇందులో లోపాలు ఉన్న బస్సులను గుర్తించి వారికి నోటీసులు ఇచ్చి వారం రోజుల్లో మరమ్మత్తులను చేసుకోవాలన్నారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



ఆనందపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని బంటుబిల్లి కల్లాలు పంచాయితీలో నిర్మించనున్న రోడ్డుపనులకు జెడ్పీటీసి సభ్యుడు కోరాడ వెంకటరావు శంకుస్థాపన చేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో వేములవలస స్మశాన వాటిక రోడ్డు నుండి బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల దొంతల వారి కల్లాల వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అందుకోసం పంచాయితీ సాధారణ నిధులను కేటాయించారు. ప్రస్తుతం ఉన్న బంటుపల్లి కల్లాలు రోడ్డు పై వాహనాల తాకిడి ఎక్కువగా ఉండడంతో కొత్తగా నిర్మించబోయే రోడ్డు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోన శ్రీనివాసరావు, కోరాడ అచ్యుత రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, మాజీ సర్పంచ్ బంటుపల్లి నాగరాజు, బంటుపల్లి గోవిందరావు, బంటుపల్లి శ్రీనివాసరావు, మీసాల శంకర్రావు, బంటుపల్లి అప్పలరాజు, పాల్గొన్నారు.

## డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, ఉమ్మడి విశాఖ పట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాలలో 2025 డిసెంబర్ 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు గురువారం తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాలు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కింద కేసులు, బ్యాంకు అండ్ మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక అండ్ కుటుంబ తగాదాలు (విడాకులు మినహా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించు కోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖ పట్నంలో లేదా ఫోన్: 0891-2560414, 2575046, ఇమెయిల్: vskpdlsa@yahoo.com, dlsa.vsp@gmail.com, అలాగే మండల న్యాయ సేవా సంఘాలు (భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీ పట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించవచ్చని తెలిపారు.

## కేర్ ఆస్పత్రిను సందర్శించిన ఇజ్రాయెల్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ నిమ్రోడ్ స్నిర్



ఆరిలోవ, డిసెంబర్ 4, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న కేర్ హాస్పిటల్ ను బుధవారం ఇజ్రాయెలోని టెల్ అవేవ్ మెడికల్ సెంటర్‌కు చెందిన అడల్ట్ రికన్ స్ట్రక్షన్ యూనిట్ డైరెక్టర్ అండ్ అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఆర్థోపెడిక్ సర్జన్ డా.నిమ్రోడ్ స్నిర్ సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా డాక్టర్ స్నిర్ కేర్ హాస్పిటల్స్‌లో జరిగిన మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సలు ప్రత్యేకంగా పరిశీలించాను. శస్త్ర చికిత్స విధానం, శస్త్ర చికిత్స బృందం పనితీరు, ఆపరేటింగ్ రూమ్ ఖచ్చితత్వం అభినందనీయమని పేర్కొన్నారు. శాస్త్ర చికిత్స అనంతరం రోగులతో మాట్లాడి కోలుకునే పురోగతిని సమీక్షించారు. ఆసుపత్రి బలమైన రీహాబిలిటేషన్ విధానాలను ప్రశంసించారు. ఆస్టియో - ఆర్థరైటిస్, లిగమెంట్ గాయాలు సంక్లిష్ట కీల సమస్యలతో బాధపడుతున్న రోగులకు అవుట్ పేషెంట్ కన్సల్టేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో కేర్ ఆర్థోపెడిక్ బృందం డా.రవిచంద్ర, డా.రఘు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుభాష్ రెడ్డితో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పత్నిరావు చొరవతో బోరు బావి వినియోగంలోకి..



గాజువాక,డిసెంబర్ 4,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 60వ వార్డు పరిధి అశోక్ నగర్ లో కొన్ని సంవత్సరాలుగా చేతి బోరు పాడైపోవడంతో స్థానికులు నీటి కోసం పలు ఇబ్బందులు పడుతూ పలుమార్లు సంబంధిత ప్రభుత్వాధికారులకు తెలియజేసిన కూడా పట్టించుకోకపోవడంతో ఈ విషయాన్ని స్థానిక గౌరీ సేవా సంఘం మాజీ అధ్యక్షులు సరగడం పత్ని రావుకు తెలియజేసారు. దింతో ఆ ప్రాంతానికి వెళ్లి విషయం తెలుసుకుని వెంటనే ఆయన స్పందించి మంచినీటి సరఫరా ప్రభుత్వ అధికారి ఏఈకి తెలియజేయగా వెంటనే ఈ ఫిర్యాదు పై స్పందించి సిబ్బందితో చేతి బోరును మరమ్మత్తులు చేపట్టి ఒక్క గంట సమయం లోనే స్థానిక ప్రజలకు నీటి సౌకర్యాన్ని కల్పించడం తో స్థానిక ప్రజలు మహిళలు పత్నీరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో 'పబ్లిక్ స్పీచ్' ఎడిటర్ సుంకర రాజా మృతికి ఘన నివాళులర్పించిన జర్నలిస్టులు

**అంత్యక్రియల నిమిత్తం 10,000 ఆర్థిక సాయం అందించిన గంట్ల శ్రీనుబాబు -కేజీహెచ్ నుండి ర్యాలీగా పార్థివ దేహం తరలింపు -మోషిన్ కంటి ఆసుపత్రికి నేత్రాలు దానం**



విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

'పబ్లిక్ స్పీచ్' పత్రిక ఎడిటర్ సుంకర రాజా రోడ్డు ప్రమాదం లో మృతి చెందడం స్థానిక పాత్రికేయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.నిన్న జరిగిన నేవీ డే ప్రెస్ మీట్ కవరేజ్ ముగించు కుని తిరిగి ఇంటికి వెళ్తుండగా, రామటాకీస్ ప్రాంతంలోని ఆయన నివాసం సమీపంలో ఈ దురదృష్టకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న వెంటనే జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖ కేజీహెచ్ వద్దకు చేరుకున్నారు. సుంకర రాజా పార్థివ దేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజా అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని గంట్ల శ్రీనుబాబు అందజేశారు. జర్నలిస్టు మిత్రులంతా కలిసి సుంకర రాజా పార్థివ దేహానికి కేజీహెచ్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుండి ర్యాలీగా భౌతిక కాయాన్ని వారి ఇంటికి తీసుకు వెళ్లారు. గంట్ల శ్రీనుబాబుతో పాటు సీనియర్ జర్నలిస్టులు ఆర్.నాగరాజు పట్నాయక్, కె.మదన్, ఓలేసు ప్రసాద్‌రావు, పిల్ల సతీష్‌బాబు, యు.రమణమూర్తి, రామకృష్ణ, రమేష్, శ్రీనివాస్, వేణుగోపాల్, బంగారు అప్పారావు, పవన్, ప్రసాద్, శివ, వేపగుంట సతీష్, ఇతర జర్నలిస్టు మిత్రులు పాల్గొని రాజాకు తుది వీడ్కోలు పలికారు.

### నేత్రాలు దానం...

నేత్ర దానం చేసిన వారు తాము మరణించిన తరువాత కూడా మరలా ఈ ప్రపంచాన్ని చూడొచ్చని జాతీయ జర్నలిస్ట్ సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు పేర్కొన్నారు. నగరంలోని రామాటాకీస్ దగ్గర రహదారి ప్రమాదంలో చనిపోయిన(పబ్లిక్ స్పీచ్) దినపత్రిక ఎడిటర్ సుంకర రాజా కుటుంబ సభ్యులు గురువారం కేజీహెచ్ మార్చురీ వద్ద మోహిషిన్ ఐ బ్యాంక్ ప్రతినిధులకు సుంకర రాజా నేత్రాలను దానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ మరణించాక మృతుని నేత్రాలను దానం చేయడం వల్ల ఇంకొకరికి కంటి చూపు రావడమే కాకుండా మృతుని స్మృతులు సజీవంగా ఉంటాయన్నారు. మరల అతను ప్రపంచాన్ని చూసిన భావన కలుగుతుందన్నారు. సుంకర రాజా భార్య, పెద్ద కుమారుడు సుంకర వసంత్, చిన్న కుమారుడు సుంకర హరిగణేష్, జర్నలిస్ట్ నాయకుడు రఘుపాత్రుని నాగరాజు పట్నాయక్, మొహిషిన్ ఐ బ్యాంక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన సదస్సు

ఆరిలోవ, డిసెంబర్ 4, ప్రభాతవార్త



స్క్రబ్ టైఫస్ వ్యాధి ని దీని బుష్ టైఫస్ అని కూడా పిలుస్తారని,ఇది సోకిన చిగ్గర్ల కాటు ద్వారా మనుషులకు వ్యాపిస్తుందని. దీనిని రికెట్సియల్ వ్యాధి అని అంటారని మెడికవర్ హాస్పిటల్స్ విమెన్, చైల్డ్ నియోనాటాలజీ పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా.ఎం.సాయి సునీల్ కిషోర్ తెలిపారు. స్క్రబ్ టైఫస్ సాధారణంగా రద్దీగా, అపరిశుభ్రమైన పరిస్థితులలో నివసించే వారిలో ఎక్కువగా సంభవిస్తుందని, ఈ వ్యాధి చల్లని పర్వత ప్రాంతాలలో నివసించే ప్రజలలో కనిపిస్తుందన్నారు. గత 3 నెలల్లో స్క్రబ్ టైఫస్‌తో 11 మంది పిల్లలకు చికిత్స అందించామని, వారి వయస్సు 1 నుండి 8 సంవత్సరాల మధ్య వారిలో చాలా మందికి జ్వరం, చలి, దద్దుర్లు, ఒళ్లు నొప్పులు, ఆకలి లేకపోవడం, వాంతులు, కడుపు నొప్పి వంటి లక్షణాలతో వచ్చారని, చాలా మంది పిల్లలకు జ్వరం వచ్చిన 5వ రోజు చుట్టూ దద్దుర్లు వచ్చాయని, జ్వరం ప్రారంభమైన 1 వారం తర్వాత ఆలస్యంగా వచ్చిన కొందరిలో థ్రోంబో సైటోపెనియా (రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గడం), రక్తస్రావం న్యుమోనియా, మయోకార్డైటిస్ వంటి సమస్యలు కనిపించాయన్నారు. వీరికి ప్లేట్‌లెట్ మార్పిడి, వెంటిలేటర్ మద్దతు అవసరమైందని తెలిపారు. చికిత్సతో, సాధారణంగా 36 గంటలలోపు జ్వరం తగ్గడం ప్రారంభమవుతుందని సరైన చికిత్స అందించకపోతే, స్క్రబ్ టైఫస్ యొక్క మరణాల రేటు 30% లేదా అంతకంటే ఎక్కువగా కూడా చేరవచ్చు అని తెలిపారు

## స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన సదస్సు



ఆరిలోవ, డిసెంబర్ 4, ప్రభాతవార్త

స్క్రబ్ టైఫస్ వ్యాధిని దీని బుష్ టైఫస్ అని కూడా పిలుస్తారని, ఇది సోకిన చిగ్గర్ల కాటు ద్వారా మనుషులకు వ్యాపిస్తుందని. దీనిని రికెట్సియల్ వ్యాధి అని అంటారని మెడికవర్ హాస్పిటల్స్ విమెన్ అండ్ చైల్డ్ నియోనాటాలజీ అండ్ పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా.ఎం.సాయి సునీల్ కిషోర్ తెలిపారు. స్క్రబ్ టైఫస్ సాధారణంగా రద్దీగా, అపరిశుభ్రమైన పరిస్థితులలో నివసించే వారిలో ఎక్కువగా సంభవిస్తుందని, ఈ వ్యాధి చల్లని పర్వత ప్రాంతాలలో నివసించే ప్రజలలో కనిపిస్తుందన్నారు. గత 3 నెలల్లో స్క్రబ్ టైఫస్‌తో 11 మంది పిల్లలకు చికిత్స అందించామని, వారి వయస్సు 1 నుండి 8సం.ల మధ్య వారిలో చాలా మందికి జ్వరం, చలి, దద్దుర్లు, ఒళ్లు నొప్పులు, ఆకలి లేకపోవడం, వాంతులు, కడుపు నొప్పి వంటి లక్షణాలతో వచ్చారని, చాలా మంది పిల్లలకు జ్వరం వచ్చిన 5వ రోజు చుట్టూ దద్దుర్లు వచ్చాయని, జ్వరం ప్రారంభమైన 1వారం తర్వాత ఆలస్యంగా వచ్చిన కొందరిలో థ్రోంబోసైటోపెనియా (రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గడం), రక్తస్రావం న్యుమోనియా, మయోకార్డైటిస్ వంటి సమస్యలు కనిపించాయన్నారు. వీరికి ప్లేట్‌లెట్ మార్పిడి, వెంటిలేటర్ మద్దతు అవసరమైందని తెలిపారు. రోగి క్లినికల్ పరిస్థితిని బట్టి, సిరల ద్వారా లేదా నోటి ద్వారా డాక్సీసైక్లిన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. చికిత్సతో, సాధారణంగా 36 గంటలలోపు జ్వరం తగ్గడం ప్రారంభమవుతుందని సరైన చికిత్స అందించకపోతే, స్క్రబ్ టైఫస్, మరణాల రేటు 30% లేదా అంతకంటే ఎక్కువగా చేరవచ్చని తెలిపారు.

## పద్మనాభం ఎస్.టి.కాలనీలో సి.సి.రోడ్డు, డ్రైయినేజీ నిర్మాణానికి శంఖుస్థాపన

పద్మనాభం, డిసెంబరు 4,ప్రభాతవార్త

మండల కేంద్రమైన పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి కొండ మెట్ల వద్ద ఉన్న ఎస్.టి.కాలనీలో లక్షలాది రూపాయలతో నిర్మంచనున్న సి.సి.రోడ్డు, డ్రైయినేజీ నిర్మాణానికి గురువారం ఎంపీపీ కంటుబోతు రాంబాబు శంఖుస్థాపన చేసారు.మండల పరిషత్ నిధులు ఐదు లక్షల రూపాయలతో సి.సి.రోడ్డు, డ్రైయినేజీని నిర్మించనున్నట్లు రాంబాబు చెప్పారు. అలాగే మండల పరిషత్ నిధులు సుమారు పదమూడు లక్షల రూపాయలతో 11 పంచాయితీలలో ఉన్న అంగనవాడీ భవనాలకు మరమ్మత్తులు చేయను న్నారని ఆయన అన్నారు. ఎంపీటీసీ కె.లక్ష్మి, నాయకులు తాలాడ పద్మనాభం, కె.ఎర్రినాయుడు పాల్గొన్నారు.

## వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ..

9వ పేజీ తరువాయి ..

తదితరమైనవి ఉంటాయని ఛైర్పర్సన్ తెలిపారు. మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్, సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. తదనుగుణంగా మెట్రోపాలిటన్ కమిషనర్ ద్వారా లెటర్ ఆఫ్ అంగీకారం జారీ చేయబడిందన్నారు.ఈ ప్రాజెక్ట్ వైజాగ్ నివాసితులకు పర్యాటకులకు ఒక ప్రధాన కొత్త ఆకర్షణగా మారనుందన్నారు.

## కోర్టు ఆర్డర్ పేరిట భూ కబ్జాకు యత్నం.

### - పోలీసులను ఆశ్రయించిన బాధితుడు



( విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త) : ఒక్కసారిగా భూమి ధరలు ఆకాశాన్ని అంటుకోవడంతో పెందుర్తిలో భూములకు రెక్కలు వచ్చాయి. దీంతో నకిలీ డాక్యుమెంట్లతో గద్దల్లా భూ కబ్జాదారులు వాలిపోతున్నారు.కోర్టు ఆర్డర్ పేరిట భూ కబ్జాయత్నానికి పాల్పడుతున్నారు.. సరిగ్గా ఇటువంటి సంఘటనే పెందుర్తి, సత్తివానిపాలెంలో చోటు చేసుకుంది. భూ కబ్జాదారుడు బుల్డోజర్లతో కబ్జాకు ప్రయత్నిస్తుండడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. గురువారం వెలుగులోకి వచ్చిన ఈ భూ కబ్జా సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పెందుర్తి మండలం, నరవలోని సత్తివానిపాలెంలో రైతు కోన చిన్నయ్య నుండి 1967లో సర్వేనెంబర్ 395లో 33 సెంట్ల భూమిని మారవత్తు శేషగిరిరావు కొనుగోలు చేశాడు. 2003లో అతడి నుండి ముత్తంశెట్టి సత్యనారాయణ కొనుగోలు చేసి అందులో చిన్న షెడ్డు నిర్మాణం చేసుకొని చిన్నపాటి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే 2011లో కోన కనకరాజు అనే వ్యక్తి సాగు చేసుకుంటున్న సత్యనారాయణకు వద్దకు వచ్చి ఈ భూమి తమదంటూ కబ్జాక ప్రయత్నించగా, వెంటనే సత్యనారాయణ పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కనకరాజుని పిలిచి హెచ్చరించడంతో అక్కడ నుండి వెళ్ళిపోయాడు. అయితే దీనిపై కనకరాజు భూమి తననేనంటూ భీమిలి కోర్టుకు వెళ్లారు. కోర్టుకు కనకరాజు హాజరు కాకపోవడంతో కోర్టు ఎక్స్ పార్టీ ఆర్డర్ ను సత్యనారాయణకి ఇచ్చింది. తర్వాత కూడా కనకరాజు భూ కబ్జాకు ప్రయత్నించడంతో సత్యనారాయణ కోర్టు కు వెళ్లగా అతనకు న్యాయస్థానం ఇంజక్షన్ ఆర్డర్ ను ఇచ్చింది.. దీంతో కనకరాజు పై కోర్టుకు ఆపిల్కు వెళ్లారు. ఇదిలా ఉండగా కొద్ది రోజుల క్రితం కనకరాజు బుల్డోజర్లతో సత్యనారాయణ సాగు చేసుకుంటున్నా భూములోకి అనుచరులతో చొరబడ్డాడు. జిల్లా కోర్టు తనకు ఫేవరబుల్గా తీర్పు ఇచ్చిందని చెబుతూ, కోర్ట్ ఆర్డర్ చూపించకుండా అక్కడ భూమిని లెవెల్ చేశాడు. కోర్టు తీర్పు ఇచ్చిన కాగితాలు చూపించకుండా చట్టాన్ని చేతిలో తీసుకొని కనకరాజు బుల్డోజర్లతో సాగును ధ్వంసం చేస్తూ దౌర్జన్యం చేయడం గమనార్హం. దీంతో చేసేది లేక బాధితుడు సత్యనారాయణ స్థానిక పెందుర్తి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

## క్రికెటర్ కరుణ కుమారికి ఘన సత్కారం

### ప్రపంచ మహిళా టీ20 వరల్డ్ కప్ విజయంలో కరుణకుమారిది కీలక పాత్ర: కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

నవంబర్ లో భారత్ వేదికగా జరిగిన భారత జట్టు అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖ బాలికల అంధుల రెసిడెన్షియల్ విద్యార్థిని కరుణ కుమారిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఘనంగా సత్కరించారు. విభిన్న ప్రతిభా వంతుల శాఖా అధికారులు, అంధ పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు గురువారం సాయంత్రం కరుణ కుమారిని జిల్లా పరిషత్తు జంక్షన్ నుండి కలెక్టరేట్ వరకు ఊరేగింపుగా తీసుకురాగా, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన దుశ్సాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, పూలమాలంకరణతో ఘనంగా సత్కరించారు. ప్రపంచకప్ కు సెలెక్ట్ అయిన తరువాత ప్రాక్టీస్ కు అనుగుణంగా కరుణకుమారికి ప్రత్యేకం గా రెండు క్రికెట్ కిట్లు కై రూ.50 వేలు ఇవ్వడం జరిగింది. నేడు భారత జట్టు విజయంలో కీలక ప్రతిభ చూపినందుకు ప్రోత్సాహకంగా జిల్లా కలెక్టర్ రూ. లక్ష చెక్ ను అందజేశారు. క్రికెట్ ఫర్ ది బ్లైండ్ ఏపీ ప్రెసిడెంట్ శరత్ కరుణ కుమారిని అబినందిస్తూ రూ. లక్ష చెక్ ను అందజేశారు. ఈ కలెక్టర్ మాట్లాడుతూ అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన కరుణకుమారి కి అభినందనలు తెలియజేశారు. తనను క్రమ శిక్షణతో పెంచిన తల్లిదండ్రులకు, వెన్నంటి ప్రోత్సహించి తన విజయానికి కారణమ్కెన స్కూల్ ప్రిన్సిపల్, కోచ్‌లకు, అసోసియేషన్ వారికి అభినందనలు తెలియజేశారు. ప్రపంచ స్థాయిలో విజయం సాధించి ఎందరో విభిన్నప్రతిభావంతులకు ఆదర్శంగా మారిన కరుణ కుమారి మన ప్రాంత వాసి కావటం గర్వకారణం అన్నారు. విభిన్న ప్రతిభావంతుల శాఖా ఏడీ కవిత, క్రికెట్ ఫర్ ది బ్లైండ్ ఏపీ ప్రెసిడెంట్ శరత్, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ నుండి శీతల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ కి ఘన సత్కారం



విశాఖపట్నం డిసెంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో శ్రీ జగన్మాత కళా సంక్షేమ సేవా సంఘం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వ్యవస్థాపకులు వియ్యపు చిన్నారావు సార ధ్యంలో వివిధ రంగాలలో నిస్వార్థంగా సేవలు అందించిన వారిని గుర్తించి ఘనంగా సన్మానించారు. విశాఖలో గత 36 సంవత్సరాల పైగా ఆధ్యాత్మికంగా విశేషమైన సేవలు అందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ని ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ డాక్టర్ కేవీఎస్ మూర్తి, సాహితీవేత్త డి.వి సూర్యారావు చేతుల మీదుగా ఘనంగా సన్మానించి ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా మేడా మస్తాన్ రెడ్డి, వర్రె నాంచారయ్యలు వ్యవహ రించారు. కార్యక్రమానికి ముందు "యాదవుడే - మాధవుడు "చలన చిత్రాన్ని ప్రదర్శించారు. దర్శకులు గీతా ప్రసాద్, రంగస్థలం నటి శివజ్యోతి, వైకే రాజు, సన్ మూర్తి, ఐమంది ఈశ్వరరావు, కే రంగారావు తదితరులు పాల్గొన్నారు .

## జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగంపై కమిషనర్ సమీక్ష

9వ పేజీ తరువాయి ..

వర్క్స్, మెకానికల్ పనులు, తాగునీటి సరఫరా మొదలైన వాటిపై సుదీర్ఘంగా చర్చించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అలాగే అభివృద్ధి పనుల అంచనాలను తయారు చేసేటప్పుడు పూర్తి వివరాలను పొందుపరచాలన్నారు. నగరంలో ప్రధాన రహదారులకు అదనంగా స్పీడ్ బ్రేకర్లు వేస్తున్నారని, సేఫ్టీ కమిటీ నిర్ణయం మేరకే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రాంట్లు, బడ్జెట్లకు అనుగుణంగా అవసరం ఉన్నచోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం సంబంధించి ఎంత కేటాయింపు జరిగింది ఎంత ఖర్చు చేశారు. ఎంత విడుదల కావలసి ఉంది అని అధికారులను ఆరా తీశారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల ఆలస్యంపై కమిషనర్ అధికారులను అడిగి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పి.జె.ఆర్.ఎస్.లో రోడ్లు పై గుంతలు కాలువలు తాగునీటి విభాగంపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. నీటి చార్జీలు, భూగర్భ డ్రైనేజీ చార్జీలు వసూలు చేయాలని, సుదీర్ఘకాలం నీటి చార్జీలు చెల్లించని వారి నీటి కనెక్షన్లకు ముందుగా నోటీసులు జారీ చేసి అనంతరం తొలగించాలని ఆదేశించారు. అనంతరం బీచ్ రోడ్ ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పలు ప్రాజెక్టుల అమలుపై ఎస్ఆర్‌యు టీం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కమిషనర్ తిలకించారు. ఏపీయూఐఎంఎల్., ఎస్ ఆర్ యూ టీం, ఇంజనీరింగ్ విభాగంతో సంయుక్తంగా విశాఖ నగర అభివృద్ధికి పలు వినూత్న ప్రాజెక్ట్ లను సూచించి తగు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్షలో జీవీఎంసీ కార్యనిర్వహక ఇంజనీర్లు ఉపకార్య నిర్వహణ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 450 కుటుంబాలను దత్తత తీసుకున్న గీతం వైద్య విద్యార్థులు

9వ పేజీ తరువాయి ..

అభినందించారు. వైద్య విద్యార్థులు గ్రామాలను దత్తత స్వీకరించడానికి ముందుకు రావడం సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా ఉచిత పరీక్షలు, మందులను అందజేశారు.

## దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

9వ పేజీ తరువాయి ..



వారి సమస్యలను సావధానంగా విని, పరిష్కారంపై భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆయన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో చర్చిస్తానని స్పీకర్ హామీ ఇచ్చారు. వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న రిజర్వేషన్ కోటాను మరో 1, 2 శాతం పెంచేలా సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు. అలాగే అర్హులైన దివ్యాంగులకు 35 కేజీల బియ్యం వచ్చేలా 'అంత్యోదయ' (ఎఎవై) రేషన్ కార్డుల మంజూరు అంశంపై సానుకూలంగా స్పందించారు. ఇది రాష్ట్ర స్థాయి అంశమని, త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. సుమారు రూ.2 లక్షల విలువ చేసే ఆధునిక బ్యాటరీ (జాయ్ స్టిక్) వాహనాలను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్సార్) నిధుల ద్వారా ఉచితంగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. విశాఖపట్నంలోని దాదాపు 30 పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి, సుమారు 60 మందికి పైగా ఈ వాహనాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అయితే, ఈ వాహనాలు నడిపేందుకు లబ్ధిదారులకు కనీస అవగాహన ఉండాలని, వారికి అవసరమైతే లైసెన్సులు కూడా ఇప్పిస్తామన్నారు. దివ్యాంగుల సంఘం భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించినట్లు తెలిపారు. అలాగే దివ్యాంగులు గ్రూపులుగా ఏర్పడితే బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పించే బాధ్యత తనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం దివ్యాంగులు సుమారు వందమంది పాల్గొన్నారు.

## ఎన్ఏడి ఫ్లైఓవర్‌లో భాగంగా..

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

వీఎంఆర్డీఏ చేపడుతున్న ఎన్ఏడి ఫ్లైఓవర్ భాగమైన రైల్ ఓవర్ బ్రిడ్జి పనులను క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా గురువారం మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ పరిశీలించారు. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ, నిర్మాణ పనులను వేగవంతం చేసి ఎట్టి పరిస్థితుల్లో నిర్దేశించిన కాలపరిమితి వచ్చే నెల 15వ తేదీ లోపు పూర్తిచేసి, ప్రారంభించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను, గుత్తేదారు సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడవద్దని సూచించారు. ఈ పర్యటనలో, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదన్ రావు, గుత్తేదారు సంస్థ ప్రతినిధి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఎయిర్ పోర్టులో మంత్రి లోకేష్‌కి ఘన స్వాగతం





విశాఖపట్నం, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు గురువారం విశాఖ ఎయిర్ పోర్టులో ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగ తం పలికారు. ఎయిర్ పోర్టులో ప్రజలు, కార్యకర్తల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. అనంతరం వారితో కలిసి మంత్రి లోకేష్ ఫోటోలు దిగారు. విశాఖ నుంచి రోడ్డుమార్గంలో పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామిని గ్రామానికి ఆయన చేరుకున్నారు. సాయంత్రం భామిని గ్రామంలో పాలకొండ నియోజకవర్గ ఉత్తమ కార్యకర్తలతో నారా లోకేష్ సమావేశమయ్యారు. అనంతరం పాలకొండ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులతో జరిగిన సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొని.. పలు సూచనలను అందించారు. కాగా.. విశాఖ ఎయిర్ పోర్ట్ లో లోకేష్ కి ఘన స్వాగతం పలికిన వారిలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ గణబాబు, మాజీ మంత్రి కొండ్రు మురళీ మోహన్, విశాఖ పార్లమెంటరీ నియోజవర్గ అధ్యక్షులు గండి బాబ్జి, మళ్ళ సురేంద్ర రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం కూటమి లక్ష్యం

విశాఖపట్నం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అభివృద్ధి సంక్షేమపై దృష్టి సాధించిందని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చెప్పారు. గురువారం పౌర గ్రంథాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు ఏమి మాట్లాడుతున్నది ప్రజలకు అర్థం కావడం లేదని పేర్ని నాని ఎప్పుడు ఏం మాట్లాడుతారో అని రాష్ట్ర వినాశనం కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. వైసీపీ ప్రభుత్వం కూల్చివేతలతో పరిపాలన సాగించిందని ఆయన దిగేబెట్టారు. మంత్రి నారా లోకేష్ , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కోల్పోవాలని శాపనార్థాలు పెట్టడమేమిటి అని దుయ్యి పట్టారు. కూటమి ప్రభుత్వంలో మహిళకు ఎక్కడ కించపరచకుండా గౌరవిస్తూ పరిపాలన జరుగుతుందన్నారు. జగన్ సతీమణిని భారతి, పేర్ని నాని సతీమణి ఇప్పటివరకు ఎవరు ఏమన్నా వారిని గౌరవిస్తూ వచ్చామన్నారు. పేర్ని నాని తండ్రికి మచిలీపట్నంలో మంచి పేరు ఉండేదని దానిని నాని నాశనం చేశారని చెప్పారు. వైసిపి ఆలోచన విధానం మార్చుకోవాలని మీయొక్క విధానాల వల్లనే 11 సీట్లు పడిపోయిందని ఆయన ఆరోపించారు. అంబటి రాంబాబు కి ఏమీ తెలీదని ఆయన ఏం మాట్లాడతారు అర్థం కాదని చెప్పారు. అసలు మీరు రాజకీయ నాయకుల అని ప్రశ్నించారు. ఒక శాసన సభ్యుడు అని చెప్పడానికి కొన్ని విలువలు ఉండాలని అన్నారు. ప్రతిపక్షం పార్టీ నాయకులు అసెంబ్లీకి రావాలని అక్కడ సూచనలు, సలహాలు ఇవ్వాలే తప్ప బయట ఉండి లేనివి ఉన్నట్లు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

## కరుణించమ్మ కనకమహాలక్ష్మమ్మ

9వ పేజీ తరువాయి ..

కుంకుమ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సామాన్య భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలక్కుండా వీఐపీలు వచ్చినప్పుడు వారికి ప్రత్యేక లైన్లో ఏర్పాటు చేశారు . భక్తులకు ఉచిత దర్శనంతో పాటు వేగంగా దర్శనమయ్యేందుకు శీగ్ర దర్శనాన్ని ప్రత్యేక లైన్లో ఏర్పాటు చేశారు. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## సిరుల తల్లి 'కనకమ్మ' ఖాజానాకు తూట్లు!

9వ పేజీ తరువాయి ..

సీసీ కెమేరాలో రికార్డు అవుతున్నా.. దేవస్థానం యంత్రాంగం మాత్రం ప్రతి ఏటా.. ఆ పనికి కాంట్రాక్ట్ బిల్లును చెల్లిస్తుండడం చూస్తుంటే.. ఉన్నత స్థాయి అధికారులు సహకారం ఆ ఒకే ఒక్కడైన కాంట్రాక్టర్‌కు మొండిగా అందుతున్నట్లు తెలుస్తోంది. ప్రసాదాలకు వంట వండే గదితోపాటు.. ప్యాకింగ్ చేసే గదిలో కూడా సీసీ కెమేరాలున్నట్టు ఆలయ సిబ్బందే వివరిస్తున్నారు. ఈ నేపధ్యంలో.. ప్రసాదం తయారీకి వంటలు, ప్యాకింగ్‌లు ఎవరు చేస్తున్నారనేది స్పష్టంగా తెలిసినప్పటికీ.. ప్రతి ఏటా.. ప్రసాదం తయారీ పేరిట కాంట్రాక్ట్ బిల్లును ఏ విధంగా మంజూరు చేస్తున్నారనేది అవినీతిలో చిక్కుకున్న సిబ్బందికే ఎరుక. ఈ అంశంపై వివరణ కోరేందుకు దేవస్థానం ఈఓకి 'ప్రభాతవార్త ప్రతినిధి' ఫోన్ చేసినప్పటికీ.. ఆ ఈఓ ఫోన్ నుంచి స్పందన లేకుండా పోయింది.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GANIVADA PURNIMA W/O GANIVADA SIVA previously called GANIVADA POORNIMA R/O 2-19, KHANDIVARAM AGARAHARAM, CHEEDIKADA, ANAKA PALLI, now changed my name from GANIVADA POORNIMA to GANIVADA PURNIMA Henceforth I will be called as GANIVADA PURNIMA for all purposes.

(Ro.No.32997)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

vsp - 11_vsp - 11.qxd 12/4/2025 11:30 PM Page 1






## పంచాయతీలకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన మై హోమ్ ఇండస్ట్రీస్

**ఎలమంచిలి డిసెంబర్ 4, ప్రభాతవార్త**




మండలంలోని ములకలాపల్లి గ్రామంలో గల మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) సి ఎస్ ఆర్ నిధులులో భాగంగా మండలంలోని ములకలాపల్లి పంచాయతీలో 2 ట్రై సైకిల్స్, ములకలాపల్లి మన్యం పాలెం గ్రామాల పంచాయతీలకు, లక్కవరం గ్రామ పంచాయతీలో 1 ట్రై సైకిల్, లైన్ కొత్తూరు గ్రామ పంచాయతీలో ఒక ట్రై సైకిల్ సుమారు లక్ష రూపాయలు విలువ గల నాలుగు ట్రై సైకిల్స్ పంపిణీ చేసినట్లు ఫ్యాక్టరీ యూనిట్ అధిపతి బి రామస్వామి తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ యూనిట్ సీనియర్ డిజిఎం ఎల్ శ్రీనివాసరావు, సిఎస్ఓ డి వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



నియోజకవర్గం మునగపాక మండలం కాకరపల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ పంచాయతీ 32 లక్షల నిధులు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా ఏడు లక్షలు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ నిధులు 25 లక్షలు తో ఈ పంచాయతీ నూతన భవన నిధులు సమకూర్చినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృతనిత్యంతో ఉన్నాడని అన్నారు. గ్రామాల అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దేవవరపు అర్జున్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి దాడిశెట్టి

**పాయకరావుపేట, ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా దేవవరపు అర్జున్ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. పాయకరావుపేట మండలంలోని పాల్తేరు గ్రామంలో ఇటీవల దేవవరపు అర్జున్ తల్లి అప్పలరాజు మృతి చెందిన విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న రాజా పాల్తేరు లోని ఇంటికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అర్జున్ తండ్రి లోవరాజు తో మాట్లాడారు. ఆయనతోపాటు దేవవరపు వెంకటేశ్వరరావు లు ఉన్నారు.

## నేడు పేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన

**- హాజరుకానున్నరాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత**

**పాయకరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



పట్టణంలో సమయమంతుల రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం 9 గంటలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో రాష్ట్ర హోం విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత పాల్గొననున్నట్లు మండల తెదేపా అధ్యక్షులు చించలపు ప్రదీప్ పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, మండల యువత, అనుబంధ విభాగాల సభ్యులు సహా పార్టీ కార్యకర్తలు విధిగా హాజరుకావాలని మండల తెదేపా అధ్యక్షులు చించలపు ప్రదీప్ పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు లు విజ్ఞప్తి చేశారు.

## మెగా తల్లిదండ్రుల సమావేశానికి ముస్తాబైన అంబేద్కర్ గురుకులం.. ఆకట్టుకున్న అలంకరణ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శుక్రవారం నిర్వహిస్తున్న మెగా తల్లిదండ్రుల సమావేశానికి నక్కపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ముస్తాబైయింది. ప్రిన్సిపాల్ ఉషారాణి ఆధ్వర్యంలో స్వాగత ద్వారం వద్ద విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రత్యేక అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది.

## విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం పెరగాలి డిఐఈఓ


**గొలుగొండ డిసెంబర్ 4, ప్రభాతవార్త**



ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ విద్యార్థులు మంచి ఉత్తీర్ణమితో మెరుగైన ఫలితాలు సాధించాలని డి ఐ ఈ ఓ ఎం వినోద్ బాబు అన్నారు. కృష్ణాదేవిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. సంకల్ప్ 2026 లో భాగంగా ప్రతి కళాశాలలో విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి మెరుగైన విద్యాబోధన అందించే విధంగా ఉపాధ్యాయులచే ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణ శాతం పెంచేందుకు బోధనలో మెలికలు పాటించాలని అన్నారు. విద్య పై శ్రద్ధ వహించి ప్రతి క్లాసును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై ప్రస్తుత విద్యాబోధన, విద్యార్థుల హాజర్ క్లాసులు నిర్వహణ పై మాట్లాడారు. త్వరలోనే జరగబోయే పరీక్షల్లో విద్యార్థులంతా హాజరయ్యే విధంగా చూసుకొని ఉపాధ్యాయులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీహరి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

## మంగవరంలో అక్రమ బ్రాందీ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్8 బ్రాందీ సీసాలు స్వాధీనం

**పాయకరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగవరం గ్రామ శివారు ప్రాంతంలో అక్రమ బ్రాందీ సీసాలు విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని నిందితుడి నుంచి 8 బ్రాందీ సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. గురువారం జరిగిన ఈ నేరానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. స్థానిక ఏఎస్ఐ నాయుడు బాబుకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈ సాయంత్రం ఆయన తమ పోలీస్ సిబ్బందితో మంగవరం గ్రామం శివారుకు వెళ్లగా అక్కడ ఒక వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని తన వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా ఒక కవర్లో ఉన్న 8 రాయల్ లాన్సర్ బ్రాందీ సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ నాయుడు బాబు తెలిపారు. నిందితుడు అక్రమ బ్రాందీ సీసాలను అధిక ధరకు అమ్మడానికి ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. స్థానిక సిఐ జి.అప్పన్న ఉత్తర్వుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నాయుడు బాబు తెలిపారు.

# మెగా తల్లిదండ్రుల సమావేశం 3.వీకి సర్వం సిద్ధం.!

**- ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎంఈవోలు నరేష్, ఎంఈవో నాగన్నదొర..**

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శుక్రవారం నిర్వహించనున్న మెగా తల్లిదండ్రుల సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు ,ఉప విద్యాశాఖ అధికారి అప్పారావుల పర్యవేక్షణలో ఎంఈఓ నరేష్, నాగన్న దొరల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు సమావేశం నకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అందుకు సంబంధించి గురువారం యంఇఓలు కే.నరేష్, నాగన్నదొర అన్ని పాఠశాలల్లో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు నరేష్, నాగన్న దొరలు మాట్లాడుతూ మండలంలోని 76 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు స్థానిక గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలలో ఈ సమావేశాలు పండుగవాతావరణంలో జరుగనున్నాయని తెలిపారు. పాఠశాలల వాతావరణంలో మెగా తల్లిదండ్రుల సమావేశం ఉదయం తొమ్మిది గంటలనుండి ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు. ముందుగా 9గంటలకు దాతలు, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానాలు పలికేలా కార్యాచరణ రూపొందించడం రూపొందించారని తెలిపారు. 930 కువిద్యార్థుల ప్రగతి, ప్రవర్తన, అసెస్మెంట్ బుక్‌లెట్లు తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించడంజరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థుల హోలిస్టిక్ కార్డులు, ఆరోగ్యం గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి వివిధ అంశాలపై చర్చించి సంబంధిత వీడియోలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 11 గంటలకు స్పోర్ట్స్ కిట్లు, లైబ్రరీ పుస్తకాలు, విద్యార్థులచే సృజనాత్మకంగా తయారుచేయించిన వివిధ ప్రదర్శనలు ఉంటాయన్నారు. వీటన్నిటిని తల్లిదండ్రులు తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంతరం తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు, పెద్దలు, ఉపాధ్యాయుల ప్రసంగాలు ఉంటాయని, పదవతరగతి వందరోజులప్రణాళికలపై తల్లిదండ్రులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివరించనున్నారని ఆయన పేర్కొన్నారు. 1115కు విద్యార్థులచే కథలు, కవితలు, విలువల విద్య, ఆత్మరక్షణ విద్య తదితర వాటిపై చెప్పిస్తారన్నారు. మద్యాహ్నం 1245కి తల్లిదండ్రులు, దాతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారన్నారు. ఈ సమావేశాలకోసం అన్నిపాఠశాలల్లో తోరణాలతో పండగకళ ఉట్టిపడేలా సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రధానంగా మండలంలోని పెద్ద బోదు గల్లం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీతో పాటు ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణిల ఆధ్వర్యంలో మామిడి తోరణాలు అలంకరణ అతిధులతో పాటు తల్లిదండ్రులకు విద్యార్థులు అందమైన రీతిలో ఆహ్వాన పత్రికలను తయారు చేసి పంపిణీ చేశారు.






## రూ.30 లక్షలతో చింతలూరులో రామాలయ నిర్మాణం

**మాకవరపాలెం నవంబర్ 4 ప్రభాతవార్త**



బీమబోయినపాలెం శివారు చింతలూరు గ్రామంలో రూ,30 లక్షల రామాలయ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు సర్పంచ్ రుత్తల నందకిషోర్ తెలిపారు. ఈ మేరకు గురువారం దీనికి సంబంధించి మంజూరు పత్రాన్ని నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రామాలయ నిధులు మంజూరైనట్లు కిషోర్ తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ కిషోర్ మాట్లాడుతూ బీమబోయినపాలెం శివారు చింతలూరు గ్రామంలో రామాలయం నిర్మించాలన్న ప్రజల కోరిక మేరకు అయ్యన్నపాత్రుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరిగింది అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సర్వశ్రేయో నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రూ,6లక్షలు దేవాదాయశాఖకు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. సర్వశ్రేయో నిధులనుంచి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి రూ,24 లక్షల మంజూరు చేసినట్లు కిషోర్ తెలిపారు. ప్రజల భాగస్వామ్య నిధులతో కలిపి రూ,30 లక్షలతో చింతలూరు గ్రామంలో రామాలయం నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, జడ్.గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ, టిడిపి నాయకులు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## కనకమాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు..

**ఎలమంచిలి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



పట్టణంలో ధర్మవరంలో ఏం చేసి ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసం రెండవ గురువారం అమ్మవారిని అధిక సంఖ్యలో మహిళలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున బండారు రమేష్, గీత దంపతులు తొలి పూజ నిర్వహించి అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో గల విలువైన గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాలు నుంచి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే ముక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజాము నుండే ఆలయం వద్ద మహిళలు అధిక సంఖ్యలో తల్లి రావడంతో కూల్ లైన్లు గంటలు తరబడి భక్తులు వేచి ఉండవలసిన పరిస్థితి వచ్చింది. ఉత్సవ కమిటీ చైర్మన్ కొట్టారు సాంబశివరావు మాట్లాడుతూ మూడవ శుక్రవారం పే రెడ్డి నాగేశ్వరరావు పద్మ దంపతులు చే కుంకుమ పూజ పుణ్య వ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాటు చేశారు

## బాల్యవివాహాలు నిర్మూలిద్దాం... సిడిపిఓ శ్రీ గౌరీ

**గొలుగొండ డిసెంబర్ 4, ప్రభాతవార్త**



బాల్యవివాహాల నిర్మూలనతోనే మెరుగైన సమాజం సంపూర్ణ మహిళగా ఎదిగేందుకు దోహద పడుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీగౌరి అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. బాల్య వివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక కస్తూరిబాయ్ పాఠశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బాల్యవివాహాలు ఒక సాంఘిక దురాచారంగా భావించి బాలికలకు అందే అవకాశాలను కాలరాయకుండా ప్రోత్సహించేందుకు పాటుపడాలన్నారు. బాలికలు దృఢమైన మహిళగా ఎదిగేందుకు విద్యా, వైద్యం, ఆరోగ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు గ్రామస్థాయి నుండి అవగాహన పెంచాలని ఇందుకు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పోలీస్, అంగన్వాడీ సిబ్బంది పనిచేయాలన్నారు. వందరోజుల కార్యక్రమాన్ని మూడు విభాగాలుగా విభజించి మొదటి 30 రోజులు పాఠశాలలు కళాశాలలు ఇతర బోధన సంస్థల్లో అవగాహన కల్పించడం, రెండవ భాగం 30 రోజులు పురోహితులు, సామ్యాయానాళాలు, మంగళ వాయిద్యాలు, చర్చ్ లలో వారికి అవగాహన కల్పించడం చేస్తామన్నారు. మిగిలిన 40 రోజులు గ్రామపంచాయతీలు, గ్రామాలు, ప్రజలు ఇతర ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన పెంపొందిస్తామని తెలిపారు. ఎందుకు అనుగుణంగా ప్రతిజ్ఞ చేయిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో కస్తూరిబాయ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ఆమరణ నిరాహార దీక్ష విరమణ...

**- మూడు గ్రామాల ప్రజలు అధికారుల మధ్య చర్చలు సఫలం...**

**ఎలమంచిలి డిసెంబర్ 4 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ఆక్రమణకు గురైన చెరువును కాపాడడానికి పట్టణం లోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డుపై గత మూడు రోజుల నుండి పెద్ద పెల్లికి చెందిన యువకులు ఆమరణ నిరాహార దీక్ష బుధవారం అర్ధరాత్రి తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో ఆర్డిఓ అయేషా ఆమెతో విరమించారు. ఆమరణ నిరాహార దీక్షలో బోద్దపు శివ, పడాల నగేష్, బోద్దపు రాజు మూడు రోజుల నుంచి ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. ఈ దీక్షలకు అన్ని పార్టీ నేతలు మద్దతు తెలిపారు. బుధవారం పట్టణంలో మూడు గ్రామాలకు చెందిన ప్రజలు భారీ ఎత్తున ఈ ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న యువకులకు సంఘీభావంగా భారీ ర్యాలీ కూడా నిర్వహించారు అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఎమ్మార్వో తో జరిగిన చర్చల్లో ప్రభుత్వ నుండి అధికారిక హామీ వచ్చేవరకు ఆమరణ నిరాహార దీక్ష విరమించేది లేదంటూ ముగ్గురు యువకులు పట్టుబట్టడంతో ఎట్టకేలకు ఆర్డిఓ బుధవారం అర్ధరాత్రి దీక్షా శిబిరం వద్దకు వచ్చి చర్చలు జరిపారు. ఈ చర్చలు బుధవారం రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 2:30 గంటల వరకు సుదీర్ఘ చర్చలు అనంతరం యువకులు ఆమరణ నిరాహారదీక్ష నిర్మించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, బోద్దపు ఎర్రయ్య దొర, దాసరి కుమార్, దాసరి గణేష్, నాని ( రామనాయుడు)బోద్దపు శ్రీనివాసరావు, సూరిబాబు, వెంకటస్వామి, బోద్దపు కృష్ణ, బోద్దపు గణేష్, మరి సత్తిబాబు, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను సిఐటియు కార్యాలయం వద్ద గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మనబాల రాజేష్ మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి ఆంధ్ర రాష్ట్రంలో అది మన విశాఖపట్నంలో ఈ మహాసభలు చారిత్రాత్మకంగా జరుగుతున్నాయని, ఈ మహాసభలకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశంలో కార్మిక సమస్యల పైన నిత్యం అలుపెరుగని పోరాటాలు చేస్తున్నదని, కార్మిక సమస్యలపై కఠోర దీక్షతో పోరాడుతున్న కార్మికులకు అండదండగా సిఐటియు నిలుస్తుందని అన్నారు. ఈ తరుణంలో మన ప్రాంతంలో జరుగుతున్న ఈ మహాసభలకు చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్నటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని , అదే విధముగా బ్రిటిష్ కాలంలోనే పోరాడి సాధించుకున్నటువంటి ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 12 గంటలు పెంచడానికి నిరసిస్తూ కార్మిక వర్గం పోరాడుతున్న నేపథ్యంలో ఈ మహాసభల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుందన్నారు .కాబట్టి కార్మిక వర్గం అంతా ఈ మహాసభలు జయప్రదానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇసరపు నాగేశ్వరరావు, బర్నికాన రాము, గునుపల్లి సింహాద్రి, చొప్పా శ్రీనుదుర్గ, కొర్ర సంతోష్, రాజు ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజా భవాని దీక్ష పేట ఆధ్వర్యంలో భారీ నవశక్తి సోపాన పూజ..

**ఎలమంచిలి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:**



పట్టణంలోనే హనుమాన్ జంక్షన్ వద్ద రాజా భవాని పీఠం తాపీ మేస్త్రుల సంఘం ఆధ్వర్యంలో గురువారం భారీ నవశక్తి సోపాన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భవాని మాల వేసుకుని దీక్షలో భాగంగా ఈ నవశక్తి సోపాన పూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాజా భవాని తెలిపారు . ఈ పూజా కార్యక్రమంలో సుమారు 800 మంది భవానీలు పాల్గొన్నారు.

## డిఎల్ డిఓనే డిడిఓగా మార్చారు అంతే...!

**- ఈ వ్యవస్థను తీసుకువచ్చిందే జగన్..**

**- జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర**

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2023లో పాలనా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పుల్లో భాగంగా డివిజన్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ( డి ఎల్ డి వో) విధానాన్నే ఈరోజు కూటమి ప్రభుత్వం డివిజనల్ డెవలప్ మెంట్ ఆఫీసర్(డిడిఓ)గా తీసుకొస్తుందే తప్ప ఇందులో కొత్తగా ఏమీ లేదని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జోనల్ మహిళా విభాగం అధ్యక్షులు ..జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చిత్తూరు నుంచి వర్చువల్ గా ప్రారంభించిన డివిజనల్ డెవలప్ మెంట్ ఆఫీసర్(డిడిఓ) కార్యక్రమంలో భీమిలిలో సుభద్ర పాల్గొన్నారు. వర్చువల్ గా వివిధ జిల్లాల అధికారులతో పవన్ కళ్యాణ్ డిడిఓ వ్యవస్థకు సంబంధించి విధివిధానాలు తెలియజేసిన తర్వాత సుభద్ర మీడియాతో మాట్లాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందేమోననే ఆశతో ఈ వర్చువల్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగిందని కానీ నిరాశ మాత్రమే మిగిలిందన్నారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన డి ఎల్ డి ఓనే డిడిఓ వ్యవస్థగా మార్చారే తప్ప ఇందులో విధివిధానాలు గాని ఆర్థిక వనరుల సమకూర్చడం గాని కొత్తగా ఏమీ లేదన్నారు. అందులోనూ పాత భవనాలకు జిల్లా పరిషత్ కు సంబంధించిన భవనాలనే వీటిని కేటాయిస్తూ జిల్లా పరిషత్ నిధులనే వాటి ఆధునికీకరణకు కేటాయించడం మరీ దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం ఏదైనా ఒక నూతన కార్యక్రమం చేపడుతుందంటే ఇటు ప్రజలు అటు అధికారులు సమాజానికి ఉపయోగపడే విధంగా కొత్తగా విధులు, నిధులు వస్తాయని ఆశిస్తామని చెప్పారు. కానీ ఇక్కడ కొత్తగా వచ్చే నిధులూ లేవు విధులూ లేవని అన్నారు. 2023లో డి ఎల్ డి వో వ్యవస్థను తీసుకువచ్చినప్పుడే పంచాయతీ వ్యవస్థలో ప్రమోషన్ తో నే ప్రారంభమయ్యాయని ప్రమోషన్లకు శ్రీకారం చుట్టిందే జగన్మోహన్ రెడ్డి అన్నారు. డి ఎల్ డి వో గా ఎంపీడీవో స్థాయి అధికారులు మాత్రమే ప్రమోట్ చేసి ఆ వ్యవస్థను తీసుకొచ్చారని చెప్పారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఈరోజు ప్రమోషన్ల సంఖ్య పెరిగింది తప్ప ప్రమోషన్ అనేది కొత్తగా కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది అయితే కాదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును వివరించడంలో వైఫల్యం చెందాం కాబట్టే ఎన్నికల్లో వెనకబడ్డామన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన వ్యవస్థల్ని పేర్లు మార్చి కొత్తగా చేస్తున్నట్టు ప్రచారం చేసుకుంటుందే తప్ప ఇందులో ఈ ప్రభుత్వం చేసింది శూన్యం అని చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో నాలుగు డి డి వో కార్యాలయం తీసుకొచ్చారని అవన్నీ పంచాయతీ రాజు భవనాలన్ని చెప్పారు. ఇటీవలే జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థకు వెజన్స్ కేంద్రాలుగాను రైతు భరోసా కేంద్రాలను రైతుసేవ కేంద్రాలుగాను ప్రభుత్వం మార్చి చంద్రబాబు నాయుడు క్రెడిట్ కొట్టేద్దామని చూసినట్టే ఈ డి ఓ వ్యవస్థ కూడా అలాగే తెచ్చారన్నారు.

## టేకులబోరు పోలవరం నిర్వాసితులకు అవగాహన సదస్సు

**కూనవరం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



కూనవరం పంచాయతీ టేకుల బోరులోని పోలవరం నిర్వాసితులకు పునరావాసాన్ని ఏలూరు జిల్లా తాడ్వాయిలో గృహ నిర్మాణాలకు సంబంధించి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో తహసిల్దార్ ధర్మేంద్ర మాట్లాడారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఇంటి స్థలం మరియు గృహ నిర్మాణ ఖర్చుల క్రింద 2,85,000 వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించనుందని, అలాగే నిర్వాసితుడు తనకు ఇంటి స్థలం ఇల్లు నిర్మాణం వద్దనుకుంటే మొత్తంగా మూడు లక్షల 85 వేల రూపాయలు చెల్లించను న్నారని తెలిపారు. ఇంటి స్థలం తీసుకుని సొంతంగా ఇల్లు నిర్మించుకుంటామన్న వారు దరఖాస్తు చేసుకుంటే త్వరలోనే పరిహారం చెల్లించటం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులు తహసిల్దార్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో తీసుకోవడం జరుగుతుందన్నారు. అవసరం అనుకుంటే ప్రభుత్వ సిబ్బంది మీ ఇంటికి వస్తారని తెలిపారు. అలాగే అలాగే పునరావాసం కోసం నిర్వాసితులు వేరే ప్రాంతాల కోసం వెతుక్కుని సమయాన్ని వృధా చేసుకోవద్దని వివరించారు. అలాగే ఏటువంటి పుకార్లు నమ్మవద్దని కూడా అన్నారు. ఇది ఇలా ఉండగా నిర్వాసితులు తమకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం చెల్లిస్తున్న 2.85 వేల రూపాయలు ఏమాత్రం సరిపోదని, కనీసం 5 లక్షలు ఇంటి నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చెల్లమ్మ, సర్పంచ్ హేమంత్, ఎంపీటీసీ సభ్యుడు సాంబశివరావు, టిడిపినాయకులు ప్రకాష్ రావు, జనసేన నాయకులు నరేంద్ర, వైకాపా నాయకులు ఆవుల మరియాదాస్, సిపిఐ నాయకులు లంబు శ్రీనులు ఉన్నారు.

vsp - 12_vsp - 12.qxd 12/4/2025 11:30 PM Page 1






# పాడేరులో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయం ప్రారంభం

## - జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

పరిపాలన సౌలభ్యం కోసం జిల్లా పరిధిలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డీడీవో) కార్యాలయం పాడేరు కేంద్రముగా ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు . గురువారం పాడేరు జిల్లా కేన్ద్రంలో నూతనంగా నిర్మించిన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ( డీడీవో ) కార్యాలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు ఆర్డీవో కార్యాల్నయ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రములో 77 డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డీడీవో) కార్యాలయాలను ప్రారంబిస్తే అందులో పాడేరు కేంద్రముగా ఒక కార్యాలయమును ప్రారంబించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులుకి అల్లూరి సీతారామ రాజు జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు. ఈ కార్యాలయాల్లో పంచాయతీరాజ్



శాఖకు సంబంధించి డిడిఓ, డి ఎల్ పి ఓ, ఏపిడి, డ్వామా ఇతర అధికారులు సేవలందించనున్నారన్నారు. డివిజినల్ డెవలప్మెంట్ కార్యాలయాల ఏర్పాటుతో ప్రతి పంచాయతీ స్వయం ప్రతిపత్తి కలిగి స్వతంత్రంగా వ్యవహరిస్తూ ప్రజల అవసరాలను తీర్చగలమని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలను సమీకృతం చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేయవచ్చున్నారు. జిల్లాలో ఉన్నటువంటి వందల వేల ఎకరాలలో నాణ్యమైన పంటలు పండించడం ద్వారా అధిక ఆదాయాన్ని ఆర్జించడంతో పాటు భవిష్యత్తు తరాలకు మంచి వ్యవసాయ విధానాలను అందించిన వాళ్ళమవుతామన్నారు .గ్రామాలను సుసంపన్నం చేయుటకు గ్రామ సచివలయాలను బలోపేతం చేయుటకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రజలకు అందించుటకు ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయన్నారు. గ్రామ సచివాలయాలలో ఉన్నటువంటి సిబ్బందిలో అధికముగా ఈ ప్రాంతం వారే కాబట్టి స్థానిక వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ పంటలు సాగుచేసే విధానముపై అవగాహన ఉంటుంది కాబట్టి ప్రాంత రైతులతో మమేకమై ఉత్తమమైన సాగు విధానాలు అవలంబించేలా ప్రోత్సాహించాలన్నారుఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాడేరు ఎంపిపి సోనావాయి రత్నకుమారి, పాడేరు జడ్పిటీసీ కిముడు గాయత్రీ దేవి, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషా రాణి, డివిజనల్ పంచాయతీ అధికారి కే.పి.చంద్ర శేఖర్, డ్వామా పిడి విద్య సాగర్, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో మెగా పిటిఎం 3.0కు విస్తృత ఏర్పాట్లు

**గూడెం కొత్తవీధి. డిసెంబర్ 4, ప్రభాతవార్త**



జీకే వీధి మండలంలోని అన్ని పాఠశాలల్లో బుధవారం జరగనున్న మెగా పిటిఎం 3.0కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ ప్రతి పాఠశాలా ప్రాంగణంలో స్వాగత తోరణాలు, అలంకరణలు ఏర్పాటు చేసి పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబిస్తూ రంగవల్లులు, కళాప్రదర్శనలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా జీకే వీధిలోని కేజీబీవీ పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థినులు ఏర్పాటు చేసిన చిత్ర చట్రం" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మెగా పిటిఎం సందర్భంగా విద్యార్థుల ప్రగతి, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల పరస్పర చర్చలకు విస్తృత ఏర్పాట్లు చేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## మహిళా సంఘాలకు రెండో రోజు శిక్షణ

**రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త**



మహిళా సంఘాలు వ్యక్తి, కుటుంబం, గ్రామస్థాయిలో మరింత బలోపేతానికి చేయాల్సిన ఆశయాలపై శిక్షణ కార్యక్రమం రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాలయం అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన రెండో రోజు గురువారం జరిగింది. జిల్లాలో ఆరు మండలాల నుండి శిక్షణకు వచ్చారు. ఈ శిక్షణలో మహిళా సంఘ లీడర్లు నాయకత్వ బలోపేతం, లక్ష్య సాధనలో ముందుకు వెళ్లాలని ట్రైనర్లు కనకరావు, మధు వివరించారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సామాజిక భద్రత, ఆస్తుల సృష్టి, ప్రవర్తనలో మార్పులు, సుస్థిర జీవనోపాదుల సామర్థ్యల పెంపుపై శిక్షణ సాగింది. ప్రతీ రోజు అంశాలను విశ్లేషనాత్మకంగా వివరిస్తామని మధు అన్నారు. ఈకార్యక్రమంలో మండల సమాఖ్య లీడర్లు పప్పుల బాలమ్మ, సాగిన దేవి, ఎల్లం మంగ, ఏ. పి. యం లు రామాంజనేయులు, నీలి సూరిబాబు, సూర్యారావు, జి. ఆర్. కె. స్వామి, ఆరు మండలాల సీసీ లు, చింతూరు డివిజన్ ఎల్ సి సీ సీ, పాడేరు ఎల్ సి సీ సీ కంప్యూటర్ ఆపురేటర్లు, వి. ఓ లీడర్లు పాల్గొన్నారు.

## అమ్మిరేకుల ప్రత్యేక పంచాయితీ కావాలని అర్జీపై గ్రామసభ

**రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త**



మండలంలో బడదనాంపల్లి పంచాయితీలో ఏడు గ్రామాలు ఉన్నాయి. పంచాయితీ కేంద్రానికి దూరంగా ఉన్న అమ్మిరేకుల, కిమ్మల గడ్డ, కొత్తవీధి, ముర్లవారివీధి, గ్రామాలను కలిపి అమ్మిరేకుల ప్రత్యేక పంచాయితీ కావాలని ఐ. టి డి. ఎ.ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ కు గిరిజనులు అర్జీని ఇచ్చారు. దీనిపై గురువారం గ్రామసభ సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ అధ్యక్షతన జరిగింది. అమ్మిరేకుల కేంద్రంగా ప్రత్యేక పంచాయితీ కావాలని అధికారులకు గిరిజనులు గ్రామసభలో తెలిపారు. పంచాయితీ కేంద్రానికి దూరంగా ఉంటున్న ఈ గ్రామాల వారు సచివాలయం కు వెళ్లాలంటే కష్టంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు, ఏ. ఐ. సీసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఎంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, మాజీ ఎంపిటిసి దొడ్డంరెడ్డి చినతల్లి, గిరిజనసంఘం నేత సింగిరెడ్డి అచ్చారావు, ఎల్లం రాంబాబు, శివప్రసాద్, ఈరే లింగమ్మ, కార్యదర్శి చిరంజీవి, మూడు ప్రజలు పాల్గొన్నారు

## కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి: గాలి నరేంద్ర

**అనంతగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



పార్టీలో ఎన్నో ఏళ్ళు జెండా మోస్తూ పార్టీ బలోపేతానికి పనిచేస్తున్న నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర అన్నారు.పార్టీ అధికారంలో ఉందని పదవులకు ఆశపడి పార్టీలోకి వచ్చిన వైసిపి నాయకులను కొత్తూరు పంచాయతీ నాయకులకు సమాచారం ఇవ్వకుండా టిడిపి పార్టీలోకి చేర్చుకోవడం సరికాదని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర అన్నారు. మండలంలో గల కొత్తూరు పంచాయతీ కొత్తూరు గ్రామంలో బుధవారం మండల అధ్యక్షుడు సుబ్బారావు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం లో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొన్ను దొర, పరిశీలకులు శివరామకృష్ణలు శివలింగపురం గ్రామానికి చెందిన భీమవరపు గంగులు అతని అనుచరులను పార్టీలో ఆహ్వానించారని వారు తెలిపారు. పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా ఆయనను ప్రకటించారని ఇది ఎంతవరకు సమంజసం కాదని అన్నారు. ఎన్నో ఏళ్లగా పార్టీలో ఉంటు పార్టీ చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు తెలియ చేయడం జరుగుతుందన్నారు మండల కమిటీకు పంచాయతీ కమిటీ లకు సంప్రదించకుండా వైసిపి నాయకులను ఎలా పార్టీలో తీసుకుంటారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆలోచించి పార్టీ విధివిధానాలు ప్రకారం నడుచుకోవాలని అన్నారు గ్రామ కమిటీ అధ్యక్షులు దుంబరి కృష్ణ, ఉపాధ్యక్షురాలు దుద్దు ఈశ్వరమ్మ, సీనియర్ నాయకులు దుంబరి నాగేశ్వరరావు, శెట్టి వెంకటరావు, గాలి దేముడు,దుద్దు ఆనంద్ పాల్గొన్నారు

## పాడేరు ఘాట్లో కర్రల లోడుతో లారీ బోల్తా:ట్రాఫిక్ జామ్

**పాడేరు,డిసెంబర్4, ప్రభాతవార్త**



కర్రల లోడుతో మైదాన ప్రాంతానికి వెళుతున్న లారీ పాడేరు ఘాట్ కోమాలమ్మ అమ్మవారి మలుపు వద్ద లారీ అదుపుతప్పి బోల్తాపడింది.దీంతో లారీ ఉన్న కర్రలన్నీ కిందపడిపోవడమే కాకుండా లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోయింది.దీంతో పాడేరు ఘాట్ రోడ్డులో వాహన రాకపోకలు స్తంభించుకుపోయి ట్రాఫిక్ జామ్ అయింది.ఐతే డ్రైవర్,క్లీనర్ కు ఎటువంటి గాయాలు తగలకుండా బయట పడ్డారు. సుమారు రెండుగంటల వరకు పాడేరు ఘాటే లో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. బోల్తాపడిన లారీని ప్రక్కకు లాగడంతో ఘాట్ లో వాహనాలు రాకపోకలు యధావిధిగా తిరిగాయి.

## చలి ఉత్సవం జనవరి నాల్గవ వారానికి వాయిదా

**: ముఖ్యమంత్రి పర్యటన కారణంగా జనవరికి మార్పు: కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,డిసెంబర్4, ప్రభాతవార్త:**



విశాఖపట్నంలో ప్రతి సంవత్సరం జరిగే విశాఖ ఉత్సవం మరియు చలి ఉత్సవాల తేదీలలో మార్పు జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. విశాఖ ఉత్సవ, చలి ఉత్సవ ఈ రెండు ఉత్సవాలను కలిపి సైడ్ లైన్స్ లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్సవాలను వాస్తవానికి డిసెంబర్ చివరి వారంలో నిర్వహించాలని ప్రణాళిక రచించారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి అందుబాటులో ఉండకపోవడం వలన, ఈ ఉత్సవాలను వాయిదా వేస్తున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఉత్సవాలను జనవరి మాసంలో నిర్వహించాలని నిర్ణయించారు. డిసెంబర్ చివరి వారం నుంచి జనవరి చివరి వారానికి ఈ ఉత్సవాలు వాయిదా పడినట్లు, ఈ మార్పును ప్రజలు గమనించగలరని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బడదనాంపల్లి సర్పంచ్ దంపతులకు సన్మానం

**రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త**



బడదనాంపల్లి పంచాయితీ సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ, భర్త మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు దంపతులను గురువారం కొత్తవీధి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. దంపతులకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దొడ్డంరెడ్డి చిన్నతల్లి గోము వలసమ్మ, ముర్ల అప్పారావు, దొడ్డంరెడ్డి శ్రీరాములు, బోనం సత్తబాబు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ విడుదల

**: అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి పీ.బ్రహ్మాజీరావు**

**పాడేరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల విభాగం అమరావతి సంచాలకులు ఆదేశాలు అనుసరించి మార్చి2026 లో జరగనున్న పదవతరగతి పరీక్షలకు హాజరగు విద్యార్థుల కొరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్, సబెక్టుల వారీగా వివరణాత్మక షెడ్యూల్, ఎస్ఎస్ సి మార్చి 2026 టైమ్ టేబుల్ లీప్ యాప్ లో అప్లోడ్ చేయబడ్డాయనీ డిఇఓ గురువారం పేర్కొన్నారు. ఈ 100 రోజుల ప్రణాళిక విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని, నిర్మాణాత్మక సన్నద్ధతను పెంపొందించడానికి, ఉపాధ్యాయులకు వివిధ స్థాయిలలో ఉన్న విద్యార్థులపై వ్యక్తిగత దృష్టి పెట్టడానికి తయారు చేయబడిందన్నారు. ఇందులో సకాలంలో సిలబస్ పూర్తి చేయడానికి మరియు సిఎస్సి ప్రశ్నల నమూనా యొక్క కేంద్రీకృత అభ్యాసాన్ని నిర్ధారించడానికి అదనపు తరగతులు రూపొందించబడ్డాయి. ఈ 100 రోజుల ప్రణాళిక సి,డి గ్రేడ్ విద్యార్థులు (రైజింగ్ స్టార్స్) ఏబి గ్రేడ్ విద్యార్థులు (షైనింగ్ స్టార్స్) ఇరువురినీ దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిందన్నారు. కావున హెడ్ మాస్టర్లు అన్ని సబ్జెక్టుల యాక్షన్ ప్లాన్లను డౌన్లోడ్ చేసుకోవాలనీ డి ఈ ఓ ఆదేశించారు. ఈ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అన్ని మేనేజ్మెంట్ పాఠశాలల్లో (ప్రైవేట్ పాఠశాలలు తప్ప) ఈనెల 6వ తేదీ నుండి శనివారం నుండి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రతి డిప్యూటీ ఈ ఓ,ఎం ఈ ఓ తప్పకుండా ప్రతీ హెచ్ఎం ప్రతీ సబ్జెక్ట్ టీచర్ యాక్షన్ ప్లాన్ను డౌన్లోడ్ చేసుకునేలా, అనుసరించేలా చూసుకోవాలన్నారు. మెగా పీటిఎం సమయంలో ఈ ఎస్ఎస్సి 100 రోజుల కార్యాచరణప్రణాళికను తల్లిదండ్రులకు తెలియజేయాలని డిఇఓ బహ్మాజీరావు సూచించారు.

## సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



యుటిఎఫ్, ముంచంగి పుట్టు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ముంచంగి పుట్టు ఆధ్వర్యంలో గురువారం స్థానిక శారదా నికేతన్ పాఠశాలలో మండల మహాసభను అధ్యక్షులు ఎస్. రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అల్లూరి జిల్లా అధ్యక్షులు వి. మహేశ్వర రావు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులను టెట్ టెన్షన్ నుంచి మినహాయించాలని, ఐదేళ్ల తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులు అందరూ సర్వీస్లో కొనసాగాలంటే రెండేళ్లలో కచ్చితంగా అర్హత పరీక్షలో టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుండి రిటైర్మెంట్ తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు జారీచేసి ఉపాధ్యాయులను మానసికంగా ఆందోళనకు గురిచేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పి. దేముడు, ఎస్. కన్నయ్య, ఎం. ధర్మారావు, మండల కార్య వర్గం ఎస్. రాజు, ఎస్. గోపి, బి.త్రినాద్, జి సుబ్బారావు, రఘుమణి, పుండరీ, క్రిష్ణ, పద్మసేన్ పాల్గొన్నారు.

## విలువిద్యాలో రజిత పథకం సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందించిన

**పాడేరు,డిసెంబర్4 ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం అల్లూరి జిల్లాకు సంబంధించిన విలు విద్యా 42వ ఎన్ టి పిసి సబ్ జూనియర్ జాతీయ విలువిద్యా పోటీలలో రజిత పథకం సాధించిన విద్యార్థులు ప్రిన్సిపల్, కోచ్లతో, కలిసి తో కలిసి మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ను కలిసి మన జిల్లాకు సంబంధించిన అవార్డ్స్ వివరాలను తెలియజేశారు. అనంతరం 42వ ఎన్ టి పి సి సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని టీమ్ విభాగంలో రజత పతకాలు సాధించిన గిరిజన విలువిద్య క్రీడాకారులు మొదమాంబ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న సిహెచ్.మోహిత్ సాయి, అరకు స్పోర్ట్స్ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న వి.లలిత్ సాయి తేజ ,డిఎస్ డి ఓ జగన్మోహన్ కోచ్ లు అడపా సుధాకర్ నాయుడు, లకే సూరిబాబు,మరియు మొదమాంబ స్కూల్ ప్రిన్సిపల్ నాగమణి కలెక్టర్ ని కలసి ఈ నెల 10వ తారీకు నుంచి 18వ తారీకు వరకు హైదరాబాద్ లో జరగబోయే 32వ సీనియర్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే గిరిజన క్రీడాకారులు అల్లూరి ఆర్చరీ అకాడమీ పాడేరు లో శిక్షణ పొందుతున్న సొలగం సాంబ శివ, సి హిచ్ మోహిత్ సాయి, సోడే దేశయ్య మరియు అల్లూరి ఆర్చరీ అకాడమీ ఫౌండర్ కోచ్ అడపా సుధాకర్ నాయుడు కలెక్టర్ వారిని కలిసి ఆర్థిక సహాయం కోసం విన్నవించడం జరిగిందన్నారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మన రాష్ట్రానికి, మన జిల్లా కు, మీరు చదివే స్కూలుకు, మీ తల్లిదండ్రులకు, మరియు మీ గురువులకు మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ డి ఓ జగన్మోహన్, కోచ్ లు అడపా సుధాకర్ నాయుడు, లకే సూరిబాబు, మొదమాంబ స్కూల్ ప్రిన్సిపల్ నాగమణి కలెక్టర్ ని కలిసైనా వారిలో ఉన్నారు.

## ప్రతీ పేరెంట్స్ మెగా సమావేశానికి హాజరయ్యేలా చూడండి..

**- యం.పి.డి.ఓ.ఎల్. యాదగిరేశ్వరరావు**

**రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త**



ఐదో తేదీన మండలంలో అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ సమావేశానికి ప్రతీ పేరెంట్ తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఉపాధ్యాయులకు సూచిస్తున్నారు. తల్లిదండ్రులకు వారి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారో తెలియజేయడానికి ఈ సమావేశాలు ఒక వేదిక అని అన్నారు. పాఠశాలల్లో కావాల్సిన సదుపాయాలు, దాతలు సహకారం కూడా ఉంటుందన్నారు. పాఠశాలల అభివృద్ధికి సహకరించే దాతలను ఆహ్వానించాలన్నారు.

## వెదురు పెంపకం.. అడవులు పరిరక్షణ పై గ్రామసభ

**రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త**




వెదురు వనాలు పెంపకంలో పాటించాల్సిన పద్ధతులు అడవులు, వన్య ప్రాణులు అటవీ ఫలసాయం రక్షించు కోవటంపై గురువారం కొండపల్లి గ్రామంలో గ్రామసభ సర్పంచ్ కె. జగన్నాదం అధ్యక్షతన జరిగింది వెదురు వనాలు పెంపకం, అటవీ ఫలసాయ పరిరక్షణపై హైద్రాబాద్ నుండి వచ్చిన అధికారులు హారిక, సాయికృష్ణ అధికారులు ప్రజలకు సభలో అవగాహన కల్పించారు. 11 మందితో అటవీ వనరుల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుంజం జగన్నాదం, వార్డు మెంబర్లు రాజులమ్మ, సుజాత, చిన్నమ్మాయి, పీసా కమిటీ వెంకటేష్, హరికృష్ణ, ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు, ఏపియం రామాంజనేయులు, పంచాయితీ కార్యదర్శి హేమశ్రీ, వెలుగు సీసీ, బీట్ ఆఫీసర్ సూర్యప్రసాద్, సచివాలయం ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు

## రంపచోడవరంలో డి డి ఓ కార్యాలయం ప్రారంభం

**రంపచోడవరం, డిసెంబర్ 4 : ప్రభాతవార్త**



రాష్ట్రంలో పంచాయతీల పరిధిలో ప్రజలకు సత్వరమైన వివిధ రకాలైన సేవలు అందించే విధంగా డివిజన్ స్థాయిలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వారి కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్ ప్రోగ్రాం ద్వారా తెలిపారు. గురువారం రంపచోడవరం గ్రామంలోని డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వారి కార్యాలయం వర్చువల్ ప్రోగ్రాం ద్వారా ప్రారంభోత్సవానికి ఐటీడీఏ ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కే.కోటేశ్వరరావు, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిని యం. సావిత్రి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయితీ, రూరల్ డెవలప్మెంట్ కార్యాలయాలు ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే విధంగా రాష్ట్రంలో 77 డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె. కోటేశ్వరరావు నూతన కార్యాలయ భవనం లో వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని పట్టుకొని వేదమంత్రాలతో భవనం లోపలికి ప్రవేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ప్రసాద్,లక్ష్మణ్, కుమార్,సాల్మన్ రాజ్, కిషోర్, డిప్యూటీ ఎంపీడీవో వై. రాజు, ఉపాధి హామీ పథకం ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, అదేవిధంగా పంచాయతీ సచివాలయాలకు సంబంధించిన కార్యదర్శలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతలో వాహనదారులకు కౌన్సెలింగ్

**గూడెం కొత్త వీధి డిసెంబర్ 4, ప్రభాతవార్త**



మండల కేంద్రం వారపు సంత లో లైసెన్స్, సి బుక్, ఇన్స్యూరెన్స్,హెల్మెంట్స్ లేని వాహనదారులకు గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్ట ప్రకారం నేరమని ఇందుకు రూ.5000 వరకు జరిమాన విధించబడుతుందని. ప్రమాదాల సందర్భంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసివస్తుందని. మైనర్ల విషయంలో వాహన యజమానికి కూడా జరిమాన, కేసులు పడే అవకాశముందని తెలిపారు. వాహనాలకు ఎటువంటి కాగితాలు లేకపోయినా, అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. హెల్మెట్ ధరించడం ఆత్మరక్షణ కోసమేనని, హెల్మెట్ లేకుండా వాహనం నడిపి ప్రమాదాలకు గురికావోధని వాహనదారులకు తెలియజేశారు.

## ఇల్లు,భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం

**పాడేరుడిసెంబర్4, ప్రభాతవార్త**



అల్లూరు జిల్లా, జి.మాడుగుల మండలంలో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశాలమేరకు జాతీయ రహదారి 516 ఈ కి సంబంధించిన భూమి లేదా ఇల్లు నిర్మాణాలు కోల్పోయిన రైతుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని వారికి నష్ట పరిహారం అందే విషయమై గురువారం జి.మాడుగుల మండలం కులుపాడు, బలమానుసంక మరియు వరెగులపాలెం గ్రామాలను ఇంచార్జ్ ఆర్డిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏం. వి .ఎస్.లోకేశ్వరరావు, జి.మాడుగుల తాసిల్దార్ రాజకుమార్ కలిసి సందర్శించారు. జాతీయ రహదారి నిర్మాణంలో ఎవరెవరికి ఎంతెంత నష్ట పరిహారం రావాల్సి ఉందో వారికి సదరు పరిహారం ఇస్తూ, అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలియజేస్తూ, రహదారి నిర్మాణంలో ఏ విధమైన ఆటంకాలు కలిగించవద్దని గ్రామస్థులకు ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు, జి.మాడుగుల మండల పోలీస్ అధికారులు, మండల సర్వేయర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలి

**- అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**


**అరకులోయ, డిసెంబర్ 4, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లాలో సమర్థవంతంగా రక్తదాన శిబిరాలు విరివిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాలతో అధికారులు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని పాడేరు డివిజన్ పరిధిలో నేడు అరకులోయ మండలం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణం లో గురువారం అరకులోయ తహసిల్దార్ కే కుమారస్వామి, ఏ టి డబ్ల్యూ కే వెంకటరమణ,ఎం పి డి ఓ,ఎం ఈ ఓ ల సౌజన్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలోని రక్తపు నిలువలు పెంచాలని, అనేక మంది గర్భిణీలు, బాలింతలు, సికిల్ సెల్ ఎనీమియా రోగులకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడుతుందని, ప్రజలందరూ అవగాహన కలిగి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అపోహలను విడనాడి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. జిల్లాలో జిజిహెచ్ పాడేరు ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా అత్యవసర సమయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తం అందించబడుతుందని, రెడ్ క్రాస్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలందరూ రెడ్ క్రాస్ సొసైటీ కి సహకారం అందించాలని, అధికారులు ప్రోత్సహించాలని సూచించారు.ఈ రక్తదాన శిబిరంలో 25 యూనిట్లు రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో అరకు లోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి ఐ )హిమగిరి, మండలం విద్యాశాఖ అధికారి వి త్రినాధ్ రావు, ఈ వో పి ఆర్ డి, డాక్టర్ రాఘవేంద్ర, రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాట్రన్ మెంబర్ బోర్రా నాగరాజు,జిల్లా సభ్యులు టి ప్రసాద్ నాయుడు, ఆర్ ఐ శంకరరావు, సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొండేలి మాజీ సర్పంచ్ కిముడు నారాయణ నాయుడు ఆకస్మిక మృతి

**పాడేరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గొండేలి మాజీ సర్పంచ్ కిముడు నారాయణ నాయుడు గురువారం తన స్వగ్రామంలో ఆకస్మికంగా మృతి చెందారు.గొండేలి గ్రామంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. నారాయణ నాయుడు పార్థివా దేహం వద్ద పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు,కుటుంబ సభ్యులు తదితరులు నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలియజేశారు.మాజీ సర్పంచ్ నారాయణ నాయుడు ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాజు అన్నారు.మాజీ సర్పంచ్ నారాయణ నాయుడు మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి సంతాపం నాగరాజు తెలియజేశారు.

## దత్తసాయి మందిరంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



శృంగవరపుకోట,డిసెంబర్4,ప్రభాతవార్త

ఎస్.కోటలోని దత్తసాయి మందిరంలో పీఏసీఎస్ చైర్మన్ జీఎస్. నాయుడు సహకారంతో గురువారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ శ్రీనివాసరావు,ఎసై చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తులకు దత్తసాయి ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా ముందుగా నారాయణ సేవ కార్యక్రమం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

## డ్రగ్స్ అలవాటు పడితే జీవితాలే నాశనం అవుతాయి ..డీ.ఎస్.పి

బొబ్బిలి డిసెంబర్ 4 ప్రభాతవార్త



నేటి విద్యార్థులు డ్రగ్స్ అలవాటు పడితే మీ జీవితాలతో పాటు మీ కుటుంబాలు నాశనమవుతాయని బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి అన్నారు. డిబజి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభ్యుదయ సైకిల్ ర్యాలీ రాజా కాలేజ్ నుంచి వేణుగోపాలస్వామి ఆలయం వరకు చేస్తూ సీఐ కె సతీష్ కుమార్ సారథ్యంలో విద్యార్థులతో భారీ సమావేశం వేణుగోపాలస్వామి గుడి దగ్గర ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడారు నేటి యువత డ్రగ్స్ గంజా అలవాటు చేసుకుని తమను తన కుటుంబాలను తన చేతితో నాశనం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మేము చిన్నపాటి నుంచి గ్రామ శిక్షణతో విద్యాభ్యాసం అభ్యసించి నేడిక్ అదే క్రమశిక్షణతో మేము జీవనం సాగిస్తున్నామని అన్నారు. సంబీకార్ వేణుగోపాల్ రావు. అభ్యుదయ స్కూల్ ప్రిన్సిపాల్ చింత శారద. మానవ హక్కుల ప్రతినిధి గోన మానస. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు. అభిమాని ఫౌండేషన్ అధ్యక్షుడు రాజగోపాల్ నాయుడు ఎస్సై రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## నందిగాంలో క్రీడా సామాగ్రి పంపిణీ



తెర్లాం, డిసెంబర్ 04, ప్రభాతవార్త

మండలంలోని గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందిగాం నందు మండల విద్యాశాఖధికారి జె.త్రినాథ్‌రావు అధ్యర్యంలో వివిధ పాఠశాలలకు ప్రభుత్వ వారు సరఫరా చేసిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కిట్స్ ను ఉపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కిట్స్‌లో క్యారం బోర్డ్,క్రికెట్ కిట్టు, టెన్నికోయిట్ రింగ్స్, బ్యాట్మింటన్ బాల్స్, బ్యాట్లు, వాలీబాల్ కిట్,బరువులు చూసే యంత్రము, చెస్ కిట్టు, బాల్ బ్యాడ్మింటన్ బాల్స్, నెట్, సాఫ్ట్ టెన్నిస్ బాల్స్, యోగా మాట్స్, కబాడీ ప్యాడ్స్ మొదలగు క్రీడా పరికరాలను ఆయా పాఠశాలలకు వారి ఇండెంట్ ప్రకారము సరఫరా చేయడము జరిగింది. ఈ క్రీడా పరికరాలు ఉపయోగించి వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులకు వివిధ క్రీడలను నేర్పుకోనెలా అవకాశం కల్పించాలని కోరడమైనది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కోట శ్రీధర్ రావు ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.త్రినాథ్ సిఆర్పీలు పాల్గొన్నారు మండలంలో గల అన్ని క్లస్టర్ పాఠశాలలకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన ఈ పరికరాలను వారి పరిధిలో గల వివిధ పాఠశాలలకు పంపిణీ చేయవలసినదిగా సదరు క్లస్టర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అందరిని కోరారు.

## గరివిడిలో ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు

గరివిడి డిసెంబర్ 4 ప్రభాత వార్త



స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలు స్థానిక సహాయ్ పార్కులో సహాయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో ఘనంగా జరిగాయి. సహాయ పార్కు లో ఉన్న ఘంటసాల విగ్రహానికి ఎస్ ఎం ఎస్ యూనిట్ హెడ్ వాకాడ గోపి, సహాయ్ సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు,ఏ .ఎస్.శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు వి వి ఎస్ ఎస్ ఎన్ గుప్తా ,కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ , సహాయ్ సంస్థ ప్రతినిధులు శివుకు కాంతారావు, బడిగంటి సీతారాం,మేడరమెట్ల వెంకటేశ్వరరావు ,పెక్కి శ్రీను,బి.చంద్రశేఖర్,పాల్గొన్నారు.

## వాతావరణం మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయి..డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్..



శృంగవరపుకోట,డిసెంబర్4,ప్రభాతవార్త

ప్రస్తుతం వస్తున్న వాతావరణ మార్పులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవరావు తెలిపారు.గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్-1,ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్లైమిట్ చేంజ్ గ్లోబల్ ఎకనామిపై చూపుతున్న ప్రభావాలు గురించి కార్యక్రమం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాళ్ళలో వాతావరణంలో మార్పులు కారణంగా ముందు ముందు ఎటువంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అంతేకాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1,పీఓ భాస్కరరావు,డా.శ్రీలక్ష్మి,దివ్య, లక్షణ్,పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు ప్రజలను, అధికారులను భయంభ్రాంతులు చేస్తున్నారు : సర్పంచ్ ఈశ్వర్ రావు


రామభద్రపురం ,డిసెంబర్4,ప్రభాతవార్త



రామభద్రపురం మండల కేంద్రము మేజర్ పంచాయతీ లో పనులు చేయకుండా ఇతర కార్యక్రమలు చేపడుతూ విధులు నిర్లక్ష్యంగా నిర్వర్తిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, కనీసం పంచాయతీ ఈఓకు కూడా తెలియపర్చకుండా విధులకు గైర్హాజరు కావడం, పంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్య ధోరణితో ప్రవర్తిస్తూ దళిత సర్పంచ్ అయినందున నన్ను కూడా అవమాన పరిచే విధంగా మాట్లాడడం చాలా దారుణమని స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం ఉదయం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈఓ పి.సూర్యారావుతో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021లో మా పాలకవర్గం ఏర్పడిన తర్వాత అప్పటి వరకూ ఉన్న 4వేల రూపాయల వేతనాన్ని దపదపాలుగా పెంచుతూ ప్రస్తుతం 9,800రూపాయిలు వేతనం చెల్లిస్తున్నామని, వారిపై పనిభారం పడకుండా పారిశుద్ధ్య కార్మికులను కూడా మరో ముగ్గురిని నియమించామని తెలిపారు. కాంటాక్ట్ లేబర్ అయిన వీరు వెంటనే విధులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్య నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.సరిగా విధులను నిర్వహించే వారిని పంచాయితీకి నియమించాలని కాంట్రాక్టర్‌కు, ఎటువంటి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరవుతున్న 15మందికి నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు.


## బాధిత మహిళకు అండగా "ఐద్వా" నాయకులు ..!

సాలూరు డిశంబర్ 4 ప్రభాతవార్త :



సాలూరు పట్టణానికి చెందిన ఒక మహిళ ఇటీవల తనను మినిస్టర్ పీఏస్ ఇంకా కుమారుడు వేధింపులకు గురి చేశారని ఆరోపిస్తూ జిల్లా పోలీస్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.అలాగే కేసునమోదు చేసినప్పటికీ నేటికీ అరెస్ట్ చేయకపోవడం పట్ల ఐద్వా నిరసన వ్యక్తం చేస్తున్నదని ఇరువురిని అరెస్ట్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఆర్.శ్రీదేవి, బిలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం భాదిత మహిళ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఐద్వా ఉపాధ్యక్షులు ఎం.గౌరమ్మ పాల్గొన్నారు.


## బాల్య వివాహాలు చట్టవిరోధం:ఎంపీపీ లక్ష్మి



బొబ్బిలి డిసెంబరు 4 ప్రభాతవార్త

బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని బొబ్బిలి ఎంపీ ఎస్ లక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ వివో విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలన వీఆర్వోలు కార్యకర్తలు . ఆరోగ్య సిబ్బందిపై బాధ్యత ఉందని అన్నారు. బొబ్బిలి మండల స్థాయి బాలివివాహాల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలపై వచ్చే అనర్థాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు మహిళా పోలీసులు వీఆర్వోలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.


## ఎంపీపీ అత్తకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే జోగారావు



బలిజిపేట డిసెంబర్ 4 ప్రభాతవార్త

విజయనగరం మెడికవర్ ఆస్పత్రిలో ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండలం ఎంపీపీ సభ్యులు గుడివాడ నాగమణి అత్తగారు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విజయనగరం మెడికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్న ఆమె గురువారం ఉదయం తుది శ్వాస విడిచిన విషయాన్ని వారి కుటుంబ సభ్యులు ద్వారా తెలుసుకున్న పార్వతీపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆసుపత్రికి చేరుకొని మాతృమూర్తి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, ఎంపీపీ భర్త గుడివాడ జగన్ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన విషయానికి చింతిస్తూ వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎం.వి.జి.ఆర్ కళాశాల, పెన్నాంట్ టెక్నాలజీస్ అవగాహన ఒప్పందం



### పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

విజయనగరం, డిసెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి

పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడానికి, విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఎం.వీ.జీ.ఆర్ కళాశాల, పెన్నాంట్ టెక్నాలజీస్ ల మధ్య గురువారం పరస్పర అవగాహన ఒప్పందం జరిగింది. ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో పెన్నెంట్ టెక్నాలజీస్, సి.హెచ్.ఆర్.ఓ కంప్లైయన్స్ హెడ్ రవి వర్మ దాట్ల, ఎం.వీ.జీ.ఆర్ కళాశాల డైరెక్టర్ పి. ఎస్. సీతారామ రాజు, ఎం.వీ.జీ.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. ఎం. సి. శేఖర్ ఎం.వీ.జీ.ఆర్ కళాశాల శిక్షణ అండ్ ప్లేస్మెంట్స్ డీన్ డా.ఎం.సునీల్ ప్రకాష్ ఇతర డీన్లు, హెచ్‌ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు. పెన్నెంట్ టెక్నాలజీస్ క్రమం తప్పకుండా సాంకేతిక సెషన్లను నిర్వహిస్తుందని, శిక్షణ ఇంటర్న్షిప్ అవకాశాల ద్వారా రియల్-టైమ్ ఎక్స్పోజర్ను అందిస్తుందని పెన్నెంట్ టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో జన సైనికులు పోటీ చేయాలి



దత్తరాజేరు డిసెంబర్ 4 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి 35 గ్రామ పంచాయతీలో జనసైనికులు పోటీ చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలు పడాల అరుణమ్మ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మర్రపుసురేష్ తెలిపారు కోమటిపల్లి గర్భం రోడ్డు జంక్షన్ కళ్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షులు చప్ప అప్పారావు ఉమ్మడి విజయనగరం జిల్లా కార్యనిర్వాకస్ కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆత్మీయ కలయిక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ అధ్యక్షుడు చప్ప అప్పారావు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో జన సైనికులు కూటమి పార్టీనాయకులకు. ఎన్నికల్లోకష్టపడి పనిచేసే అభ్యర్థులుగెలిచిన తర్వాత కూటమి నాయకులు జన సైనికులకు గ్రామాల్లో గాని మండలంలో గాని ప్రాధాన్యత ఇవ్వటం లేదని కనీసం మీటింగులకైనా చెప్పడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ మరియు ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని మనము నిలబడ్డామంటే ఎదుటి మనిషికి భయం పుట్టాలని అప్పుడే ఎన్నికల్లో రాణించటానికి అవకాశం ఉంటాది అన్నారు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు పాటించి 15 సంవత్సరాలలో పార్టీ రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు వస్తాదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం జనసేన పార్టీ మండల అధ్యక్షులు మనకాల జగన్నాథం పాల్గొన్నారు.

## ఎరువులు లేని సేంద్రియ వరి పంట ప్రజల ఆరోగ్యానికి రక్షణ

గరివిడి డిసెంబర్,4 ప్రభాత వార్త



ఎరువులు లేని సేంద్రియ పద్ధతి లో పండించిన వరి పంట తో ప్రజల అనారోగ్యానికి ఎంతో మేలు సమకూరుతుందని చీపురుపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు ఎన్. కోటేశ్వరరావు అన్నారు. మండలం లోని కొండ లక్ష్మీ పురం లో 2025 ఖరీఫ్ సీజన్ కి సంభందించి వరి పంట పై పొలం బడి నిర్వహించారు. శాస్త్రీయ పద్ధతిలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఏ విధంగా సాధించాలి అనే అంశాలను వివరించారు.వరి పంట పై పొలం బడి నిర్వహించారు. కోత ప్రయోగం చేపట్టారు. రైతులను ఉద్దేశించి కోటీశ్వరరావు ప్రసంగించారు. వాయు,నీటి,భూమి కాలుష్యం తగ్గేందుకు గాను సేంద్రియ పద్ధతిలో వరి పంటపండించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో గరివిడి మండల వ్యవసాయ అధికారి పక్కి ప్రసాద రావు, కొండ లక్ష్మీ పురం సర్పంచ్ పాండ్రంకి కామేశ్వర రావు, ఆత్మ బిటి ఎం కృష్ణా రావు, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించకుంటే పోరాటానికి మేం సిద్ధం : వర్కర్స్



సాలూరు డిశంబర్ 4 ప్రభాతవార్త

సాలూరు పట్టణ పురపాలిక సంఘంలో నిధులు లేవనే నెపంతో సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆరోపించింది. అందులో భాగంగా గురువారం మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు కార్మికుల సమస్యలపై కమీషనర్ టిటి రత్నకుమార్‌తో చర్చలు జరిపారు. ఆయన మాట్లాడుతు సర్కార్ ప్రతినెల కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు చెల్లించాకే పర్మనెంట్ ఉద్యోగుల జీతాలు చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు పక్కన పెట్టారన్నారు. అందువలన ఈ సమస్యలు పరిష్కారం చేయలేదంటే డిసెంబర్ 15 తర్వాత కార్మికులు చేపట్టే ఆందోళనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని క్లారిటీ ఇచ్చారు. యూనియన్ నాయకులు రవి శంకర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్ని పాఠశాలలో మెగా పేరెంట్స్ డే వేడుకలు

లక్క వరపు కోట డిసెంబర్ 4, ప్రభాతవార్త




నేడు వివిధ ప్రైమరీ అప్పర్ ప్రైమరీ ఉన్నత పాఠశాలలో జరగబోవు మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి 1 అండ్ 2 సిఎచ్ కుర్మా రావు శ్రీనివాస్ లు. ఒక ప్రకటనలో తెలిపారు .ఆనాటి వేడుకలలో స్కూల్ కాంప్లెక్స్ కమిటీ చైర్మన్ లు ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్న 12 .30 గంటల వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరగబోవు మెగా పేరెంట్స్ డే వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించుకునేలా ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఎల్ కోట మోడల్ స్కూల్‌లో జరిగే సమావేశం లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొనున్నారని ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు ఈ సమావేశం కి సంబందించిన ఆహ్వాన పత్రికలు పేరెంట్స్ కి స్కూల్ కమిటీ సభ్యులు ముక్యలు అందరికి ఇప్పటికే అందజేసినట్లు కొట్యాడ జడ్పీ హై స్కూల్ ఎచ్ ఏం జామి అప్పలనాయుడు తెలిపారు.

## జాతీయస్థాయి టెన్నికాయిట్ క్రీడాకారునికి సత్కారం..



చీపరుపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం పెదనడుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుకుంటున్న ఇందు అనే క్రీడాకారిని జాతీయ స్థాయిలో టెన్నికాయిట్ చాంపియన్షిప్ పోటీల్లో సత్తా చాటినందుకు చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం విద్యార్థిని ఘనంగా సత్కరించారు. పాఠశాలలో చదువుకుంటున్న కిలారి ఇందు జాతీయస్థాయి టెన్నికాయిట్ చాంపియన్షిప్ పోటీలలో ప్రతిభను చాట డాన్ని అభినందిస్తూ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలి రెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు తదితరులు క్రీడా కారునికి సత్కరించి అభినందించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులను జాతీయ స్థాయి వరకు పోటీలలో పాల్గొనే విధంగా శిక్షణ ఇచ్చిన పిఈటి రామారావును ప్రశంసించారు. నియోజకవర్గం నాయకులు బెల్లాన త్రినాథ, పిసిని శ్రీను, ఎంపీటీసీ ఆదినారాయణ, రాము, కోచ్ రామారావు, స్కూల్ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువలో సుపరిపాలన, అభివృద్ధి: రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి మల్లిక్ నాయుడు

చీపురుపల్లి, డిసెంబర్ 4,ప్రభాతవార్త



డిడిఓ కార్యాలయాల ప్రారంభంతో ప్రజలకు మరింత చేరువలో అభివృద్ధి సుపరిపాలన సాధ్యపడుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు.గురువారం నాడు చీపురుపల్లి లోని డిడిఓ కార్యాలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. డిడిఓ కార్యాలయం ప్రారంభంతో చీపురుపల్లి డివిజన్ పరిధిలోని ప్రజలకు అభివృద్ధి, పరిపాలనా సేవలు మరింత చేరువ కానున్నాయి అన్నారు. అధికారులు సకాలంలో స్పందించి ప్రజల సమస్యలను త్వరితగతను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిడిఓ కే.హంసుందర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, దన్నాన రామచంద్రుడు, కే త్రిమూర్తుల రాజు, జనసేన నాయకులు విసనగిరి శ్రీనివాసరావు, డివిజన్ పరిధిలోని ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు రద్దు చేయాలి



కొమరాడ డిసెంబర్ 4 , ప్రభాత వార్త

గిరిజనులకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం అని ప్రభుత్వం ఒక వైపు చెబుతున్న వేలాది రూపాయలు విద్యుత్ బిల్లులు గిరిజనులకు వస్తున్నాయని సిపిఎం పార్టీ నాయకులు సాంబమూర్తి అన్నారు. గురువారం కొమరాడ విద్యుత్ శాఖ ఏఈ రమణకు ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు. తక్షణమే గిరిజన గ్రామాలలో ఉన్న వారందరికీ విద్యుత్ బిల్లులు రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకురాలు ఇందిరా పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన

దత్తరాజేరు డిసెంబర్ 4 ప్రభాతవార్త



మండల పరిధిలో గల పప్పల లింగాలవలస వీరసాగరం గ్రామం మధ్య కోటి 20 లక్షల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, మండల టిడిపినాయకులు గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సహకారంతో నిధులు మంజూరు చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎన్నో గ్రామాలకు రహదారి సౌకర్యాలు కల్పించలేదని కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసి గ్రామాల్లో తారు రోడ్డులు వేశారన్నారు. మండల క్లస్టర్ ఇంచార్జ్ మిత్తిరెడ్డి ఈశ్వరరావు చెల్లూరు సత్యారావు ముకుందరావు మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ కాంట్రాక్టర్ మనోహర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిద్దాం..



### జిల్లాలో స్క్రబ్ టైఫస్ వైరస్ కేసులు లేవు -అదనంగా ధాన్యం తీసుకుంటే చర్యలు తప్పవు -జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత -చెరకు రైతుల సమస్యలపై ప్రత్యేక సమావేశం పెట్టాలి :రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖామంత్రి కొండపల్లి

విజయనగరం, డిసెంబరు 4,(ప్రభాతవార్త ప్రతినిధి

విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా నేటి తరాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. విద్యార్థులకు నైతిక విలువలను బోధించడంతోపాటు ఫోక్సో తదితర చట్టాలపైన, డ్రగ్స్ వల్ల కలిగే దుష్పలితాలపైనా బాలురకు అవగాహన కల్పించాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలను బాలికలకు వివరిచాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలవద్ద సిసి కెమేరాలను ఏర్పాటు చేయాలని, పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు.మంత్రి అనిత మాట్లాడుతూ అధికారులు ఖచ్చితమైన వివరాలతో నివేదికలను తమకు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రాజెక్టులు, నీటి పారుదలకు సంబంధించిన పలు అంశాలుపై చర్చించాల్సి ఉందన్నారు. ఎంఎల్‌సిలు డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు, ఇందుకూరి రఘురాజు, కావలి గ్రీష్మ, ఎంఎల్‌ఏలు కోండ్రు మురళీమోహన్, బేబీ నాయన, లోకం నాగమాధవి, పూసపాటి అదితి విజయలక్ష్మి, డిసిసిబి ఛైర్మన్ కిమిడి నాగార్జున, బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ పలు ప్రజా సమస్యలను, తమ నియోజకవర్గాలకు చెందిన అంశాలను ప్రస్తావించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## నేడు మెగా పేరెంట్స్ సమావేశం విజయవంతం చేయండి



కొమరాడ డిసెంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ సమావేశాన్ని మండలంలో అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించాలని కొమరాడ మండల విద్యాశాఖ అధికారి జె.నారాయణస్వామి అన్నారు. ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులంతా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కౌశలం పరీక్షలకు అనూహ్య స్పందన

వేపాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని గ్రామ సచివాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కౌశలం (వర్క్ ఫ్రం హెూం) పరీక్షలకు విద్యార్థినీ విద్యార్థుల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఇంటి వద్దనే పనిచేసే విధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శ్రీకారం చుట్టారు. ఆ మేరకు విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో వర్క్ ఫ్రం హెూం పరీక్షలకు నమోదు చేసుకున్న విద్యార్థులు ఆయా సచివాలయాలకు పరీక్షలు రాసేందుకు హాజరవుతున్నారు. ఉదయం ఒకరికి మధ్యాహ్నం ఒకరికి చొప్పున పరీక్షలు నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులు పరీక్షలు రాస్తున్న సమయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని స్థానికులు హడావిడి లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించాలని, పరీక్ష మధ్యలో ఆగిపోయిన వారికీ రీషెడ్యూల్ చేయాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి..



పార్వతీపురం, డిసెంబర్4, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గురువారం పార్వతీపురం మండలం అడ్డాపుశీల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శివలింగానికి పాలాభిషేకం, క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, రాష్ట్రానికి అభివృద్ధి చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్యంగా రాష్ట్ర ప్రజలు, నా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గ అభివృద్ధి చేయడానికి పూర్తిస్థాయి శక్తిసామర్థ్యాలు నాకు ఇవ్వాలని ఆ భగవంతుని వేడుకున్నానని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పర్యాటక అభివృద్ధికి కృషి చేయండి..మంత్రిని కోరిన జనసేన నియోజకవర్గ ఇంచార్జి

కురుపాం, డిసెంబర్4ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో ఉన్న ముఖ్యమైన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని పర్యాటక శాఖ మంత్రికి కలిసి వినతి పత్రాన్ని ఎస్టీ కమిషన్ మెంబర్, జనసేన కురుపాం నియోజకవర్గ ఇంఛార్జి కద్రక మల్లేశ్వరరావు ఇచ్చి కోరారు. నియోజకవర్గ పరిధిలో గుమ్మలక్ష్మీపురం కుశ జలపాతం, గుమ్మలక్ష్మీపురం పార్కు, కొమరాడ మండలం గుంప దేవస్థానం,జాకూరు వ్యూ పాయింట్, తెగలపాడు, జొప్పంగి, వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు రిజర్వాయర్ (రబ్బర్ డాం) ప్రాంతాలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దేలని మంత్రి కి కోరినట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఈ ప్రదేశాలన్నిటినీ స్వయంగా సందర్శిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## గర్భాం కూడలి వద్ద జంగిల్ క్లియరెన్స్



మెరకముడిదాం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలో గర్భామ్ మూడు రోడ్లు కూడలి వద్ద బుధ రాయవలస ఎస్సై జె.లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు నివారించే కార్యక్రమంలో భాగంగా జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. రోడ్డుకి ఇరువైపులా స్టాపర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మైనర్ డ్రైవింగ్, మితిమీరిన వేగంతో వాహనాలను నడపడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా ఎస్.వి.ఆర్.కె.పట్నాయక్ బాధ్యతల స్వీకరణ

మెరకముడిదాం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ ఎంపీడీవోగా ఎస్.వి.ఆర్. కె.పట్నాయక్ బాధ్యత స్వీకరించారు. ఈయన అనకాపల్లి జిల్లా చోడవరం మండలం నుండి పదోన్నతి పై ఇక్కడికి రావడం జరిగింది. మండల ఉపాధ్యక్షులు తలచుట్ల హరిబాబు, మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది డిప్యూటీ ఎంపీడీవోను సాదరంగా ఆహ్వానించారు. కార్యదర్శి విశ్వనాథం, సిబ్బంది పాల్గొన్నారు.

## బులోరా ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో మృతి వ్యక్తి



పాచిపెంట, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలో జాతీయ రహదారి పనుకువలస మలుపు వద్ద బులోరా ద్విచక్ర వాహనం నీఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం మృతి చెందిన ఏ వినోద్ కుమార్ మక్కువ మండలం కవిరిపల్లి గ్రామం, ప్రస్తుతం పాచిపెంట మండలం చెరుకుపల్లిలో కుటుంబంతో నివాసం ఉంటున్నారని, భార్య పిల్లలు ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతుడు సాలూరు డాబా హెూటల్లో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినట్లు హెచ్సీ కృపారావు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి పీఎం కొరకు తరలించారు.

## తంగుడుబిల్లి రైతుల భూ సమస్యను పరిష్కరించాలి: మంత్రి అనితను కోరిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

నెల్లిమర్ల, డిసెంబర్ 4, ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, రాష్ట్ర హెూం మంత్రి అయిన వంగలపూడి అనితకు విజ్ఞప్తి చేశారు. విజయనగరం కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆ గ్రామ రైతులతో కలిసి మంత్రి అనితను కలిశారు. అక్కడే ఉన్న జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు, జిల్లా కలెక్టర్ రామసుందర రెడ్డిలకు కూడా సమస్యను వివరించారు. తమ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు మంత్రి అనితకు ఫిర్యాదు చేశారు. సుమారు 150 రైతు కుటుంబాలకు సంబంధించిన భూమికి సరైన రెవెన్యూ రికార్డులు లేకపోవడంతో, వారికి చట్టబద్ధమైన వారసత్వ బదిలీ జరగడం లేదని ఎమ్మెల్యే నాగమాధవి మంత్రికి వివరించారు. రైతుల ఆవేదన ను విన్న మంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి ఈ విషయంపై సానుకూలంగా స్పందించి సమగ్ర దర్యాప్తు చేపట్టి, రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు...



కురుపాం, డిసెంబర్4ప్రభాతవార్త.

స్థానిక షిర్డీసాయి ద్వారకామాయి ఆలయంలో శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు ధర్మకర్త కోరో రమాబాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభీశేఖాలు, నామసంకీర్తనలతో భజనలు చేశారు. మద్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కురుపాం పరిశర ప్రాంతాల్లో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. సాయిసత్సంఘం సభ్యులు , పాల్గొన్నారు.


VIZIANAGARAM MUNICIPAL CORPORATION

e-Proc.short NIT No.1269/39/E/TO/2025-26, Dt.04-12-2025

Repairs of Traffic Signal Lights, CC Road under General funds

Est Cost Rs. 12.70 Laksh

| | |
|---|---|
| Download start date & time | Dt.05-12-2025 from 3.30 P.M. |
| Download end date & time | Dt.15-12-2025 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.15-12-2025 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.15-12-2025 upto 4.30 P.M. |

Contact Nos. 9849908295, 9849907020.
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER



## ఏలియన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ఇచ్ఛాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త: ఏలియన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గవలాపు ఉమాశంకర్ అధ్యక్షులుగా, లాభాల వెంకట రమణ కార్యదర్శిగా, చాట్ల లోహిదాస్ ఉపాధ్యక్షులుగా, ఆశి రవి ఉప కార్యదర్శిగా, పసుపురెడ్డి ఢిల్లీ కోశాధికారిగా, పీ.లోహిదాస్ ఉప కోశాధికారిగా, బత్తుల వెంకట రమణ, మద్ది బాలకృష్ణ, శ్రీనివాస్ సాహు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాజీ అధ్యక్షులు లోపింటి నరసింహమూర్తి అధ్యక్షతన ఎలియన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.

## వికలాంగులకు దుప్పట్లు, పళ్లు పంపిణీ



ఇచ్ఛాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త: స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ప్రాంగణంలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి పది మంది వికలాంగులకు దుప్పట్లు, పళ్లు, ఆర్థిక సహాయాన్ని అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సేవ పరమాత్ముని సేవ వంటిదని, అటువంటి వారిని సత్కరించడం ఆనందించదగ్గ విషమని, కనుక ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి విద్యాసంస్థల హైస్కూల్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, దివ్యాంగుల ప్రతినిధి సి.హెచ్.మాధవి పాల్గొన్నారు.

## గ్రీగ్స్ పోటీలలో సత్తా సాటిన రామకృష్ణాపురం



జలుమూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త మండలంలోని జడ్పీహెచ్ఎస్ రామకృష్ణాపురం విద్యార్థులు గ్రిగ్స్ పోటీలలో తన సత్తా నిరూపించుకున్నారు. గత నెల 28, 29 తేదీలలో ఏపీఎంఎస్ కరవంజిలో మండల స్థాయి గ్రిగ్స్ పోటీలు జరిగాయి. మండలంలోని అత్యధిక షీల్డ్స్‌ను (5 బహుమతులు) సాధించి పెట్టారు. సీనియర్ విభాగంలో బాలురు వాలీబాల్‌లో ద్వితీయ స్థానం, బాలికల వాలీబాల్‌లో ద్వితీయ స్థానం, జూనియర్ బాలుర విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానం, జూనియర్ బాలికల విభాగంలో కోకో, కబాడీ ద్వితీయ స్థానం పొందారు. ఈ విజయాలతో జడ్.పి. హెచ్.ఎస్ రామకృష్ణాపురం విద్యార్థులు నియోజకవర్గస్థాయిలో జరిగే గ్రిగ్స్ పోటీలకు ఎంపికైనట్లు పి.డి నందిగాన గణపతిరావు పేర్కొన్నారు. మొదటిసారిగా నియోజకవర్గస్థాయికి గ్రిగ్స్ పోటీలలో ఎంపిక కావటం ఎంతో శుభ పరిణామమని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పాఠశాల స్థాపించిన నాటి నుండి ఎంతవరకు పి.డి పోస్ట్ లేకపోవడమే. ఇటీవల 2025 డీఎస్సీల ద్వారా కొత్తగా పి.డిలు రావడం, ఉన్న గ్రౌండ్‌లోనే అతి తక్కువ కాలంలో విద్యార్థులకు తర్ఫీదునిచ్చి ఈ విజయాలకు కృషి చేశారని హెచ్ఎం ఈశ్వరరావు పేర్కొన్నారు. ఈ విధంగా ఎంపిక కావడం పట్ల సర్పంచ్ ప్రతినిధి రేగానా శ్యాంసుందర్ ప్రధానోపాధ్యాయులకు, పి.డికు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందించారు. మండల స్థాయిలో ఈ పోటీలను ఇంత చక్కగా గిగ్స్ పోటీలను నిర్వహించడానికి మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు తమ వంతు కృషి చేశారు.

## హిందూ సమ్మేళన పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, డిసెంబర్ 4 ప్రభాతవార్త : రణస్థలంలో ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆవరణలో శనివారం సాయంత్రం 4 గంటలకు స్కూల్ డైరెక్టర్ ఎన్.తేజ ఆధ్వర్యంలో జరుగనున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో హిందూ బంధువులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిన్నింటి వెంకట భానోజీనాయుడు, డీజీఎం ఆనందరావు, వెలిచేటి సురేష్ కుమార్, మాతా అప్పారావు, వెలుగు ఏపిఎం మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, డిసెంబర్ 4 ప్రభాతవార్త భామిని మండలంలో శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు జిల్లా ముఖద్వారం పైడిభీమవరం వద్ద ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గురువారం ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ గురజాపు రాము, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పారదర్శకతతో అమలు చేయాలి

### గ్రామ స్థాయిలో మెరుగైన సేవలు..డిడిఓ కార్యాలయాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్



శ్రీకాకుళం, డిశంబరు 4 ప్రభాతవార్త డివిజన్ స్థాయిలో ప్రభుత్వ పథకాలు పారదర్శకతతో అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఆయన వర్చువల్‌గా చిత్తూరు జిల్లా నుంచి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు సమీకృత చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యాలయాలు ఉండటం వలన మరింత ఫలితాలు సాధించాలన్నారు. పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా అధికారులు ఉండాలని ఆదేశించారు. ఎలాంటి సిఫార్సులు లేకుండా అధికారులు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ఐటి విభాగం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గ్రామ స్థాయిలో మెరుగైన సేవలు అందించేందుకు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తదితర మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో పర్యవేక్షణకు ఈ కార్యాలయం కీలకంగా మారుతుందన్నారు. ఈ శాఖలో ఎన్నో ఏళ్లగా పదోన్నతులు లేక ఎక్కడ పోస్టింగ్ పొందాతే అక్కడే పదవీ విరమణ చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. టెక్కలి డివిజన్‌లో డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. మరింత దగ్గరగా ప్రజలకు సేవలందించేందుకు ఈ కార్యాలయం ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. శ్రీకాకుళం డివిజనల్ అభివృద్ధి అధికారి అరుందతీ దేవి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిఎల్డీఓగా పదోన్నతి కల్పించినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయంను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ గురువారం జిల్లాలో మూడు డివిజన్ ల్లో మూడు డిఎల్డిఓ కార్యాలయాలను ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా నుండి వర్చువల్‌గా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 77 డిఎల్డీఓ కార్యాలయాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు చెప్పారు. గ్రామాల్లో పరిపాలన, అభివృద్ధి రెండు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో మూడు డిడిఓ వచ్చినందు వలన పరిపాలన, అభివృద్ధి రెండింటి వలన అధికారులకు పర్యవేక్షణ సులభతరం అవుతుందన్నారు.

## నేటి ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్ రద్దు

సీతంపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త భామిని మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతున్న కారణంగా ప్రతీ శుక్రవారం సీతంపేట ఐటిడిఎలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఐటిడిఏ ఇంచార్జ్ పీవో పవార్ స్వప్నిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించి వినతులు ఇవ్వడానికి ఐటిడిఏకు రావద్దని తెలిపారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



కోటబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త: స్థానిక కొత్తమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నౌగాపు నాగరాజుచే సంతబొమ్మాళి మండలం వల్లే వలస మా బడి స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆర్థిక సాయంతో గురువారం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రెడ్డి సూరిబాబు మాస్టర్, ఇప్పిలి అప్పన్న, శివారెడ్డి, మాజీ వార్డు సభ్యులు నౌగాపు సుశీల తదితరులు ఉన్నారు.

## పటిష్టంగా నిర్మాణాలు చేపట్టండి : డిఐఈఓ నాగేశ్వరరావు



వీరఘట్టం, డిసెంబరు 4 ప్రభాతవార్త స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదుల నిర్మాణాలను పటిష్టంగా చేపట్టాలని డీఐఈఓ వై.నాగేశ్వరరావు సూచించారు. గురువారం ఆయన కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈ తరగతి గదుల నిర్మాణం వల్ల విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన చెబుతూ, నిర్మాణాల విషయంలో రాజీ పడొద్దని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కళాశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల నైపుణ్యం ఏ విధంగా ఉందో ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు విద్యాభివృద్ధిపై పలు సూచనలు చేశారు. ఈనెల 5 వ తేదీన జరగబోయే మెగా పిటిఎం ఏ విధంగా నిర్వహించాలో ప్రిన్సిపాల్‌కు తెలిపారు. కళాశాల పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయనతోపాటు ప్రిన్సిపాల్ డి జి ఎస్ వి త్రినాథ కూడా ఉన్నారు.

## పెండింగ్ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలి

### మండల గ్రామ, వార్డు సచివాలయ అధికారి బి.కృష్ణారావు



పాతపట్నం, డిసెంబర్ 4 ప్రభాతవార్త: పాతపట్నం మండలంలోని గంగువాడ గ్రామ సచివాలయాన్ని గురువారం మండల గ్రామ వార్డు సచివాలయ అధికారి బి.కృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని రికార్డులను, సిబ్బంది హాజరు, సచివాలయ పనితీరును ఆయన పరిశీలించారు. ముఖ్యంగా సచివాలయ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ సర్వేల పురోగతిపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో అందాలంటే సర్వేలు కీలకమని, పెండింగ్‌లో ఉన్న సర్వేలను ఎటువంటి జాప్యం లేకుండా వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. సచివాలయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సిఆర్ఎంటిఎస్



జలుమూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త జలుమూరు మండలంలో పనిచేస్తున్న సిఆర్ఎంటిఎస్ తమ ఉద్యోగ భద్రత, 2016, పి ఏ బి అనుసరించి 2019, మార్చి నెల నుండి ఈరోజు వరకు వేతనాలలో మాకు ఎటువంటి వేతనాలు పెరిగే మార్పు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగరీత్యా తమకు పని భారం పెరిగినప్పటికీ ఆర్థికంగా అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నట్లు, అందుకు తగ్గ సమాన పనికి సమాన వేతనం అందక చాలీచాలని జీతాలతో ఆయా కుటుంబాలు తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం చేకూర్చాలని మండల రెవెన్యూ అధికారి జె.రామారావుకు, మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావుకు గురువారం వినతిపత్రంను అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేకూర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఆర్ఎంటిఎస్ కోశాధికారి డిల్లేశ్వరరావు, వైకుంఠరావు, రవికుమార్, మాధవి, సరస్వతి, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలతోనే గుర్తింపు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త: ఉపాధ్యాయులకు సేవలతోనే గుర్తింపు లభిస్తుందని హెచ్ఎం పి.హేమలత అన్నారు. బూర్జపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవలందించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కృష్ణకుమార్, శ్రీనివాసరావు, గిరిచంద్ర మోహన్, రేఖ, గిరిజకుమారి, వెంకటరమణలను గురువారం ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ



కంచిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త కంచిలి మండల కేంద్రం, రైల్వే స్టేషన్ బస్ స్టాండ్ దగ్గర మండల జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ ఇప్పిలి కృష్ణారావు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా గురువారం కోటి సంతకల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్ధి, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేత రత్నాల సారధి చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ, మునకల వీరయ్యస్వామి, పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దర్శించుకుని తిరుపతి వెళుతున్న అయ్యప్ప స్వాములు



ఆమదాలవలస, డిసెంబర్ 4 (ప్రభాతవార్త) ఆముదాలవలస నుండి శబరిమల ఒకటో తేదీని బయలుదేరిన అయ్యప్ప స్వాములు పంబా నదిలో స్నానం చేసి శబరిమలలో వెలసిన అయ్యప్ప స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని గురువారం ఎర్నాకులంలో బయలుదేరి తిరుపతిలో వెలసిన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వెళుతున్నారు. శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పలు పుణ్యక్షేత్రాలు దర్శించుకుని వస్తారని ఆముదాలవలస అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ కర్త తమ్మినేని విద్యాసాగర్ (తంబి) తెలిపారు. ఈ దర్శన కార్యక్రమంలో సిల్లా మల్లికార్జునరావు స్వామి, అన్నెపు సురేష్ స్వామి, నాగరాజు స్వామి, ముద్దాడ గోవిందరావు స్వామి, కె.వి.రమణమూర్తి స్వామి, రేగాన సత్యనారాయణ స్వామి, వెంకన్న స్వామి, గోండు రమణమూర్తి స్వామి, వెంకటరమణ స్వామి ఉన్నారు.

## పోలీసుల ముమ్మర తనిఖీలు



కోటబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాల్లో కిరాణా దుకాణాలు, షాపులలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు గురువారం చేపట్టారు. ఈ మేరకు మండలంలోగల నిమ్మాడ, నిమ్మాడ జంక్షన్, తిలారు రోడ్డు, జాతీయ రహదారిలో పలు దుఖానాల్లో ఏఆర్ నుంచి వచ్చిన డాగ్ స్కాడ్స్‌తో నిషేధిత మద్దుపదార్థాలైన గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల కోసం ఈ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ శంకరరావు తదితరులు ఉన్నారు.

## గిరిజన ప్రాంతాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలి



సీతంపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త: గిరిజన ప్రాంతాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు డిమాండ్ చేశారు. గురువారం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో రహదారులు, త్రాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలని స్పష్టం చేశారు. ఏజెన్సీలో గత 15సం.గా ఏనుగులు సమస్య వలన రైతులు పంటలను ధ్వంసం చేస్తూ ఆర్థికంగా నష్ట పరుస్తున్నాయని, వాటిని తరలించే ప్రయత్నం చేయాలని తెలిపారు. సీతంపేట మండలంలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బంది నియమించి, రైతులకు సంబంధించి విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, రైతు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉండాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో గతంలో ఎప్పుడో నిర్మించిన చెరువులు చెక్ డ్యాం మరమ్మత్తులు చేపట్టి నీటి వనరులను రైతులకు పంటపొలాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా జవహర్ నవోదయ నమూనా పరీక్ష




శ్రీకాకుళం, డిసెంబర్ 4 ప్రభాతవార్త: కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశాలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు నమూన పరీక్షను ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను గురువారం నిర్వాహకులు విడుదల చేశారు. నవోదయ పాఠశాల ప్రవేశం కొరకు ప్రధాన పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు, చిన్న వయస్సులో పోటీ పరీక్షలపై భయాన్ని తొలగించేందుకు ఈ నమూనా పరీక్ష దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 7వ తేదీన శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు సమీప ప్రాంతాల్లో ప్రధాన పరీక్షకు తీసిపోని స్థాయిలో అదే సమయ పాలన, ప్రశ్నాపత్ర సరళితో ఈ నమూనా పరీక్ష జరగనుందని తెలిపారు. ఇందు కోసం హాల్ టికెట్ పొంది కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో 7వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు హాజరవ్వాలని, 11:30కు పరీక్ష ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం శ్రీకాకుళం గొంటి వీధిలో గల విద్యాధరి కళాశాల, పాతపట్నం కోర్టు దగ్గర గల మహేంద్ర జూనియర్ కళాశాల, పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక శివాజీ నగర్ మథర్ థెరిసా విద్యాలయం, టెక్కలిలో శ్రీ విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల, సోంపేట పాత ఎస్బిఐ వీధిలో వి.వి.కే శిశు మందిర్ హై స్కూల్‌లలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మరి కొద్ది రోజుల్లో జరగనున్న నవోదయ పాఠశాలల ప్రవేశ పరీక్షకు ఎక్కువ మంది విద్యార్థులు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో వారి సన్నద్ధతకు మరింత తోడ్పాటు అందించే విధంగా ఈ నమూనా పరీక్షను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని భవిష్యత్ పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజలకు అభివాదం చేసిన నారా లోకేష్




సీతంపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ గురువారం సీతంపేటలో ప్రజలకు అభివాదం చేశారు. శుక్రవారం బామినిలో నిర్వహించే మెగా పేరెంట్ సమావేశానికి హాజరు అవుతున్న తరుణంలో గురువారం రాత్రి సీతంపేట మీదుగా కాన్వాయ్‌లో వెళ్తుండగా ఆయనను సీతంపేట బస్టాండ్ కూడలి వద్ద పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు ఆయనను కలిసే ప్రయత్నం చేశారు. వెంటనే కాన్వాయ్‌ను ఆపి కార్యకర్తలు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.



విశాఖపట్నం అసిస్టెంట్ సేల్స్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మర్రిపాటి హరీష్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాదిన రామారావు
ప్రభాతవార్త-కంచిలి

శ్రీకాకుళం వార్త



## మా కుటుంబానికి చెందిన భూమిలో వైసీపీ సర్పంచ్ జులుం

### ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు



రాజాం, డిసెంబర్ 4 ప్రభాతవార్త రేగిడి మండలం బూరాడ గ్రామానికి లుకలాపు నారాయణమ్మకు చెందిన భూమిలో వైసిపి నాయకులు జులుం చేస్తున్నారని నారాయణమ్మ కుమారుడు శంకర్రావు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంలో కుమారుడు మాట్లాడుతూ గత 42 సంవత్సరాలు నుండి మా భూమిని సాగు చేసి అనుభవిస్తుంటే ఇప్పుడు మా గ్రామ వైసీపీ నాయకులు ఆ భూమి ప్రభుత్వానికి చెందినదని చెప్పడం సరిపోదని తెలిపారు. 1982లో అప్పటి ప్రభుత్వం మా కుటుంబానికి 75 సెంట్లు విస్తీర్ణం కలిగిన భూమిని కేటాయించింది. ఈ భూమి కూడా ఖాతా నెంబర్ 352 సర్వే నంబర్ 642, 0.75 సెంట్లు విస్తరణంలో కేటాయించిందని తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడు ఈ భూమిని గ్రావెల్స్ వేసి చదును చేసుకుంటే గ్రామానికి చెందిన వైసిపి సర్పంచ్ ఇది ప్రభుత్వం మీది కాదు అని మాపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇదంతా మాపై కక్షతో చేస్తున్నాడని బాధితుడు వాపోతున్నాడు. ఈ భూమిపై రెవెన్యూ అధికారులు ఎటువంటి అభ్యంతరం పెట్టకపోయినా గ్రామ సర్పంచ్ మాత్రం అడ్డుపడుతున్నారు. ఈ భూమి విషయంలో ఏమి చేయలేక డోలామయంలో పడి ఉన్నావని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ భూమి విషయంలో రెవెన్యూ అధికారులు స్పందించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

## డివిజనల్ స్థాయి గ్రిక్స్‌లో సత్తా చాటిన ఎం.సున్నాపల్లి బాలికలు



సంతబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త సంతబొమ్మాళి మండలం ఎం సున్నాపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన బాలికలు డివిజనల్ గ్రిక్స్‌లో సత్తా చాటారు. నందిగాం మండలం లఖిదాసుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన డివిజనల్ స్థాయి సీనియర్, జూనియర్ విభాగాలలో జరిగిన ఖోఖో పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారు. గ్రిగ్స్ మీట్స్‌లో సత్తా చాటిన మా విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఖోఖో సీనియర్ మరియు జూనియర్ విభాగాలలో విజేతలుగా నిలిచి మెడల్స్ మెమంటోలును తెచ్చి మా పాఠశాల ప్రతిష్టను చాటారని ప్రధానోపాధ్యాయులు జీవీస్ శాస్త్రి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థులను పి ఈ టి రాజులరెడ్డిలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## పాతపట్నం నీలకంఠేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.26,496లు



పాతపట్నం, డిసెంబర్ 4 ప్రభాతవార్త: స్థానిక శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయ హుండీని గురువారం అధికారుల పర్యవేక్షణలో లెక్కించారు. సహాయ కమిషనర్ వారి ఆదేశాల మేరకు జరిగిన ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో టెక్కలి గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి టి.పి మనస్వి పర్యవేక్షకులుగా వ్యవహరించారు. గత 8 నెలలకు గాను భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.26,496లు ఆదాయం లభించిందని ఆలయ ఈవో టి.వాసుదేవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజావేదిక ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



వీరఘట్టం, డిసెంబరు 4 ప్రభాతవార్త పాలకొండ నియోజకవర్గంలోని భామినిలో ఈనెల 5వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటించనున్న సందర్భంగా గురువారం ప్రజావేదిక ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. భామిని మండలం ఏపీ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో జరుగనున్న మెగా పేరెంట్స్ టీచర్ మీట్‌కు సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి నారా లోకేష్ బాబు హాజరవుతున్న సందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లను చేశారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, డిసెంబర్ 4 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. ఆయన మండలంలోని సంచాం గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. రైతులకు సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. వ్యవసాయ శాఖ ఏడీ వి.శ్రీనివాస్, తహసీల్దార్ ఎస్.కిరణ్ కుమార్, ఎంపీడీఓ ఈశ్వరరావు, వ్యవసాయాధికారి విజయ్ భాస్కర్, పైడిభీమవరం పీఏసీఎస్ చైర్మన్ దంతులూరి సుశీలమ్మ, కూటమి నాయకులు పిషిణి జగన్నాధం నాయుడు, డీజీఎం ఆనందరావు, పిన్నింటి వెంకట భానోజీ నాయుడు, రౌతు శ్రీనివాసరావు, జీరు గురునాద్ రెడ్డి, కోరాడ వెంకటరమణ, గొర్లె శ్రీహరి, పీఏసీఎస్ సీఇఓ గిరి బుచ్చి రంగనాధ్, ఏఎంసీ డైరెక్టర్ మహంతి అనంత్, పిఏసీఎస్ డైరెక్టర్ మీసాల గిరి, దన్నాన రవీంద్ర పాల్గొన్నారు.

## కుమార్తె ఆచూకీ కోసం ఆమెది అంతులేని ఆవేదన




కోటబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త ఆ వృద్ధురాలి ఆవేదన అసంచలమైనది. అందరినీ కోల్పోయి ఆఖరికి ఎప్పుడో దూరమైన కుమార్తె అయిన తన తోడు నీడ అవుతుందేమోనని ఆశ. వివరాల్లోకి వెళితే మండలం పట్టుపురం గ్రామానికి చెందిన బారికి లక్ష్మికి చెందిన కుమార్తె అయిన కరుణమ్మ (వివాహిత) కొన్నేళ్ల క్రితం మతమార్పిడి పేరుతో ఇల్లు వదిలి మరో మహిళతో కలిసి అదృష్టమైంది. అయితే అప్పట్లో తమకు చెప్పకుండా కుటుంబాన్ని వదిలి వెళ్ళిపోయిందని బాధతో ఎటువంటి ఫిర్యాదులు చేయలేక పోయారు. కాలక్రమేణా వృద్ధాప్యం మీద పడడం భర్త పోతయ్య ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో అనాదిగా మిగిలిన ఈ వృద్ధ లక్ష్మి తోడు కోసం నేడు కుమార్తె ఆచూకీ కోసం ప్రాకులాడుతుంది. మానసికంగా కూడా ఆమె అదుపు తప్పుతోంది. ఈ తరుణంలో ఆమె కోటబొమ్మాళి ప్రకాష్‌నగర్ కాలనీలో తమ బంధువుల సహాయంతో నివాసం ఉంటుంది. ఇప్పటికైనా కుమార్తె ఆచూకీ దొరికితే ఆఖరి క్షణాల్లో తనకు తోడుగా ఉంటుందేమోనని ఆమె ఆక్రందన వ్యక్తం చేసింది. అయితే ఇప్పుడు కన్నప్రేగు, నిస్సహాయ స్థితిలో దిక్కు తోచని పరిస్థితిలో బిడ్డ కోసం ఆమె తపిస్తున్న వైనం అందరినీ ఆలోచింప చేస్తుంది.

## రాష్ట్ర మంత్రి లోకేష్‌ను కలిసిన జగన్నాధంనాయుడు




రణస్థలం, డిసెంబర్ 4 ప్రభాతవార్త భామిని మండలంలో శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని జిల్లా ముఖద్వారమైన పైడిభీమవరం వద్ద గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు కలిశారు.

## యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



సంతబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త సంతబొమ్మాళి మండలం యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. సంతు మరి ఆదర్శ పాఠశాలలో గురువారం కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు. యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులుగా కానూరు ఆనందరావు, అధ్యక్షులుగా ఎర్నాగుల సింహాచలం ఎన్నికయ్యారు. అలాగే సహాధ్యక్షులుగా సంకు రాజుకుమార్ చదువుల మాలతీలు ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా గౌడ్ మోహనరావు, కోశాధికారిగా మూల రమణలు ఎన్నికయ్యారు. అలాగే ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బడగల వెంకటగిరి, మహిళా కమిటీ కన్వీనర్‌గా దుంగ జయలక్ష్మి, సిపిఎస్ కమిటీ కన్వీనర్‌గా వంజరాపు సీతంనాయుడు, అకడమిక్ కమిటీ కన్వీనర్‌గా సడగాన గురునాథ్‌లు ఎన్నికయ్యారు. అలాగే వీరితో పాటు 12మంది జిల్లా కౌన్సిలర్లను కూడా ఎన్నుకున్నారు. నూతన కమిటీకి ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు విద్య సామర్థ్యాలపై పరీక్ష



కంచిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త అర్జునాపురం గ్రామం ఎంపీపీ పాఠశాలలో విద్యార్థుల విద్య సామర్థ్యాలు పరీక్షించుటకు పరీక్షా బృంద సభ్యులు సీఆర్‌పీ గోరిబిడ్డి వాసుదేవరావు, డైట్ విద్యార్థిని బి.హారిక, హెచ్ఎం బుడ్డెపు కామేష్ రెడ్డి అద్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. పరీక్షా బృందం సంతృప్తి చెందినది. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గౌరినాయుడు, వాలంటీర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

5-12P8exfHMNWJQE.qxd:5-12P8exfHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1



# రెండేళ్ల 'గ్యారంటీ' ప్రజాపాలన

**ఉచిత బస్సు ప్రయాణం: రూ.8,402 కోట్లు,**

**రూ.500కు గ్యాస్ సిలిండర్: రూ. 700 కోట్లు**

**200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు: రూ.3,438 కోట్లు**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూళ్లు: రూ.15,600 కోట్లు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** మార్పు దిశగా ప్రజా ప్రభుత్వం అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి గ్యారంటీ ఇచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్దిదారులకు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించింది. ఈ మేరకు వివరాలను తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలన్నీ రాష్ట్రంలో కోటికిపైగా కుటుంబాలకు గ్యారంటీగా ఆర్థిక చేయూతను అందించాయి. ఫ్రీ బస్ పథకంతో మహిళల సాధికారతకు అడుగులు పడ్డాయి. గ్యాస్ సిలిండర్స్‌పై సబ్సిడీతో మహిళలకు బండ భారం తగ్గింది. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచడంతో పేదల ఆరోగ్యానికి మరింత భరోసా లభించింది. 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ అందించటంతో పేద కుటుంబాలు కరెంటు బిల్లుల భారం నుంచి ఉపశమనం పొందారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. గడిచిన రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రజాపాలన కొనసాగుతుంది. ఆర్థికపరమైన కష్టనష్టాలున్నా ఇచ్చిన మాటను నిలుపుకునేందుకే ప్రాధాన్యతను ఇస్తోంది. ప్రభుత్వం కొలువుదీరిన 48 గంటల్లోనే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని మహిళలు, ఆడబిడ్డలు, ట్రాన్స్ జెండర్లు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తు న్నారు. సగటున రోజుకు ఏకంగా 34.32 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించు కుంటున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ నాటికి రూ.8,402 కోట్లు మహిళలు ఆదా చేసుకున్నారు. చదువు కోసం దూర ప్రాంతా లకు వెళ్లే బాలికలకు ఈ పథకం ఎంతో ఊరటనిచ్చింది. బాలికల స్కూల్, కాలేజీల్లో డ్రాప్ అవుట్ అయ్యే శాతాన్ని తగ్గించింది. ఉపాధి కోసం ఊర్లు దాటి వెళితే సగం జీతం బస్ ఛార్జీలకే పోతుందనుకునే సగటు మహిళకు ఫ్రీ బస్ పథకం వెన్నుదన్నుగా నిలిచింది. రోజువారీగా పనులకు వెళ్లి సంపాదించుకునే మహిళలకు డబ్బులు ఆదా చేసుకుంటున్నారు. పని చేసుకునే మహిళల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తో ంది. పేదింటి మహిళలకు గ్యాస్ ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం సబ్సిడీ గ్యాస్ పథకాన్ని ప్రారంభించింది. రూ.500లకే గ్యాస్ సిలిండర్ను అందిస్తుంది. మిగతా మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తోంది.

ఇప్పటివరకు రాష్ట్రంలో 42.90 లక్షల కుటుంబాలు గ్యాస్ సబ్సిడీతో లబ్ధి పొందుతున్నారు. వీరి పేరిట చెల్లించాల్సిన దాదాపు రూ.700 కోట్ల సబ్సిడీని ప్రభుత్వమే భరిస్తోంది. అంతమేరకు నెలనెలా భారం తగ్గి సదరు పోగు చేసుకున్న డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగిస్తున్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే గృహ వినియోగదారులందరికీ జీరో బిల్లులు జారీ చేసింది. దీంతో దాదాపు 52.28 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గింది. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు రూ. 3438 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి భారీ పథకాలు అమలు చేసింది. ఎకరానికి రూ.12 వేల చొప్పున రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ పంపిణీ చేసింది. మొత్తం 1,57,51,000 ఎకరాలకు 69,86,548 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నిధులు జమ చేసింది. ఈ ఏడాది వానాకాలం పంటలకు రికార్డు వేగంతో రైతు భరోసా నిధులు పంపిణీ చేసింది. గతంలో ఎన్నడూ లేనంత వేగంగా కేవలం 9 రోజుల్లోనే రూ.8,744 కోట్లు జమ చేసింది.

తెలంగాణ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద, లబ్ధిదారుల ఖాతాల్లో రెండు విడతల్లో రూ.6,000 చొప్పున డబ్బు జమ చేసింది. 2025 జనవరి 26 నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చింది. సన్న ధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రతి క్వింటాల్ కు రూ. 500 అదనంగా బోనస్ రూపంలో ప్రభుత్వం అందిస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు అమ్మిన రైతులకు మద్దతు ధరకు అదనంగా బోనస్ చెల్లించింది. దీంతో రాష్ట్రంలో సన్నరకాల వరిసాగు విస్తీర్ణం పెరిగింది. ఈ సీజన్లో ఇప్పటికే సన్నాలు అమ్మిన రైతులకు రూ.314 కోట్ల బోనస్ చెల్లించింది. రైతులకు ఒకేసారి రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేసింది. ఏకంగా 25.35 లక్షల మంది రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది. తొలి ఏడాదిలోనే రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసింది. ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమల్లోకి తెచ్చింది. లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపడుతుంది. ఇండ్లు మంజూరైన వారికి మహిళ సంఘాల ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తున్నారు. నిధులను నేరుగా దశలవారీగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తుండటంతో నిర్మాణాలు పుంజుకుంటు న్నాయి. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏండ్ల నుంచి కలలగన్న తమ సొంత ఇండ్లలోకి గృహ ప్రవేశాలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఈ ఏడాది ప్రతి శాసనసభా నియోజకవర్గానికి 3,500 చొప్పున రూ.22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే మూడు లక్షలకు పైగా ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇండ్లకు రూ.3,200 కోట్లకు పైగా నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. ఏళ్ల తరబడి అడవుల్లో ఉంటూ గూడు సరిగాలేని ఐటీడీఏల్లోనూ ఇందిరమ్మ సొంతింటి కలలు నెరవేరాయి. చెంచులు నివసించే ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారంలోని నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల పరిధిలోని 10 వేల మంది చెంచులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయటం చారిత్రాత్మక నిర్ణయం. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంచింది. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు ధైర్యంగా కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకుంటున్నాయి. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా గుర్తించిన 1835 రకాల జబ్బులకు వైద్యం చేయించుకునే వెసులబాటు ప్రభుత్వం కల్పించింది. గుండె, కాలేయం, కిడ్నీ జబ్బులు, అవయవ మార్పిడి లాంటి ఖరీదైన చికిత్సలు ఇప్పుడు పేదలకు అందుబాటులోకి వచ్చాయంటే ప్రజా పాలన వల్లనే సాధ్యమైంది. మునుపటిలా వైద్యం కోసం బాధితులు ఎక్కువ సమయం నిరీక్షించ కుండానే దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోపే ఆరోగ్య శ్రీ ట్రస్టు ద్వారా ఆమోదం పొందే వ్యవస్థను తయారు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం 78 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటికి ప్రభుత్వం రూ.15,600 కోట్ల బడ్జెట్ కేటాయించింది.

## మేడిగడ్డ ఏడో బ్లాక్ పూర్తిగా తొలగించాల్సిందే

**మూడు బ్యారేజీల డిజైన్లు, టెస్టుల రిజల్ట్స్‌కు అనుగుణంగానే కాళేశ్వరం పునరుద్ధరణకు ప్రీబిడ్ సమావేశం**

**హైదరాబాద్, డిసెంబరు4,ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజిలో కుంగిపోయిన ఏడవ బ్లాక్‌తోపాటు, భవిష్యత్‌లో కుంగిపోయేందుకు అవకాశం ఉన్న బ్లాక్‌లను తొలగించి పునర్నిర్మాణం చేయాలని గురువారం ఇఎన్‌సి జనరల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రిబిడ్ సమావేశంలో తెలంగాణ ఇరిగేషన్‌శాఖ, ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటీ నిర్ణయానికి వచ్చారు. టెస్టుల రిజల్స్‌కు అనుగుణంగా డిజైన్లు కాళేశ్వరం బ్యారేజీల రిపేర్లపై సంస్థలతో ప్రీబిడ్ మీటింగ్ టెస్టులను సీడబ్ల్యూపీఆర్ఎస్ చేస్తుందని అధికారులలో స్పష్టత వచ్చింది. ఐఐటీతో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏర్పడే సంస్థకు మరమ్మతు బాధ్యతలు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికారసంస్థ సూచనలకు సాంకేతిక ఫైనాన్సియల్ బిడ్స్ దాఖలుచేసిన ఆర్వీ అసోసియేట్స్ ఐఐటీ మద్రాస్ జెవికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కూడా చర్చజరుగుతోంది. మేడిగడ్డ ఏడో బ్లాక్‌పైనా చక్రాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించి ప్రైస్‌బిడ్లను దాఖలు చేసిన సంస్థలతో ఇఎన్‌సి జనరల్ కీలక సమావేశం నిర్వహించారు. బ్యారేజీల రిపేర్లకు సంబంధించిన సాంకేతిక అంశాల చిక్కుముడులను సంస్థలు లేవనెత్తాయి. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి పునరుద్ధరణ డిజైన్లను ఇచ్చేందుకు నీటిపారుదలశాఖ 'ప్రయోజనవ్యక్తీకరణ' ఇవో ద్వారా మరమ్మతులు చేయడానికి టెండర్లు పిలిచారు. ఐదు సంస్థలు తమ ప్రయోజన వ్యక్తీకరణ కోసం బిడ్స్ వేయగా అందులో నుంచి మూడు సంస్థలు ఆర్వీ అసోసి యేట్స్ ఐఐటీ మద్రాస్ స్పెయిన్‌కు చెందిన ఐప్రీసస్ జాయింట్ వెంచర్, పోలవరం డయాఫ్రమ్ వాల్ డిజైన్ చేసిన ఆఫ్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డీఎంఆర్ ఆర్టీఎం ఇంట్రప్లాన్ సిగ్మా జేవీలకు ఇరిగేషన్ శాఖ ప్రైస్= బిడ్లను ఆహ్వానిస్తూ నిర్ణయం తీసుకుంది. డిజైన్లతో పాటు ఆయా బ్యారేజీలకు టెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్ కూడా చేయాలా అని సంస్థలు ప్రశ్నించాయి. అయితే, టెస్టులు చేయాల్సిన అవసరం లేదని, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ కావాల్సిన పరీక్షలను చేస్తుందని అధికారులు సంస్థలకు సూచించారు. ఆ ఇన్వెస్టిగేషన్స్ ఫలితాలకు అనుగుణంగా బ్యారేజీలకు పునరుద్ధరణ డిజైన్లు ఇవ్వాల్సి ఉంటుందని సంస్థలకు క్లారిటీ ఇచ్చారు. ఈవోఐ నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టుగా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ డిజైన్లు ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. టెక్నికల్ క్వాలిఫికేషన్ ఉంటేనే, ప్రైస్‌బిడ్లతో రిక్వెస్ట్‌ఫర్‌ప్రపోజల్ బిడ్లను ఈ నెల 12న ఓపెన్ చేయనున్నారు. అయితే, ప్రైస్ బిడ్లు తక్కువ రేటుకు కోట్ చేసిన సంస్థలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా.. అన్ని సాంకేతిక అర్హతలు ఉన్న సంస్థకే రీహాబిలిటేషన్ డిజైన్ల బాధ్యతలను అప్పగించాలని అధికారులు భావిస్తున్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయడం తగదు

**లోక్‌సభలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు 2010 ఆగస్టు 23కు ముందు నియమితులైనవారు టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలని ఆదేశించడం తగదని లోక్‌సభలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉపాధ్యాయుల సమస్యలను గురువారం పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు. 2010 ఆగస్టు 23కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు అకస్మాత్తుగా టెట్ పరీక్షను తప్పనిసరి చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. దీని వల్ల లక్షలాది ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయడం పూర్తిగా అన్యాయం, వారి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉందని అన్నారు. అలాగే వేలాది సీనియర్ ఉపాధ్యాయుల భవిష్యత్ సంక్షోభంలో పడుతుందని సభదృష్టికి తీసుకొచ్చారు. ఉపాధ్యాయుల హక్కులను రక్షించడానికి కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే ఆర్‌టిఇ చట్టం- 2009, ఎన్‌సిటిఇ చట్టం -1993 లలో తగిన సవరణలు చేయాలని డిమాండ్ చేశారు.



సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో పర్యటించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు

## ప్రజావసరాలకే పరిశ్రమ భూములు

**సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పర్యటన**

**సంజీవరెడ్డినగర్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** పరిశ్రమ భూములను ప్రజల అవస రాలకే ఉపయోగించాలని, మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీని వాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం సనత్‌నగర్‌లోని ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఎమ్మెల్సీ నవీన్‌రావు, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వేంకటేష్ యాదవ్‌లో కలిసి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కాలక్రమేణా జనాభా పెరగడం, నగరం విస్తరిస్తున్న క్రమంలో పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించడం జరిగిందన్నారు. అయితే ఆయా పరిశ్రమల భూములను అతి తక్కువ ధరలకు బడా వ్యక్తులకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు.

ఒక్కో ఎకరం 6.31 కోట్ల రూపాయలకే దత్తం చేయాలని చూస్తుందని ఆరోపించారు. నగర పరిధిలో 21 ప్రాంతాల్లో ఉన్న 9,292 ఎకరాల ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పేరుతో తక్కువ ధరకు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందన్నారు.

ఈ పాలసీ వెనుక సుమారు 5 లక్షల కోట్ల రూపాయల కుంభ కోణం దాగుందని చెప్పారు. పరిశ్రమ లకు చెందిన భూములలో 50 శాతం ప్రజల అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.

## తెలంగాణ గోశాల సంపర్క్ ప్రముఖ్‌గా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి నియామకం

**హైదరాబాద్, డిసెంబరు4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత గోశాల సంపర్క్ ప్రముఖ్‌గా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డిని నియమించారు. ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి గత మూడు దశాబ్దాలకు పైగా గోమాత సేవలో పూర్తి సమయాన్ని తన జీవి తాన్ని కేటాయించారనీ ఆయనను తెలంగాణ ప్రాంత గోశాల సంపర్క్‌గా నియమిస్తే దేశీయ గోసంతతి కాపాడేందుకు మార్గం సుగమం అవుతోందని జాతీయ గోరక్ష సహప్రముఖ్ కేశవ్ ప్రతిపాదించారు. హైదరాబాదులో రాష్ట్ర స్థాయి సమావేశంలో క్షేత్ర సంఘటన మంత్రి యాదగిరి రావు, తెలంగాణ ప్రాంత విశ్వహిందూ పరిషత్ సహకార దర్శి రమేష్, తెలంగాణ ప్రాంత గోరక్ష ప్రముఖ ఈసంపల్లి వెంకన్న, ఇతర ముఖ్య గోరక్ష రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ ప్రాంత టోలీ సభ్యులు రాధాకృష్ణారెడ్డిని గోశాల సంపర్క్‌గా బలపరిచారు. ఉత్తర తెలంగాణలోని దాదాపు ఆరు ఉమ్మడి జిల్లాల్లో పర్యవేక్షణ ఎన్నో వేల గోమాత లను కబేళాల నుంచి కాపాడి ఎంతోమంది ఆసక్తి కలిగిన రైతులకు ఇస్తూ గో సేవను ప్రోత్సహిస్తూ, దేశీయ గోమాత సంతతిని కాపాడాలని రాధకృష్ణారెడ్డి కంకణం కట్టుకున్నారని కేశవ్ పేర్కొన్నారు.

## సాఫీగా పంచాయతీ ఎన్నికల కోసం పటిష్ట భద్రత

**ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎస్‌పిలతో డిజిపి శివధర్‌రెడ్డి సమీక్ష**

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొదలైన పంచాయతీ ఎన్నికల నగారా నేపథ్యంలో డిజిపి శివధర్‌రెడ్డి క్షేత్రస్థాయిలో భద్రతను నేరుగా పర్య వేక్షించసాగారు. ఇందులో భాగంగా గురువారం ఉమ్మడి నిజామాబాద్, ఆదిలా బాద్ జిల్లాల ఎస్‌పిలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో ఆయన నేరుగా భేటీ అయ్యారు. మొదట గురువారం ఉదయం కామారెడ్డిలో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించిన ఎన్నికలపై డిజిపి శివధర్‌రెడ్డి సమీక్షించారు. ఆ తరువాత సాయంత్రం ఆదిలాబాద్‌లో ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల ఎస్‌పి లతో సమీక్షించారు. ఈ సమావేశాలకు ఆయా జిల్లాల ఎస్‌పిలు రాజేష్ చంద్ర, సాయి చైతన్యతోపాటు నిఖితాపంత్, సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నిలు సాఫీగా జరిగేందుకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలలో కట్టుదిట్టంగా బందోబస్తు వుండేలా చూడాలని ఆయన ఆదేశించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా వుంచి వారి పట్ల కఠినంగా వుండాలని కోరారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని డిజిపి కోరారు. బందోబస్తు ఏర్పాటుపై డిజిపి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎన్నికల నేపథ్యంలో నేరగాళ్లను బైండోవర్ చేయాలని, సరిహద్దుల్లో చెక్ పోస్టు లను ఏర్పాటు చేయాలని, తనిఖీల సందర్భంగా స్వాధీనం చేసుకున్న వస్తువు లను కోర్టులకు అప్పగించాలని డిజిపి కోరారు. పోలింగ్ రోజున మొబైల్ బృందా లు, క్విక్ రెస్పాన్స్ బృందాలు ఎలా వ్యవహరించాలనే దానిపై డిజిపి జిల్లాల ఎస్‌పిలకు వివరించారు. పంచాయితీ ఎన్నికలను ఆయా గ్రామాల ప్రజలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారని, ఈ సమయంలోనే ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులు భద్రతను ఏర్పాటు చేయాలని డిజిపి కోరారు. పోలింగ్ రోజున సున్నితమైన కేంద్రాల వివరాలను డిజిపి అడిగి తెలుసుకుని అక్కడ ఎలా వ్యవహరించాలనే దానిపై కు లంకుశంగా వివరించారు. ఎన్నికలను ఎవరైనా ప్రభావితం చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరించాలని డిజిపి ఆదేశించారు. ఎన్నికల తరువాత విజయోత్సవ ర్యాలీలు గొడవలకు దారితీసే అవకాశం వుండడంతో వీటిని అనుమతించరాదని ఆయన కోరారు. జిల్లాలలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో వున్నందున ముందస్తు అనుమతులు లేకుండా ఎవరూ ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించకుండా చూడాలని ఆయన కోరారు. కాగా అంతకు ముందు నిర్మల్ జిల్లాలో ఎల్లంపల్లి వద్ద పోలీసు అధికారుల కోసం నిర్మించిన భవనాలను డిజిపి శివధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా ఎస్‌పి జానకీ షర్మిల, కలెక్టర్ మహేశ్వర్ రెడ్డి, పి అండ్ ఎల్ ఐజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




గురువారం ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎస్‌పిలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న డిజిపి శివధర్‌రెడ్డి తదితరులు

## ముత్తంగి, ఇస్నాపూర్‌లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని ముత్తంగి, ఇస్నాపూర్ ప్రాంతాల్లో బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు, ఆర్.సి. పురం యూనిట్ విజిలెన్స్ అధికారులు తనిఖీ చేపట్టి రూ. 6.40 లక్షల జరిమానా అక్రమార్కులపై విధించారు. విజిలెన్స్ అధికారులు, గనుల శాఖ, జీఎస్‌టి, రవాణా శాఖ అధికా రులతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా ఇటుకలు, మట్టి, కంకర రాయల్టీ చెల్లించకుండా బిల్లులు లేకుండా రవాణా చేస్తున్న పది వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి, సీనరేజ్ రుసుము జరిమానాగా రూ. 1,80,000 విధించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలను ఉల్లంఘించి రోడ్డుపై సంచరిస్తున్న 23 వాహనాలపై కేసులు నమోదు చేసి, రూ. 2,30,000 జరిమానా విధించారు. జిఎస్టి చట్టం నిబంధనలను ఉల్లంఘించి సరుకులు రవాణా చేసే 9 వాహనాలపై కేసులు నమోదు చేశారు. రూ. 2,30,000 జరిమానా విధించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడటం, ప్రభుత్వ నిధులు మరియు సహజ వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ కట్టుబడి ఉందని. ప్రభుత్వ నిధులు లేదా వనరుల దుర్వినియోగం లేదా అక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్‌ఫ్రీ నంబర్ 14432 ద్వారా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖకు తెలియజేయవలసిందిగా విజిలెన్స్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ షీకాగోయల్ తెలిపారు.

## ఎపిపి పోస్టుల భర్తీ

**రేపటి నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు**

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ (ఎపిపి) పోస్టులకు ఈ నెల 14వ తేదీన రాత పరీక్షలు జరగనున్నాయి. ఈ రాత పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థులు డిసెంబరు ఆరవ తేదీ నుంచి టిజిపిఆర్‌బి.ఇన్ వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు తెలంగాణ పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో ఎవరికైనా సహాయం కావాలంటే 9391005006కు ఫోన్ చేయాలని, దీంతో పాటు సపోర్ట్ టిజిపిఆర్‌బి.ఇన్‌కు మెయిల్ చేయాలని ఆయన కోరారు. రాత పరీక్షలకు అర్హత సాధించిన వారు పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగానే చూసుకోవాలని ఆయన కోరారు. పరీక్షలకు హాజరయ్యే వారు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.

**పరీక్షలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ**

ఇదిలా ఉండగా ఎపిపి పోస్టులకు సంబంధించి ఈ నెల 14వ తేదీన జరగనున్న పరీక్షలు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేయాలని కొంద రు అభ్యర్థులు హైకోర్టును కోరారు. దీనిపై స్టే ఇవ్వాలని వారు కోరగా దీనిపై విచారించిన న్యాయస్థానం స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీనిపై అభ్యర్థులు పోలీసు నియామక మండలిని సంప్రదించాలని కోరింది.

## ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న యువకుడు

## బిసి రిజర్వేషన్ల కోసం యువకుని ఆత్మహత్యయత్నం

**హైదరాబాద్ (మేడిపల్లి), డిసెంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో అన్ని రాజకీయ పార్టీలు విఫలమయ్యాయని ఆవేదనతో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ముద్దం నగర్ జగద్గిరిగుట్టకు చెందిన సాయి ఈశ్వర్ (30) అతనికి భార్య కవిత ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతను డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయానికి వచ్చాడని, మల్లన్నను కలవాలని సిబ్బందికి తెలియజేశాడు. ప్రస్తుతం మల్లన్న అందుబాటులో లేదని, రేపు ఉదయం రావాలని చెప్పి పంపించారు. దీంతో కిందకు వచ్చిన యువకుడు క్యూ న్యూస్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు.

వెంటనే స్థానికులు మంటలు ఆర్పేందుకు యత్నించడంతో పాటు ఫైర్ ఇంజన్, స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణమే గాయపడిన యువకుని గాంధీ ఆస్పత్రికి తరలిం చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మల్లన్న యువకుడిని పరామర్శించేందుకు గాంధీ ఆస్పత్రికి వెళ్ళి, ఆత్మహత్య యత్నానికి గల కార ణాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలు తెలి యాల్సి ఉందని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రూపాయి విలువ పతనం బిజెపి పాలన వైఫల్యానికి నిదర్శనం

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మహాధర్నా చేయడం విడ్డూరం: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్**

**హైదరబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** రూపాయి విలువల పతనం చెందడం బిజెఇ పాలన వైఫల్యానికి నిదర్శనమని మూడుసార్లు దేశంలో పాలన చేపట్టిన మోడీ ఏదైనా ఒక్కటంటే ఒక్క మంచి అభివృద్ధి పథకం రూపొందిచారా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. రుపాయి విలువ డాలర్‌తో పోల్చితే 90 రూపా యలకు చేరిందనీ బిజెపి పాలన వల్ల అంతర్జా తీయగా దేశం పరువు పోతుందనీ ప్రభుత్వ విప్ ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి మహా ధర్నా చేస్తుందని రామచందర్ రావు చెపుతు న్నాడం విడ్డూరంగా ఉందని అభివర్ణించారు. మహా ధర్నా ఎందుకు చేస్తుంది? ఏ మొహం పెట్టు కొని బిజెపి నాయకులు ధర్నా చేస్తారు? తెలంగాణ కు కేంద్రం నుంచి ఏం తీసుకొచ్చారని ధర్నా చేస్తారు? మెట్రోకు అనుమతి ఇచ్చారా? రీజనల్ రింగ్ రోడ్డుకు నిధులు ఇచ్చారా? మూసీకి నిధులు ఇచ్చారా? తెలంగాణ కు అదనం గా మీరు చేసిన సాయం ఏమిటి? అని ఆయన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని ప్రశ్నించారు. మా ముఖ్యమంత్రి ప్రధాని మోడీతో పాటు కేంద్ర ప్రభు త్వం పెద్దలను ఎన్నోసార్లు కలిశారు, కానీ ప్రయో జనం ఏమిటి? అని ఆవేదన చెందారు. బిజెపి కి తెలంగాణ పైన ప్రేమ ఉంటే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు మోడీని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులను బిజెపి పాలిత రాష్ట్రాలకు తరలించుకు పోతుంటే నోరెత్తని మీరు మా ముఖ్యమంత్రి పైన ధర్నాలు చేస్తారా? అని అడిగారు. తెలంగాణ కు నిధులు ఇవ్వని మోడీ ఇంటి ముందు ధర్నా చేయండని హితవు చెప్పారు. మూడోసారి కేంద్రంలో అధికారం లోకి వచ్చి ఇప్పటివరకు దేశానికి ఏం చేశారు? మీ చేత కాని తనం వల్లే తెలంగాణ కి నిధులు రావడం లేదు. బిసి బిల్‌ను ఢిల్లీలో అడ్డుకున్నది బిజెపినే అని నిందించారు. మీ చిల్లర ధర్నాలు ఆపి తెలం గాణకు నిధులు తీసుకువచ్చి మాట్లాడాలని కోరారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

## రిజర్వేషన్‌ల సాధన కోసం 15న పార్లమెంట్ ముట్టడి

**బిసి జెఎసి ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్**

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 4, ప్రభాతవార్త:** బిసిలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ పేరిట ఈ నెల 15, 16 తేదీల్లో పార్లమెంట్ ముట్టడి, అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నామని బిసి జాక్ ఛైర్మన్ జాజులు శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా వేలాది మంది బిసిలు ఢిల్లీకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఆయన 'చలో ఢిల్లీ' పార్లమెంట్ ముట్టడి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిల రిజర్వేషన్‌ల విషయంలో చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని ధ్వజమెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకివెళ్లి ప్రధానమంత్రి, ఎఐసిసి నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గేను కలిసి రిజర్వేషన్‌ల ప్రస్తావన ఎత్తకుండా మోసం చేశారని ఆరోపించారు. సమావేశంలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్, కుందారం గణేషాచారి, నరసింహా, జగనా న్థం, తారకేశ్వరి, సంధ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కిరికిరిరెడ్డిగా మారిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**రాష్ట్రం అభివృద్ధి కాకుండా కాళ్లలో కట్టెలు పెడుతున్నారు**

**పిసిసి మీడియా సామ రాంమోహాన్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కిరికిరి రెడ్డిగా మారారని టిపిసిసి మీడియా కమిటీ ఛైర్మన్ సామ రాంమోహాన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గురువారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కిషన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి కాకుండా కాళ్ళల్లో కట్టెలు పెడుతున్నారనీ నిందించారు.

కెటిఆర్ మాట్లాడే చిట్టిలను చూసి కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని అపహాస్యం చేశారు. కెటిఆర్ చెప్పిందే కాపీ పేస్ట్ చేసి మక్కికి మక్కీ కిషన్ రెడ్డి చెపుతు న్నాడని అన్నారు. ఒకటే స్క్రిప్ట్‌ను కెటిఆర్, కిషన్ రెడ్డి జిరాక్స్ చేసి చదువు తున్నారని దుయ్య బట్టారు. రాష్ట్రానికి కిషన్ రెడ్డి తెచ్చింది ఏమైనా ఉందా? ఢిల్లీలో గాలిని కొనుక్కొని బతికే పరిస్థితి వచ్చింది హైదరాబాద్‌ను కూడా ఢిల్లీగా మార్చాలని ప్రయత్నం చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

కిషన్‌రెడ్డి గాలికి మాట్లాడతా అంటే ఒప్పుకునేది లేదు మహేశ్వర్ రెడ్డికి చిట్టిలు అందించేది ఎవరో తెలియదా? హిల్ట్ పాలసీ కింద ఉన్నవి ప్రయివేట్ భూములు ప్రయివేట్ ఓనర్ల నిరుపయోగమైన భూములపై వాలంటరీగా వెసులుబాటు ఇస్తే కెటిఆర్ కి నొప్పి ఏంటి? అని నిలదీశారు. హిల్ట్ పాలసీలో ప్రభుత్వ భూమి లేదు అని చెప్పారు.

దేవాలయాలపై జిఎస్‌టివేస్తే బిజెపి నాయకులు మౌనంగా ఎందుకున్నారు? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ దేవాయాలపై వేసిన జిఎస్‌టి తగ్గించే దాకా పోరాడడానికి కిషన్ రెడ్డి వస్తాడా? అని అడిగారు.

బిజెపి నాయకులకు నరేంద్ర మోడీ ఒక్కడే దేవుడు నిజమైన హిందువులకు ముక్కోటి దేవుళ్ల ఉన్నారని ఆయన అన్నారు.

## అయిదు నిమిషాల సూత్రం



మా ఊరెళ్లొస్తాం... ఆ బ్యాగునలా పక్కన పెడతాం. అది రోజూ కళ్లముందు కనిపిస్తోంటే సర్దాలి. సర్దాలి అనుకుంటాం. కానీ చేయం. మంచం నిండా మడతపెట్టాల్సిన దుస్తులే. వారంతా చేద్దామనుకుంటాం. ఫోన్‌తో గడిపేస్తాం కానీ వాటివైపే వెళ్లాలనిపించదు. రేపటికల్లా ఆఫీసు పనొకటి పూర్తిచేయాలి. చాలా ఉంది. గడువు తరుముకొస్తుంది... కానీ మనసు మాత్రం చేయనని మారం చేస్తుంది. ఒకటా, రెండా చెప్పుకోవాలేగానీ ఇలాంటివి బోలెడు కనిపిస్తుంటాయి కదూ! అన్నీ తప్పక చేయాల్సినవే అలసట, అనాసక్తి, తీరిక లేకుండా పనిచేయడం... ఇలా ఎన్నో కారణాలు వాయిదా వేసేలా ప్రోత్సహిస్తుంటాయి. కానీ తరవాత ఎదురయ్యే తిప్పలూ తక్కువేమీ కాదు. వాటినుంచి తప్పించుకోవాలంటే 'అయిదు నిమిషాల' సూత్రాన్ని పాటించమంటారు నిపుణులు. మొతానతనికి పట్టుకోవడానికే ఆలోచిస్తున్న పనిని కదిలించగలిగే శక్తినిస్తుంది. ఈ సూత్రం. బాగుంది కదూ ఈ సారి ప్రయత్నించి చూడండి. □

## తక్కువ టైంలోనే అందంగా ..

సౌందర్య పోషణపై శ్రద్ధ పెట్టాలని ఉన్నా.. అంత సమయం చాలామందికి ఉండదు.. కానీ తైవాన్ మహిళలు కేవలం నాలుగే నాలుగు దశల్లో.. తక్కువ సమయంలోనే తమ అందానికి ద్విగుణీకృతం చేసుకుంటారట!

**క్లెన్సింగ్..** ఇందులో భాగంగా.. చర్మంపై పేరుకున్న దుమ్ము దూళి, చెమట, జిడ్డుదనాన్ని తొలగించుకోవడానికి సహజసిద్ధమైన క్లెన్సర్లను ఉపయోగిస్తుంటారు. సోయా పాలు, వైట్ టీ, వెదురు ఎక్స్ట్రాక్ట్ ముందు తమ చర్మాన్ని శుభ్రం చేసుకుంటారు.

**టోనింగ్..** ఇక రెండో దశలో.. టీట్రీ ఆయిల్, హైఅల్యురోనికామ్లం, మొక్కల ఎక్స్‌ట్రాక్ట్స్ వంటి వాటితో టోనింగ్ చేసుకుంటారు. ఇది పిగ్మెంటేషన్ సమస్యకు చెక్ పెట్టడంతో పాటు చర్మంలో సిబమ్ ఉత్పత్తిని క్రమబద్ధీక రిస్తుంది. చర్మం తాజాగా మారుతుంది.



**మాయిశ్చ రైజింగ్...** చర్మం ఎంత తేమగా ఉంటే అందం అంతగా ఇనుమడిస్తుంది. ఈ కోరిక చరా మాయిశ్చరైజ్ చేయడం చాలా ముఖ్యం. తైవాన్ మహిళల తరిగిపోని అందానికీ కారణమంటు న్నారు నిపుణులు. మూలికలు, వృక్ష సంబంధిత పదార్థాలతో తయా మాయిశ్చరైజర్ని వారు రోజూ ఉపయోగిస్తుం టారు. దీంతో పాటు నీళ్ల ఎక్కువ శాతం ఉన్న పదార్థాలను తినడం.. ఇవన్నీ అక్కడి మహిళలు క్రమ పాటిస్తుం టారట.



**చీటీ మాస్క్..** తైవాన్ మహిళల బ్యూటీ రొటీన్ షీట్‌మాస్కోనే పూర్తవుతుందం టున్నారు నిపుణుడు మొక్కల ఆధారిత పదార్థాలతో తయారు చేసిన షీట్‌మాస్క్‌లను పావుగం ముఖంపై వేసుకొని సేదదీరుతారు! ఆపై వాటిని తొలగించుకొని తక్షణ మెరుపు చేసుకుంటారట. □

## శిష్యుడి అద్భుత కానుక !

జపాన్ క్యోటో నగరంలో జెన్ మాస్టర్‌ను అందరూ గౌరవించేవారు. ఆయన ఉపదేశాలు ఆకట్టుకునేవి. ఒక పూర్వ విద్యార్థి ఆయనకు ఓ అందమైన పింగాణీ కప్పును బహుకరించాడు. అంతే మనోహరంగా ఉందంటే. లౌకిక ఆశలూ, భౌతిక కోరికలూ లేని జెన్ మాస్టర్‌ను సైతం ఎంతగానో ఆకర్షించింది. ఆ కళాత్మక పాత్రను వెతికి తెచ్చి, తనకు ప్రేమగా ఇచ్చినందుకు కృష్ణా తెలియజేశారు. అప్పటి నుంచీ ఆయన ఆ పింగాణీ కప్పులోనే టీ తాగసాగారు. ఎవరొచ్చినా చూపిస్తూ.. కప్పు అందాన్ని, శిష్యుడి దయా హృదయాన్ని ప్రశంసించేవారు. అలాగే మనసులో పాత్ర పగిలిపోయింది అనుకునే వారు. ఒకరోజు గురువు నివాసానికి ఓ సందర్శకుడు వచ్చాడు. ఆ సమయంలో జెన్ మాస్టారు లేరు. మీద ఉన్న అందాల కప్పును చేతిలోకి తీసుకుని 'ఎంత బాగుంది' అంటూ యథాస్థానం లో పెట్టబోయాడు. కానీ చెయ్యి జారింది. కప్పు ముక్కలుచెక్కలయ్యింది. దన్నెంతో ఇష్టంగా చూసుకునే గురువుకు కోపమొస్తుందని అందరూ భయపడి పోయారు. కాసేపటికి జెనగురువు వచ్చారు. పగిలిన కప్పును చూసి.. ఆశ్చర్య పోలేదు, ఆందోళన చెందలేదు. 'అయితే.. అనుకు జరిగింది' అంటూ తనే స్వయంగా విరిగిన కప్పు ముక్కలను ఊడ్చేస్తూ.. 'మనం పొందినవారై చూసినప్పుడు సగం సంతోషం దొరుకుతుంది. కోల్పోయినవాటిని తలచుకుని కుమిలిపోకు సరిపెట్టు కోవడంలో మిగిలిన సంతోషం ఉంటుంది. అద్భు తం చేజిక్కి నందుకు ఆనందించి, అందించినవారి పట్ల కృతజ్ఞత చూపాలి. అలాగే అవేవీ ఎల్లకాలం నిలిచిఉండవని తెలుసుకుని ప్రకారం నడచుకోవాలి' అనరెంతో సౌమ్యంగా.

## ఉప్పుతో జీన్స్ ఉతికేయండి

ఈ తరం అమ్మాయిలు క్యాజువల్ జీన్సే. కుర్తీ వేసుకున్నా, టీ ప ఇలా ఏది జతగా ధరించినా ఫ్యాషన్ వావ్ అనిపిస్తుంది. ఇంతలా వాడే జి ఎక్కువకాలం మన్నాలంటే...

✦ జీన్సు వేసుకున్న ప్రతిసారి ఉతకొద్దు. గాలికి ఆరనిచ్చి ఐదారుసార్లు వేసుకున్నాకే చేయండి. అంతేకాదు, ఉతికేటప్పుడు దాన్ని తిరగేసి వాషింగ్ మెషీన్లో వేస్తే సరి. బయటివైపు రంగు పోకుండా ఉంటుంది. ✦ మురికి త్వరగా వదులుతుందన్న ఆలోచనతో జీన్స్‌ని వేణ్నీళ్లతో ఉతికితే రంగు పోతా, కఠిన రసాయనాలనూ వాడకూడదు. రంగు పోకుండా అది ఉతికేటప్పు వైట్ వినెగర్ లేదా కప్పు ఉప్పు వేయాలి. ✦ మరకలు పడితే రెండు చెంచాల వంటసోడాలో కాస్త వినెగర్ కలిపి పావుగంటయ్యాక బ్రష్‌తో మృదువుగా రుద్దితే ఉతికితే సరి. మరక త్వరగా వదిలిపోతుంది.



వాషింగ్ మెషీన్లో జీన్స్‌ని ఉతుకుతుంటే దానికి ఉన్న జిప్‌లను పైకి లాగండి. బటన్స్ కూడా పెట్టేయండి. వాటివల్ల వేరే దుస్తులు చిరిగిపోకుండా ఉంటాయి. దీన్ని డ్రైయర్‌లో వేస్తే కుచించుకుపోయే ప్రమాదం ఉంది. బదులుగా నీడలో హ్యాంగర్కి వేలాడదీస్తే సరి. స్ట్రెచ్ జీన్స్‌ని నేలపైన ఆరేస్తేనే మేలు. దాని ఆకృతి దెబ్బతినకుండా ఉంటుంది. □

## విద్యార్థులకు నైతిక పాఠాలు నేర్పుతూ..



**బడిని ప్రకృతి బడిగా తీర్చిదిద్ది, పచ్చని కలను చేస్తున్నారు నంబూరి మనోజ. నేల విలువ తెలిసిన ఈమె రైతుకష్టం అందరికీ తెలియాలనుకున్నారు. పాఠశాల విద్యార్థులకి విద్యతోపాటు తోటపనీ నేర్పిస్తున్నారు. ఇందుకుగానూ ఎపి విద్యాశాఖ మంత్రి అభినందనలు పొందారు.**

**ఆమె గురించి తెలియాలంటే..**

తనకీ, తన విద్యార్థులకూ వ్యవసాయం ఎంతో ఇష్టమంటారు మనోజ. సాధారణంగా పిల్లలు ఇంట్లో తల్లిదండ్రుల తర్వాత ఎక్కువ సమయం గడిపేది గురువుతోనే. అందుకే తన విద్యార్థులకి నైతిక పాఠాలూ నేర్పాలనుకున్నారు మనోజ. ఈమె విజయవాడలోని మంగళాపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయని. 28ఏళ్లుగా చిన్నారులకు వ్యవసాయం నేర్పిస్తున్నారు. ఆ అంశాలనే మనబడి విద్యా మాస పత్రికలో 'మా తోట' పేరుతో కథగా రాసి ఎపి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మన్ననలూ పొందారరు. ఈమె తండ్రి ఉద్యోగంతో పాటు వ్యవసాయం కూడా చేసేవారు. చిన్నప్పటి నుంచి అన్నదాతల కష్టాలను దగ్గర నుంచి చూసి తనూవ్యవసాయం చేయాలనుకున్నారట. అందుకే చిన్నవయసులోనే నాన్నని అనుసరిస్తూ దొండ, మొక్కజొన్న, వంట వంటివి పండించే వారీమె. ఇప్పటివరకూ విశాఖలోని రావికమతం, కృష్ణాలోని అగిరిపల్లి, గూడవల్లి ప్రాంతాల్లో ఉద్యోగం చేశారు మనోజ. ప్రతి చోటా విద్యార్థులకు కిచెన్ గార్డెనింగ్ అలవాటు చేస్తున్నారు. ఈ పనిని పాఠాలు మాన్పించి కాదు తరగతులు అయ్యాక ఖాళీ సమయాల్లోనే చేయిస్తుంటారు. ఎక్కువ వంగ, బెండ, అరటి, పాలకూర వంటి వాటిని సేంద్రియ పద్ధతిలో సాగుచేయిస్తారు. వీటిని మధ్యాహ్న భోజనంలో వాడతారు. 'నేను వెళ్లిన ప్రతిచోటా స్థలం దొరకడం నా అదృష్టం. ఇందుకు పిల్లల ఆసక్తీ తోడయ్యింది. అందుకే ఇన్నేళ్ల నుంచీ ఈ పని చేయగలుగుతున్నా. ప్రభుత్వం కిచెన్‌గార్డెన్‌కు నిధులను కొనసాగించాలి. ఇది ఎంతోమంది విద్యార్థులకి రైతుల కష్టాలు తెలుసుకునేలా చేస్తోంది' అంటున్నారీమె.

**టర్ల్ జాబితాలో మంగళాపురం పాఠశాల..**

రెండేళ్ల క్రితం టర్ల్ కార్యక్రమంలో భాగంగా పరిశీలన నిమిత్తం నైజీరియన్లు మంగళాపురం వచ్చారు. 'టర్ల్' 'టీచింగ్ ఎట్ రైట్ లెవల్) ఇది ఒక ఎన్జీవో. ప్రపంచవ్యాప్తంగా వెనకబడిన పిల్లలకు ఫండింగ్ ఇస్తుంటుంది. విద్యార్థుల్ని రైతుల్ని చేయాలనుకునే ఈమె ఆలోచన వారికి నచ్చి ఈ స్కూలుకి నిధులు ఇస్తున్నారు. అంతేకాదు, మనోజ విధానాలు నచ్చి వాళ్ల దగ్గరి స్కూళ్లలోనూ అమలుచేస్తున్నారు. □

## ఎండు దానిమ్మ ఎంతో శ్రేష్ఠం ..

**ఈ కాలంలో మనల్ని తరచుగా ఏవో అనారోగ్యాలు వేధిస్తుంటాయి. దానికి ప్రధాన కారణం రోగనిరోధక శక్తి తగ్గడం, అలా కాకూడదంటే సి విటమిన్ ఎక్కువగా ఉండే ఆహారం తినాలి. అందులో దానిమ్మది మొదటి స్థానం. తీపికి కాస్త పులుపు జోడించినట్లుండే దానిమ్మ ఎంత రుచిగా** ఉంటుందో అంత ఆరోగ్యకరం కూడా. అందుకే ఇవి దొరికే కాలంలో తాజా పండ్లను ఎటూ తింటాం, అన్సీజన్‌లోనూ ఎండు తినడం చేసుకోమంటున్నారు నిపుణులు, పిస్తా, బాదం, జీడిపప్పు, కిస్మిస్, అంజీరా తదితర డ్రై ఫ్రూట్స్‌కు మల్లే ఎండుదానిమ్మ ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో సోడియం, కాపర్, పొటాషియం, మెగ్నీషియం, పీచు, ఐరన్, సి, కె, బి6 విటమిన్లు విస్తారంగా ఉంటాయి. ఎండు దానిమ్మ గింజలు విడిగానూ తినొచ్చు. పెరుగు, సలాడ్స్ లోనూ వేసుకోవచ్చు. మొలకెత్తిన పెసలు, శనగల్లో పల్లీలు, మిరియాలపొడితో బాటు కొంచెం డ్రై అనార్ పౌడర్ వేస్తే ఆ రుచి వేరు. ఎండుద్రాక్ష కంటే ఎండు దానిమ్మ శ్రేష్టం. టొమాటో, బంగాళదుంప తదితర కూరల్లో ఎండు దానిమ్మ గింజల పొడి వేయడం వల్ల పోషకాలు అందడమే కాకుండా అదనపు రుచి తోడవుతుంది. రెండు కప్పుల నీళ్లలో చారెడు ఎండు దానిమ్మ గింజలు వేసి అరకప్పు అయ్యేదాకా ఉడికించి ఉదయాన్నే తాగితే అనేక ఆరోగ్య సమస్యలు అరికట్టినట్టే. ఈ గింజలకు ఒక చిన్న బీట్రూట్ కలిపి ఉడికించి గ్రైండ్ చేసి తాగితే హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. ఎర్రరక్త కణాల వృద్ధిచెందుతాయి. రక్తపోటు రాదు, ఎండు దానిమ్మలో ఎక్కువ విటమిన్లు, తక్కువ కాలరీలు ఉండటాన కొలెస్ట్రాల్ పెరగదు. గుండె సంబంధ వ్యాధులు రావు. రక్తలేమికి ఇది దివ్యౌషధం. కీళ్ల



నొప్పులు, అర్థరైటిస్ తగ్గుతాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది, ఊబకాయం రాదు. జీర్ణప్రక్రియ మెరుగ వుతుంది. వంతులు, వికారం తగ్గుతాయి. ఎండు దానిమ్మ గింజల పొడిలో చిటికెడు మిరియాల పొడి కలిపి పళ్లు, చిగుళ్లకు మర్దన చేస్తే పంటి సమస్యలు తలెత్తుతాయి. దంతాలు దృఢంగా ఉంటాయి. □

# తెర

## 'కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్' ట్రైలర్ రిలీజ్




..సుమలీల సినిమా బ్యానర్ పై ఎన్ హెచ్ ప్రసాద్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్న "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమా ట్రైలర్ రిలీజ్ , ఈ నెల 12న గ్రాండ్‌గా విడుదల.. వినయ్ వర్మ, తమేశ్వరయ్య అక్కల, చంద్రకళా ఎస్, అర్జున్, సురభి లలిత, శ్రీకాంత్, బుగత సత్యనారా యణ, దినేష్, జోగారావు కీలక పాత్రల్లో నటించిన సినిమా "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్". ఈ చిత్రాన్ని సుమలీల సినిమా బ్యానర్ పై ఎన్ హెచ్ ప్రసాద్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు మంచి సందేశాత్మక కథా కథనాలతో రూపొందిన "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమాను ఈ నెల 12న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు బాపిరాజు. బుధవారం హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు..నటుడు దినేష్ మాట్లాడుతూ గతంలో ప్రసాద్ గారి దర్శకత్వంలో బంగారు పాదం సినిమాలో నటించాను. నటి చంద్రకళా మాట్లాడుతూ "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమా స్క్రిప్ట్ చదివినప్పుడు ఈ మూవీ నేను చేయగలనా అని భయ ఎపడ్డాను. దర్శక నిర్మాత ఎన్ హెచ్ ప్రసాద్ మాట్లాడుతూ నేను పూణె ఫిలిం ఇనిస్టిట్యూట్ లో డైరెక్షన్ కోర్స్ చేశాను. గతంలో బంగారు పాదం అనే చిత్రాన్ని రూపొందించాను. ఇప్పుడు "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమాను మీ ముందుకు తీసుకొస్తున్నా. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ మనం బయట సమాజంలోని మృగాళ్లను శిక్షి స్తున్నాం. కానీ మన కుటుంబాల్లో, ఇంటిలో ఉండే మృగాళ్లను శిక్షి ంచలేకపోతున్నాం, గుర్తించలేకపోతున్నాం.

## 'మన శంకరవరప్రసాద్ గారు' కోసం



మెగాస్టార్ చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు కోసం తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి విక్టరీ వెంకటేష్ మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ స్క్రీన్ షేర్ చేసుకోవడం ఫ్యాన్స్‌కి బిగ్గెస్ట్ ట్రీట్ కానుంది. తాజాగా విక్టరీ వెంకటేష్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని తెలియజేస్తూ.. సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టు పెట్టారు. మన శంకర వర ప్రసాద్ గారు సినిమా కోసం నా భాగం ఈరోజుతో పూర్తయ్యింది. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం! నాకు ఎంతో ఇష్టమైన మెగాస్టార్ చిరంజీవి గారితో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా అనిపించింది. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఎంతోకాలంగా ఎదురుచూశాను. ఆ అవకాశాన్ని ఈ ప్రత్యేక మైన సినిమాతో ఇచ్చినందుకు డైరెక్టర్ అనిల్ రావిపూడి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు .మనం అందరం కలిసి 2026 సంక్రాంతిని థియేటర్స్‌లో ఘనంగా సెలబ్రేట్ చేద్దాం. 2026 సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ప్రేక్షకులు ముందుకు రానుంది.

## భారీ బడ్జెట్‌తో 'నాగబంధం'



యంగ్ హీరో విరాట్ కర్ణ, అభిషేక్ నామా దర్శకత్వం దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న పాన్ఇండియా ఎపిక్ మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నాగబంధంతో అలరించబోతున్నారు. నాగబంధం డివైన్, యాక్షన్, అద్భుతమైన విజువల్ ఫీస్ట్ తో ఒక మ్యాసివ్ సినిమాటిక్ వండర్ గా రూపొందుతోంది. ప్రస్తుతం టీం నానక్‌రామగూడ లోని రామానాయుడు స్టూడియోలో గూస్‌బంప్స్ పుట్టించే క్లైమాక్స్ సీక్వెన్స్ చిత్రీకరిస్తోంది. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ అనుభూతిని అందించేందుకు మేకర్స్ భారీగా ఖర్చు చేస్తున్నారు. నాగబంధంలో నభా నటేష్ , ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటిస్తున్నారు, జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, బి.ఎస్. అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నాగబంధం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. అభిషేక్ నామా క్రియేటివ్ విజన్, అద్భుతమైన నటీనటుల, టెక్నికల్ టీంతో రూపొందుతున్న నాగబంధం మైల్ స్టోన్‌గా నిలవనుంది,

## 'ఓ..! సుకుమారి' పోస్టర్ రిలీజ్



తిరువీర్, ఐశ్వర్య రాజేష్, భరత్ దర్శన్, మహేశ్వర రెడ్డి మూలి, గంగా ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నంబర్ 2 టైటిల్ 'ఓ..! సుకుమారి', ఆకట్టుకునే టైటిల్ పోస్టర్

రిలీజ్‌యంగ్ హీరో తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తమ తమ చిత్రాలు'ప్రీ వెడ్డింగ్ షో,'సంక్రాంతికి వస్తు న్నాం'తో బ్లాక్‌బస్టర్ విజయాలు అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరూ కలిసి ఓ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చేస్తున్నారు. నూతన దర్శకుడు భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. విమర్శకుల ప్రశంసలు పొందిన తొలి సినిమా 'శివం భజే' తర్వాత ఈ బ్యానర్‌లో రూపొందుతన్న చిత్రమిది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## హారర్ థ్రిల్లర్ 'ఈషా'

హార్ట్ వీక్‌గా ఉన్నవాళ్లు ఈసినిమా చూడొద్దు : బన్నీ వాస్, వంశీ నందిపాటి



డిసెంబరు 12న ప్రపంచ వ్యాప్తంగా 'ఈషా' విడుదల ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుక రాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం టైటిల్ అనౌన్స్ మెంట్, గ్లింప్స్ విడుదల కార్యక్రమం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా చిత్ర సమర్పకుడు ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నిసినిమాలు చేసినా, నా ప్రతి సినిమా తొలిసినిమాలా భావిస్తాను. ఈషా దర్శకుడు శ్రీనివాస్ నాకు పదిహేను సంవత్సరాల నుంచి తెలుసు. సినిమా అంటే ఎంతో పాషన్ ఉన్న వ్యక్తి, ఎంతో ఓపిక, ప్రతిభ ఉన్న దర్శకుడు. 24 క్రాఫ్ట్స్ పై పట్టు ఉన్న వ్యక్తి. వాసు, వంశీ నాకు సోదరుల లాంటి వారు. . ఆయన పెట్టుకున్న నమ్మకానికి తగినట్లుగానే ఈసినిమాను జనాల్లోకి తీసుకవెళ్లడానికి కృషిచేస్తాం. డిసెంబర్ 12న అందర్ని భయపెడుతున్నాం. మాకు ఈ సినిమాను విడుదల చేసే అవకాశం ఇచ్చిన దామోదర ప్రసాద్, నిర్మాతలకు నా థాంక్స్. మా సినిమా విజయంపై మరింత నమ్మకం పెరిగింది అన్నారు.

## కుంభమేళా ఫేమ్ మోనాలిసా 'లైఫ్' షూటింగ్ పూర్తి



కుంభమేళా ఫేమ్ మోనాలిసా కథానాయికగా నటిస్తున్న చిత్రం లైఫ్. సాయిచరణ్ హీరోగా వెంగమాంబ క్రియేషనర్స్ బేనర్ పై రూపొందుతున్న ఈ సినిమాకి శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్నారు. అంజన్న నిర్మిస్తున్నారు ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్రం మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకుంది. త్వరలోనే రెండో షెడ్యూల్ ప్రారంభించనున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సయాజీ షిండే, సీనియర్ నటుడు సురేష్, ఆమని, తులసి, రచ్చ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మురళీ మోహన్ రెడ్డి డీవోపీగా పని చేస్తున్నారు. సుకుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. బేబీ సురేష్ ఆర్ట్ డైరెక్టర్.